
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

15-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 254 పేజీలు: 10+4 వెల: 6.50


71 మందితో బీహార్ బిజెపి తొలి జాబితా

అమెరికా అధ్యక్షునికి మాజీల ప్రశంసలు

5లో


# విశాఖలో గూగుల్ ఎఐ హబ్

## 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు

## సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రుల సమక్షంలో ప్రకటించిన గూగుల్

## ఇది గొప్ప చారిత్రక ఒప్పందం: ముఖ్యమంత్రి

## అమెరికా వెలుపల విశాఖలోనే అతిపెద్ద డేటా సెంటర్


గురువారం న్యూఢిల్లీలో గూగుల్‌తో ఒప్పందంలో సిఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్, మంత్రి నారాలోకేష్, గూగుల్ ప్రతినిధులు

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతీ కుటుంబానికి ఏఐని దగ్గర చేసేలా ప్రయత్నిస్తామని సిఎం చంద్రబాబు అన్నారు. ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని తెలిపారు.గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని, ప్రస్తుతం విశాఖను కూడా ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై అధికారిక ప్రకటన వెలువడింది. విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా వెల్లడించింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో నిర్మాణంకానుంది. గ్రీన్‌ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటు కానుంది. >>2

## కొత్త టెక్నాలజీతో పాఠ్యాంశాలు

### ప్రపంచ వేదికపై విశాఖ గూగుల్ హబ్ కీలక పాత్ర:మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా ఏపీలో పాఠ్యాంశాలు ఉంటాయని ఎపి మానవ వనరుల మంత్రి నారాలోకేష్ అన్నారు. విశాఖ ఎఐ హబ్ కేవలం ఆంధ్రప్రదేశ్, గూగుల్‌కే కాదు... యావత్ భారతదేశానికి చరిత్రాత్మకమైంది. గూగుల్ డేటా సెంటర్ గ్రామీణ స్థాయిలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, విస్తృతమైన సేవలను అందించబోతోంది. ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ముందుండి నడిపించడం గర్వకారణంగా భావిస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. న్యూడిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హోటల్‌లో విశాఖ ఎఐ హబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – గూగుల్ ప్రతినిధి బృందం నడుమ కీలక అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలో ఏర్పా >>2



## మావోయిస్టు అగ్రనేత మల్లోజుల లొంగుబాటు

### మరో 62 మంది కూడా అదే బాట

### మల్లోజులపై పలు రాష్ట్రాల్లో రూ.10 కోట్ల రివార్డులు

### జనజీవన స్రవంతిలో కలిసే నక్సలైట్లకు పునరావాసం

### చత్తీస్‌గఢ్ డి.సిఎం విజయ్ శర్మ

**హైదరాబాద్/చర్ల, అక్టోబరు 14, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది, గత కొన్ని రోజులుగా పార్టీపై దిక్కార స్వరం వినిపిస్తూ, ఆయుధాలు వీడి లొంగిపోవాలని చెబుతున్న పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ మహారాష్ట్ర అధిపతి కూడా అయిన మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ, అలియాస్ భూపతి, ఉరఫ్ భరత్ 62 మంది అనుచరులతో కలిసి మంగళవారం నాడు మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయారు. మల్లోజుల లొంగిపోతున్నట్లు దాదాపు నెల రోజులుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన పెద్ద సంఖ్యలో అనుచరులతో కలిసి లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

మావోయిస్టు పార్టీలో 52 ఏళ్లుగా అనేక హోదాల్లో కొనసాగిన 69 ఏళ్ల మల్లోజుల వేణుగోపాల్ రావు ఇంతకు ముందుగా ప్రకటించినట్లుగా తన అనుచరులు 62 మందితో కలిసి గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు. మల్లోజుల తన అనుచరులతో కలిసి లొంగిపోతున్నట్లు ముందుగానే పోలీసులకు సమాచారం అందడంతో దానికి అనుగుణంగా పోలీసులు గడ్చిరోలి జిల్లా పోలీసు కార్యా >>2



## భగ్గుమన్న బస్సు

### 20 మంది ప్రయాణికులు సజీవ దహనం

### రాజస్థాన్‌లో తీవ్ర విషాదం

**జైసల్మేర్, అక్టోబరు 14:** రాజస్థాన్‌లో మంగళవారం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. కదులుతున్న బస్సులో మంటలు చెలరేగాయి. దాంతో 20 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. వివరాలిలా ఉన్నాయి. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న ప్రైవేటు బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు పిల్లలు, నలుగురు మహిళలు ఉన్నట్లు తెలుస్తున్నది. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. తీవ్రగాయాలైన వారిని జోధ్‌పూర్‌కు తరలించారు. కదులున్న బస్సులోనే ఒక్కసారిగా పొగలు వచ్చాయి. కొద్ది నిమిషాల్లోనే >>2

## కాకినాడ సెజ్ రైతులకు 2180 ఎకరాలు వెనక్కి

### ఎన్నికల హామీని నిలబెట్టుకున్న డిసిఎం పవన్

### భూముల రిజిస్ట్రేషన్‌కు స్టాంప్ డ్యూటీ, ఫీజుల రద్దు

### రెవెన్యూ శాఖ కీలక ఉత్తర్వులు

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) పరిధిలోని భూములను తిరిగి రైతులకు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసేలా నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం.పవన్ కల్యాణ్ చొరవ తీసుకొని ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించారు. దీంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాల పరిధిలో సుమారు 1,551 మంది రైతులకు మేలు జరుగనుంది. అయితే, సిఎం చంద్రబాబు నాయుడుతో ఈ విషయంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చర్చించారు. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీ మినహాయింపునిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు సిఎం చంద్రబాబు. దీంతో డి.సిఎం పవన్ కల్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది. కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) పరిధిలోని భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ, రైతుల పక్షాన నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సెజ్ కోసం సేకరించిన 2,180ఎకరాలభూమిని తిరిగి రైతులకే అప్పగించాలని ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు



జారీ చేసింది.గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పిఠాపురం నుంచి పోటీ చేసిన పవన్ కల్యాణ్, కాకినాడ సెజ్ రైతుల సమస్యను పరిష్కరిస్తానని బలంగా హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం జీవో జారీ చేసినా, క్షేత్రస్థాయిలో భూములు రైతులకు రిజిస్ట్రేషన్ కాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పవన్ దృష్టికి తీసుకువచ్చారు. పిల్లల చదువులు, పెళ్లిళ్ల వంటి అవసరాలకు కూడా భూమిని వాడుకోలేకపోతున్నామని రైతులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పవన్, తాను అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరిస్తానని మాట ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆమోదంతో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈ వ్యవహారంపై దృష్టి సారించారు. ఫలితంగా, కాకినాడ సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములను తిరిగి రైతులకు అప్పగించాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలు ఇచ్చారు. ఈ భూములను రైతుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసేందుకు ఎలాంటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములు వసూలు చేయవద్దని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాలకు చెందిన సుమారు 1,551 మంది రైతులకు భారీ ఊరట లభించనుంది. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ స్పందిస్తూ, తన ఎన్నికల హామీ పట్ల సానుకూలంగా స్పందించి, రైతుల పక్షాన నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## మిథున్ రెడ్డి నివాసంలో సిట్ సోదాలు

### పలు కీలక పత్రాలు స్వాధీనం

**తిరుపతిరూరల్, అక్టోబరు14 ప్రభాతవార్త:** రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నివాసంలో మంగళవారం సిట్ అధికారులు నిర్వహించిన సోదాలు ముగిశాయి. లిక్కర్ స్కాం కేసు విచారణలో భాగంగా తిరుపతిలోని మిథున్‌రెడ్డి నివాసంలో సిట్ అధికారులు సోదాలు చేపట్టినట్లు సమాచారం. ఇంట్లో వున్న మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సిట్ అధికారులు కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు అడిగి, వివరణ కోరినట్లు విశ్వసనీయ సమాచారం. సోదాలు అనంతరం సిట్ అధికారులు పలు కీలక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇదే కేసు విచారణలో భాగంగా హైదరాబాద్, బెంగళూరు నగరాలలోని ఎంపి మిథున్‌రెడ్డికి చెందిన నివాసాలు, కార్యాలయాల్లో కూడా సోదాలు చేసి, >>2

## ఐపిఎస్ అధికారి సంజయ్‌కు కోర్టులో చుక్కెదురు

### రెండో సారి బెయిలు పిటీషన్ కొట్టివేత

**విజయవాడ, అక్టోబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఐపిఎస్ అధికారి సంజయ్‌కు ఎసిబి కోర్టులో మరోసారి చుక్కెదురైంది. ఆయన రెండోసారి దాఖలు చేసుకున్నబెయిలు పిటీషన్‌ను సోమవారం విజయవాడలోని ఎసిబి కోర్టు కొట్టేసింది. గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపక శాఖ డిజి,సిఐడి,ఎడిజిగా పనిచేసిన సమయంలో సంజయ్ అక్రమాలకు పాల్పడ్డారన్న కేసులో అభియోగాలు ఎదుర్కొంటూ జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

తొలిసారి దాఖలు చేసుకున్న బెయిలు పిటీషన్‌ను గత నెల 18న కోర్టు తోసిపుచ్చింది. తాజాగా వేసిన బెయిలు పిటీ షన్‌పై గతవారం ఎసిబి కోర్టులో ఇరు పక్షాల >>2

## డిజిపి నిద్రపోతున్నారా?

### రాష్ట్ర పోలీసులపై హైకోర్టు ఆగ్రహం

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర పోలీసులపై హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. పరకామణిలో చోరికేసుకు సంబంధించి గతంలో ఇచ్చిన ఆదేశాలను ఆమలు చేయక పోవడంపై జరిగిన విచారణలో తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తిరుమల పరకాణి నుంచి 72,000 రూపాయల విలువ చేసే 900 అమెరికా డాలర్లు చోరీ అయిన సంగతి తెలిసిందే. దీనిపై గతంలో విచారణ జరిసిన హైకోర్టు తిరుమల వన్ టౌన్ పోలీసులు నమోదు చేసిన కేసు రికార్డులను సీజ్ చేయాలని ఆదేశించింది. అయితే, ఆ ఆదేశాలు అమలు కాకపోవడంతో తాజా విచారణలో ఆగ్రహం వ్యక్తం చేసింది. గత నెల 19న ఆదేశాలు ఇస్తే, ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయలేదని నిలదీసింది. సాంకేతిక కారణాలను సాకుగా చూపడాన్ని ఉపేక్షి ంచబోమని చెప్పింది. ఇంత జాప్యమెందుకుని నిలదీసింది.

డిజిపి నిద్రపోతున్నారా అంటూ ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వులను అమలు చేయనప్పుడు పోలీసు శాఖను మూసివేయాలంది. రికార్డులను సీజ్ చేయక పోవడం వల్ల ఇప్పటికే వాటిని తార్మమారు చేసి ఉంటారన్న అనుమానాన్ని వ్యక్తం చేసింది. గత ఆదేశాలకు అనుగుణంగా రికార్డుల సీజ్, టిటిడి బోర్డు తీర్మానాలకు సంబంధించిన రికార్డులను కూడా జప్తు చేయాలని సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్‌ను ఆదేశించింది. వీటిని సీల్డ్ కవర్‌లో పెట్టి హైకోర్టు రిజిస్ట్రార్ ( జ్యూడిషియల్) ద్వారా అందజేయాలని డీజీని ఆదేశించింది. విచారణను ఈ నెల 17కి వాయిదా వేస్తూ జస్టిస్ గన్నమనేని రామకఅష్ణ ప్రసాద్ ఆదేశాలిచ్చారు.

మలేసియాలో చిన్నారులను కబళిస్తున్న వింత వైరస్ 5లో

## మరింత వేగంగా ఎఐ ఆవిష్కరణలు

### విశాఖ గూగుల్ హబ్‌పై ప్రధాని మోడీతో సంస్థ సిఇఓ సుందర్ పిచాయ్

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం...గూగుల్ మధ్య చారిత్రక ఒప్పందం,జరిగింది. ఈ సందర్భంగా టెక్ దిగ్గజం గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్...భారత ప్రధాని నరేంద్రమోడీతో ఫోన్‌లో మాట్లాడారు. తమ కంపెనీ తొలి ఏఐ హబ్ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ విషయాన్ని సుంఆదర్ పిచాయ్ తన 'ఎక్స్'పోస్ట్‌లో వెల్లడించారు. 'విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచుకునేందుకు ప్రధాని మోడీతో మాట్లాడా...ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుంది.

ఈ హబ్‌లో గిగావాట్ సామర్థ్యం ఉండే హైపర్ స్కేల్ డేటా సెంటర్, అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ స్థాయిలో ఇంధన మౌలిక సదుపాయాలు ఉండనున్నాయి. ఈ హబ్‌తో ఆధునాతన సాంతేతికతను భారత్‌లో సంస్థలకు,వినియోగదారులకు అందించనున్నాం. కృతిమ మేధ ఆవిష్కరనలను మరింత వేగవంతం చేస్తాం.'అని సుందర్ పిచాయ్ రాసుకొచ్చారు. ఢిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్,ఐటీ,కమ్యూనికేషన్‌ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్,గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్ళలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. భారత్‌లో ఈ కంపెనీకి ఇదే అతి పెద్ద పెట్టుబడి. ఈ ఒప్పందం సందర్భంగా గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈఓ థామస్ కురియన్ మాట్లాడుతూ...గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా విశాఖ మారనుందని తెలిపారు. విశాఖ నుంచి 12 దేశాలతో సబ్‌సీ-కేబుల్ విధానం ద్వారా అనుసంధానం చేస్తామని చెప్పారు.

## నకిలీ మద్యం కేసు: జోగి రమేష్ పాత్రపై పోలీసు విచారణ



**విజయవాడ, అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపుతున్న నకిలీ మద్యం కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత జోగి రమేష్ పాత్రపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ప్రధాన నిందితుడు ఎ1 జనార్ధన్ తాజాగా విడుదల చేసిన వీడియోలో,జోగి రమేష్ చెబితేనే నకిలీ మద్యం తయారుచేశానని చెప్పారు. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ కావడంతో పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడుజనార్ధన్ ఆఫ్రికా >>2

## పరకామణి చోరీపై విస్తృత దర్యాప్తు


పరకామణిభవనంలో పరిశీలిస్తున్న సిఐడి డిజి

### తిరుమలలో సిఐడి డిజి రవిశంకర్

### లెక్కింపు, భద్రతపై స్వయంగా పరిశీలన

### పోలీసులనుంచి సిడి రికార్డులు, సిసి ఫుటేజ స్వాధీనం

**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణి లెక్కింపులో 2023వ సంవత్సరంలో జరిగిన చోరీ కేసుకు సంబంధించి నమోదైన ఎఫ్‌ఐఆర్‌పై నిందితుడ్ని అప్పటి పోలీసు అధికారులు, గత పాలకమండలి పెద్దలు తప్పించారనే ఆరోపణలపై హైకోర్టు ఆదేశాలతో సిఐడి అధికారులు పునర్విచారణ మొదలుపెట్టారు. ఈ కేసు పురోగతి జాప్యంపై తాజాగా హైకోర్టు ధర్మాసనం తీవ్ర అసహనం,ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. 2023లో పరకామణిలో చోరీ జరిగిన ఘటనపై నమోదైన కేసుపై తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో సిడి రికార్డులు, ఎఫ్‌ఐఆర్‌ను పరిశీలించారు. అనంతరం వాటిని స్వాధీనం చేసుకున్నారు. 2023 మార్చినెలలో తిరుమల పరాకమణి భవనంలో కరెన్సీ నోట్లు, నాణేలు,విదేశీ కరెన్సీ లెక్కింపు సమయంలో అక్కడ విధుల్లో ఉన్న సివి రవికుమార్ 920 డాలర్లు విదేశీ >>2

## హైకోర్టుకు ముగ్గురు జడ్జిల బదలీ

**విజయవాడ,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులు బదిలీ అయ్యారు. రాష్ట్రపతి ఆమోదం మేరకు తాజాగా బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి గుజరాత్ హైకోర్టు నుంచి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, అలహాబాద్ హైకోర్టు నుంచి జస్టిస్ దూండి రమేష్, కలకత్తా హైకోర్టు నుంచి జస్టిస్ సుబేందు సమంత తాజాగా ఏపీ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ??ముగ్గురు జడ్జిలను ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని గతంలో సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.



గురువారం న్యూఢిల్లీలో గూగుల్‌తో ఒప్పందంలో సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, మంత్రి నారాలోకేష్

# భగ్గుమన్న బస్సు

>> బస్సంతా మంటలు వ్యాపించాయి. ఇప్పటి వరకు సమాచారం మేరకు.. జైసల్మేర్-జోధ్‌పూర్ హైవేలోని థైయత్ గ్రామం సమీపంలో మధ్యాహ్నం 3.30గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 57 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు ఎప్పటిలాగే మధ్యాహ్నం మూడు గంటలకు జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్‌కు బయలుదేరింది. దాదాపు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత, బస్సు వెనుక నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్, ప్రయాణికులు తేరుకునేలోపే బస్సంతా మంటలు వ్యాపించాయి. బస్సులో చిక్కుకున్న వారంతా కేకలువేశారు. పలువురు ప్రయాణి కులు కిటికీలు పగలగొట్టి బయటపడ్డారు.
చాలామంది లగేజీ అంతా మంటల్లో కాలిపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులంతా అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్, పోలీసు సిబ్బందికి సమాచారం అందిం చారు. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్లతో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, బస్సులో మంటలు వ్యాపించడానికి కారణాలు మాత్రం తెలియరాలేదు. ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



హర్యానా ఐపిఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను మంగళవారం చండీఘర్‌లో పరామర్శించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# విశాఖలో గూగుల్ ఎఐ హాబ్

>> ముంబయికి రెండు రెట్ల సామర్థ్యంతో రూపుదిద్దుకోనుంది. విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్ ఏర్పాటుకు అందులో చోటు కల్పించనుంది. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తున్న ప్రభుత్వం వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో ఐటీ రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా 2030 నాటికి గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని భారత కరెన్సీలో (రూ.1.33 లక్షల కోట్లు) విశాఖలో పెట్టనుంది. అమెరికా వెలుపల ప్రపంచంలోనే భారీ పెట్టుబడిగా గూగుల్ సంస్థ స్పష్టం చేసింది. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ సామర్థ్యంతో ఏఐ డేటా హబ్ ను గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. గూగుల్ జెమిని ఏఐ, గూగుల్ సెర్చ్, గూగుల్ వర్క్ స్పేస్, యూట్యూబ్, క్లౌడ్, జీమెయిల్ లాంటి సేవలను ఈ హబ్ ద్వారా అందించనుంది. భారత్ దేశంతో పాటు దక్షిణాసియా దేశాలైన సింగపూర్, మలేసియా సహా ఆస్ట్రేలియా లాంటి దేశాలకు విశాఖ ఏఐ డేటా హబ్ నుంచే గూగుల్ సేవలు అందనున్నాయి. మొత్తంగా విశాఖ నుంచి 12 దేశాలకు కనెక్టివిటీ ఏర్పాటు చేసుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలను గూగుల్ సమకూర్చుకోనుంది. ఇందులో భాగంగా సబ్ సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ నిర్మిస్తోంది. రెండు మిలియన్ మైళ్ల కంటే పొడవైన సబ్ సీ కేబుల్ ద్వారా ప్రపంచానికి కనెక్టివిటీ కేంద్రంగా విశాఖ మారనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గూగుల్ యూజర్లకు మరింత వేగంగా సేవలు అందించేలా ఈ ఏఐ డేటా హబ్ సేవలు అందించనుంది. ఈ క్రమంలో మంగళవారం విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఢిల్లీలో ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్‌తో ఎపి ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా భారత్ ఏఐ శక్తి పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం, ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నామని అన్నారు. సాంకేతికతలో కొత్త ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఎఐ, రియల్‌టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్యమైనవి. సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఎపి ముందు ఉంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యమని వెల్లడించారు. హార్డ్ వర్క్ కాదు, స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చామన్నారు. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం అని సీఎం అన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్ కు ధన్యవాదాలు సీఎం తెలియజేశారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేష్ ప్రధాన పాత్ర పోషించారన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్ లకు ధన్యవాదాలన్నారు .

ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీ అందిపుచ్చుకోవటంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్నది మా లక్ష్యమన్నారు.

**సీ కేబుల్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తుండటం మంచి పరిణామం: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

ఈ ప్రాజెక్టు అత్యంత వేగంగా అమల్లోకి రావటం దేశప్రగతిలో అత్యంత కీలకంగా మారుతుందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విజనరీ నేతలు ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి వారి ఆలోచనలు, తీసుకువచ్చిన విధానాలవల్ల ఈప్రాజెక్టు సాకారం అవుతోందన్నారు. ప్రోగ్రెసివ్ పాలసీలు, నిర్ణయాల్లో డైనమిజం వల్లే ఇదిసాధ్యం అన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవడానికి ఇలాంటిపోటీ అవసరమన్నారు. ఏపీ కచ్చితంగా సాంకేతికరంగంలో తాను అనుకున్న లక్ష్యాలను సాధిస్తోందన్నారు. సరైన సమయంలో సరైన నాయకులువస్తే అభివృద్ధి వేగవంతమవుతుంది అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

**గూగుల్ నిర్ణయానికి ధన్యవాదాలు: కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్**

విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని గూగుల్ నిర్ణయానికి ధన్యవాదాలని కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ అన్నారు. దేశంలోని ప్రతీ ఒక్కరి జీవితాలను ఈ నిర్ణయం మారుస్తుందన్నారు. టెక్నాలజీకి ఎక్కువగా ప్రాధాన్యమిచ్చే ఆంధ్రప్రదేశ్‌లాంటి రాష్ట్రాలు దేశ ప్రగతికి కీలకంగా నిలుస్తున్నాయన్నారు. ఎఐ ద్వారా చాలా మంది టెక్ నిపుణుల్లో ఆందోళన ఏర్పడిందన్నారు. కానీ వారి నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా మరిన్ని అవకాశాలు వస్తున్నాయి. డేటా సెంటర్ పాలసీ ద్వారా ఈ తరహా డేటా సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయి. వీటితో పాటు సముద్రగర్భ సీ కేబుల్ వ్యవస్థ ద్వారా దక్షిణాసియా, ఆస్ట్రేలియా లాంటి దేశాలకు విశాఖ కనెక్ట్ అవుతోంది. టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో వివిధ రాష్ట్రాలు కూడా పోటీ పడుతున్నాయి. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవడానికి ఇలాంటి పోటీ అవసరమని కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ అన్నారు.

**విశాఖ నుంచి 12 దేశాలతో సబ్ సీకేబుల్ విధానం ద్వారా అనుసంధానం చేస్తాం: గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సిఇఒ థామస్ కురియన్**

గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సిఇఒ గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా విశాఖ మారనున్నదని గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సిఇఒ థామస్ కురియన్ తెలిపారు. విశాఖ నుంచి 12 దేశాలతో సబ్ సీకేబుల్ విధానం ద్వారా అనుసంధానం చేస్తాం. అమెరికా వెలుపల పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడం ఇదే తొలిసారి. ఈ డేటా సెంటర్ ద్వారా ప్రపంచస్థాయి ఎఐ నిపుణులు తయారయ్యేందుకు అవకాశం ఉంది. వచ్చే ఐదేళ్లల్లో 15 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులకు అవకాశం ఉంది. భారత్‌కే కాదు, విశాఖ నుంచి వివిధ దేశాలకు కనెక్టివిటీకి అవకాశం ఉంది అని గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సిఇఒ థామస్ కురియన్ అన్నారు.

## కొత్త టెక్నాలజీతో పాఠ్యాంశాలు

>> టుకానున్న ఎఐ హబ్ కేవలం భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు సేవలు అందించడం మాత్రమే కాదు.. ప్రపంచ వేదికపై భారత్ కీలకపాత్ర పోషించేలా చేస్తుంది, అందుకే యావత్ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఈ ప్రాజెక్టు కోసం సమష్టిగా కలసి పనిచేసిందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే ఎంతటి అద్భుతాలు సాధించవచ్చో ఈ ప్రాజెక్టు ద్వారా స్పష్టమవుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుల విజనరీ లీడర్ షిప్, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మార్గదర్శకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉంది. సమాచార,ప్రసార శాఖల మంత్రి అశ్వనీ వైష్టవ్ ఈ ప్రాజెక్ట్ రప్పించడానికి అద్భుతమైన సహకారం అందించారు. అందరి సమష్టికృషితో భారతదేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్ట్ ఆవిష్కృతమైంది. అంతర్జాతీయంగా అధునాతన సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన యువత నైపుణ్యం పెంచుకోవాలి, కృత్రిమ మేధస్సును (ఎఐ)ని స్వీకరించాలి, పాఠ్యాంశాలను పునర్వ్యవస్థీకరించాలి. మన యువతను కొత్త అవకాశాలకు సిద్ధం చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో మరో ముఖ్యమైన శాఖ రియల్ టైం గవర్నెన్స్. దీనిద్వారా కృత్రిమ మేధస్సు ఆధారిత పద్ధతులను అమలుచేయడం ద్వారా రైతులు, కూలీలు వంటి వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వినియోగిస్తున్నాం. తద్వారా సమాజంలో వెనుకబడిన వర్గాల వారి ఆదాయం పెంచడమే లక్ష్యం. విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదైనా ఒక నిర్ణయం తీసుకుంటే దానిని కచ్చితంగా అమలు చేస్తుంది. మా లక్ష్యాలను అధిగమించేందుకు గూగుల్ మార్గదర్శకత్వం వహించి సహకరించాల్సిందిగా కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ ఎప్పటి నుంచో అధునాతన సాంకేతికతను ప్రోత్సహిస్తోంది. ఇది ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## ప్రాణభయంతో దేశం వీడి పారిపోయిన మడగాస్కర్ అధ్యక్షుడు

**అంటానానారివో(మడగాస్కర్), అక్టోబరు 14:** ద్వీప దేశం మడగాస్కర్‌లో రాజకీయ సంక్షోభం తీవ్ర స్థాయికి చేరింది. దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన ప్రజా నిరసనలతో ప్రాణభయంతో దేశం విడిచి పారిపోయిన అధ్యక్షుడు ఆంద్రీ రజోలినా, తన అధికారాన్ని కాపాడుకునేందుకు అనవసర చర్యలకు పాల్పడ్డారు. తనపై ప్రవేశపెట్టనున్న అభిశంసన తీర్మానాన్ని అడ్డుకునే లక్ష్యంతో, ఏకంగా జాతీయ అసెంబ్లీని రద్దు చేస్తూ ఈరోజు సోషల్ మీడియా ద్వారా ఒక డిక్రీ జారీ చేశారు. ప్రస్తుతం ఆయన ఆచూకీ ఎవరికీ తెలియదు. దేశంలో శాంతిభద్రతలను పునరుద్ధరించి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకే' ఈ నిర్ణయం తీసుకున్నట్లు రజోలినా మరో సోషల్ మీడియా పోస్టులో సమర్థించుకున్నారు. అసెంబ్లీని రద్దు చేస్తూ జారీ చేసిన ఈ డిక్రీ, రేడియో లేదా టెలివిజన్‌లో ప్రసారం అయిన వెంటనే అమల్లోకి వస్తుందని అధ్యక్ష భవనం ఫేస్‌బుక్‌లో పేర్కొంది. అయితే, అధ్యక్షుడి ఈ చర్య చట్టబద్ధం కాదని ప్రతిపక్ష నేత సిటెనీ రాండ్రియానసోలోనియాకో కొట్టిపారేశారు. జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడిని సంప్రదించకుండా తీసుకున్న ఈ నిర్ణయం చెల్లదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం రాత్రి సోషల్ మీడియా ద్వారా మాట్లాడిన రజోలినా, తన ప్రాణాలకు ముప్పు ఉండటంతో దేశం విడిచి ఒక సురక్షిత ప్రాంతానికి వెళ్లినట్లు అంగీకరించారు. ఆయన ఆదివారమే ఫ్రాన్స్‌కు చెందిన సైనిక విమానంలో దేశం దాటినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. మరోవైపు, దేశంలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతోంది. గతవారం సైన్యంలోని కొన్ని కీలక విభాగాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాయి.

నిరసనకారులపై కాల్పులు జరపాలన్న ఆదేశాలను పాటించబోమని అవి ప్రకటించాయి. తాజాగా, సైన్యంతోపాటు పోలీసు బలగాలుకూడా ఆందోళనకారులకు మద్దతుగా నిలవడం అధ్యక్షుడికి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. సెప్టెంబర్ 25న నీరు, విద్యుత్ కోతలకు వ్యతిరేకంగా జెన్‌జీ యువత ప్రారంభించిన ఈనిరసనలు, అనతికాలంలోనే నిరుద్యోగం, పేదరికం, ప్రభుత్వ అవినీతి వంటి అంశాలతో దేశవ్యాప్తంగా విస్తరించాయి. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 22 మంది మరణించగా, 100 మందికి పైగా గాయపడినట్లు ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. దేశ సైన్యం, పోలీసులు కూడా ప్రజలపక్షాన నిలవడంతో రజోలినా పాలనకు గడ్డుకాలం మొదలైంది.

## జపాన్‌లో ఉధృతమవుతున్న మరో ఇన్‌ఫ్లుయెంజా!

**టోక్యో, అక్టోబరు 14:** కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సంక్షోభం పొంచి ఉంది. జపాన్ మరో ఇన్‌ఫ్లుయేంజా మహమ్మారిని ప్రకటించింది. వాస్తవానికి ఆ దేశంలో ఫ్లూ కేసుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. అందువల్ల ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి మొదటి నుండి చర్యలు ప్రకటించారు. జపాన్‌లో 4,000 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారు. చాలా చోట్ల పాఠశాలలు మూసివేశారు. జపాన్‌లో ఫ్లూ రోగులు కొత్త కాదు, కానీ ఈ సంవత్సరం వారు పెరిగే సీజన్ కంటే చాలా ముందుగానే సమస్య తలెత్తింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం సాధారణ వ్యాప్తి అనుకోడాలని లేదని, ఐదు వారాల ముందుగానే వచ్చిందని ఇది ఆసియా అంతటా వైరస్ వ్యాప్తి నమూనాలో మార్పును సూచిస్తుందని హెచ్చరిస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా వీలైనంత త్వరగా టీకాలు వేయించుకోవాలని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పౌరులను కోరింది. ఈ కేసుల ప్రారంభ పెరుగుదల ఆసుపత్రి వ్యవస్థలపై ఒత్తిడిని కలిగిస్తుందని వైద్యులు హెచ్చరించారు. దీనిని కాలానుగుణ ఫ్లూ వ్యాప్తి అని పిలుస్తున్నప్పటికీ, దాని తీవ్రత, సమయం భారతదేశంతో సహా ఇతర దేశాలకు హెచ్చరిక గంటలు లేవనెత్తాయి. ఎందుకంటే శీతాకాలం సమీపిస్తోంది, శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి.

అధికారులవివరాల ప్రకారం జపాన్‌లోని 47 ప్రిఫెక్చర్లలో 28 చోట్ల కేసుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా టోక్యో, ఒకినావా, కగోషిమాలో మరిన్ని కేసులు కనుగొన్నారు. అక్కడ 130కి పైగా పాఠశాలలు, పిల్లల సంరక్షణ

### 130కిపైగా పాఠశాలలు మూసివేత

### టీకాలు వేయించుకోవాలని వైద్య ఆరోగ్యఅధికారుల హెచ్చరిక

కేంద్రాలు తాత్కాలికంగా మూసివేశారు. వైద్యుల ప్రకారం ఈ సంవత్సరం వ్యాప్తి అనేక కారణాల వల్ల మరింత తీవ్రంగా మారింది. ఇందులో ఫ్లూ వైరస్ విభిన్న జాతి కూడా ఉంది, ఇది మునుపటి కంటే శక్తివంతమైనదని చెబుతారు. అలాగే కోవిడ్19 మహమ్మారి సమయంలో సంవత్సరాల తరబడి తక్కువ సంపర్కం కారణంగా రోగనిరోధక శక్తిలో హెచ్చుతగ్గులు కూడా కేసుల సంఖ్య పెరగడానికి ఒక కారణం. అదనంగా క్రమరహిత వాతావరణం కూడా వైరస్ వ్యాప్తిని పెంచుతోంది. వైద్యులు కూడా దీనికి కారణం ఫ్లూకు వ్యతిరేకంగా టీకాలు వేయడం తగ్గడమేనని ఆపాదించారు. మహమ్మారి తర్వాత చాలా మంది నిర్లక్ష్యంగా మారారు, వార్షిక ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడానికి సమయం తీసుకోరు, దీనివల్ల వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. నిరంతర పర్యవేక్షణ, టీకాలు వేయడం చాలా అవసరం. వృద్ధులు, పిల్లలు, ఇప్పటికే అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు టీకాలు వేయించుకోవాలని వైద్యులు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు

## సిట్ సోదాలు

>> పలు కీలక ఆధారాలు, పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. లిక్కర్ స్కాంకు సంబంధించి కీలక ఆధారాలు సేకరణలో భాగంగా సోదాలు చేసినట్లు తెలుస్తోంది. తిరుపతిలో ఎంపి మిథున్‌రెడ్డి ఇంట్లో ఉన్న ఫలంగా సిట్ అధికారులు సోదాలు నిర్వహించడంపై రాజకీయ వర్గాల్లో చర్చకొనసాగుతుంది. సిట్ అధికారుల సోదాలు నేపథ్యంలో ఎంపి నివాసం వద్ద భారీ బందోబస్త్ భద్రతను కల్పించారు. సోదాలు అనంతరం సిట్ అధికారులు ఎలాంటి ప్రకటన వెల్లడించలేదు.

### కోర్టులో చుక్కెదురు

>> వాదనలు ముగిసాయి. సంజయ్ అవినీతికి పాల్పడ్డారని మరిన్ని ఆధారాలు సేకరించాల్సిన దృష్ట్యా నిందితుడికి బెయిల్ ఇవ్వొద్దని ప్రాసిక్యూషన్ తరపు న్యాయవాది వాదించారు. ఈ వాదనలను పరిగణలోకి తీసుకుంటూ... బెయిలు పిటీషన్‌ను ఏసీబీ కోర్టు న్యాయాధికారి భాస్కరరావు డిస్మిస్ చేస్తూ తీర్పు వెల్లడించారు.

### పోలీసు విచారణ

>> వెళ్లే ముందు రోజు మాజీ మంత్రి జోగి రమేష్ నివాసానికి వచ్చినట్లు అధికారులకు సమాచారం వచ్చింది. ఈ సమాచారాన్ని ధృవీకరించేందుకు పోలీసులు జోగి రమేష్ ఇంటి పరిసర ప్రాంతాల్లో సిసి టివి ఫుటేజ్‌లను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా జోగి నివాసంతో పాటు సమీప ఇళ్లలో ఉన్న సిసి టివి కెమారాల నుంచి ఫుటేజ్‌ను కూడా సేకరిస్తున్నారు. ఈ వీడియో ఆధారాలపై జోగి రమేష్ పాత్రపై మరిత స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

### వారం - వర్జ్యం

15-10-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
నవమి ఉ.10.37
పుష్యమి మ.12.23
వర్జ్యం : రా.1.13-2.52
దు.ఉ.11.31-మ.12.18
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత ప్రయాణాలలో వస్తు భద్రత పట్ల విశేష జాగ్రత్తలు పాటించండి.

**వృషభం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మిథునం:** ఆధ్యాత్మిక విషయాలలో మత సంబంధమైన విషయాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** తప్పుకు తిరగకుండా ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొని అనుకూల ఫలితాలు సాధిస్తారు.

**సింహం:** అన్ని పనులు మీరే స్వయంగా చూసుకోవలసి వస్తుంది.

**కన్య :** లావాదేవీలు, మధ్యవర్తిత్వము మొదలయిన వాటి విషయ వ్యవహారాలలో ఖాగ్రత్తలు అవసరం.

**తుల :** వృత్తి పరంగా అభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు.

**వృశ్చికం:** ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడం కాస్త జాప్యం జరుగుతుంది.

**ధనుస్సు:** నమ్మకాలకు తావివ్వకుండా రొటీన్ సంతకాల విషయంలో బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి.

**మకరం:** మీ మేధస్సు నలుగులలో ప్రశంసించబడుతుంది. ప్రయాణాలు.

**కుంభం:** గృహావసరాల ఖర్చులు మితి మీరుతాయి. ఆర్థిక ఒడిదుడుకులు చికాకు కలిగిస్తాయి.

**మీనం :** ఇంటా బయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మల్లోజుల లొంగుబాటు

>> లయంలో తగిన ఏర్పాట్లు చేశారు. ఇటీవల కాలంలో ఛత్తీస్‌ఘడ్, తెలంగాణలోనే పదుల సంఖ్యలో నక్సలైట్లు లొంగిపోయారు. కానీ మహారాష్ట్రలో తాజాగా 62 మంది అనుచరులతో పార్టీ సీనియర్ నాయకుడు, గెరిల్లా వ్యూహకర్త మల్లోజుల లొంగిపోవడం సంచలనం రేపింది. మల్లోజులపై వివిధ రాష్ట్రాలలో మొత్తం పది కోట్ల రూపాయల రివార్డు వుండగా ఆయనతో పాటు లొంగిపోయిన 62 మందిపై లక్ష రూపాయల నుంచి పది లక్షల రూపాయల వరకు రివార్డు వుంది. లొంగిపోయిన వారిలో 25 మంది నక్సలైట్లు తమ వద్ద వున్న ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల తన అనుచరులతో కలిసి లొంగిపోయిన విషయాన్ని గడ్చిరోలి పోలీసులు ధృవీకరించారు. మల్లోజుల తన అనుచరులతో కలిసి లొంగిపోవడం మావోయిస్టు పార్టీకి తీరని నష్టమని గడ్చిరోలి పోలీసు అధికారులు తెలిపారు. మిగతా మావోయిస్టులు కూడా పోలీసులకు లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలవాలని వారు కోరారు. మల్లోజులతో పాటు 62 మంది నక్సలైట్లు గడ్చిరోలి పోలీసులకు లొంపోయిన విషయమై రాష్ట్ర నిఘా వర్గాలకు సమాచారం అందింది. వాస్తవానికి మల్లోజుల తెలంగాణ పోలీసులకు లొంగిపోతారని వార్తలు వచ్చాయి. ఒక దశలో ఆయన బెంగళూరులో అనారోగ్యంతో ఒక ఆసుపత్రిలో తెలంగాణ పోలీసుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారని వార్తలు వెలువడ్డాయి. మావోయిస్టు కీలక నేత మల్లోజుల కిషన్‌జీ సతీమణి పోతుల సుజాతతో పాటు మరో ముగ్గురు ముఖ్య నేతలు నెల రోజుల వ్యవధిలో తెలంగాణ పోలీసులకు లొంగిపోవడం తెలిసిందే. ఈనేపథ్యంలో భూపతి కూడా తెలంగాణ పోలీసులకు లొంగిపోతారని మావోయిస్టు పార్టీ భావించింది. పోలీసులకు లొంగిపోయే ముందు ఆయన తన ఆయుధాలను పార్టీకి అప్పగించాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేసింది. దీనిపై నెల రోజులుగా చర్చసాగుతున్న తరుణంలో మల్లోజుల వేణుగోపాల్ రావు గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు. మల్లోజుల 62 మంది అనుచరులతో కలిసి గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయాన్ని ఛత్తీస్‌ఘడ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ ధృవీకరిం చారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన రాంచిలో మీడియాతో మాట్లాడుతూ మల్లోజుల లొంగిపోవడంతో మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలిందని అన్నారు. నక్సలైట్లు ఇప్పటికైనా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని, లొంగిపోయిన మా వోయిస్టులకు సర్కారు పునరావాసం కల్పిస్తుందని, వారిని అన్ని విధాల ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఛత్తీస్‌ఘడ్ ప్రజలు నక్సలిజం అంతం కావాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.

# పరకామణి చోరీపై విస్తృత దర్యాప్తు

>> కరెన్సీని చోరీ చేశాడు. ఆరోజే అక్కడ నిఘాలో ఉన్న ఎవిఎస్‌ఒ వై.సతీశ్‌కుమార్ గమనించి అతన్ని పట్టుకున్నాడు. ఆ తరువాత తిరుమల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 24/2023 ఎఫ్‌ఐఆర్ కూడా నమోదైంది. తదనంతరం ఈ కేసు తిరుపతి రెండవ అదనపు మున్సిఫ్ కోర్టులో విచారణ చేపట్టారు. 2023మేనెల 20వతేదీ ఛార్జిషీట్ ఫైల్ చేశారు. అయితే ఈ కేసును అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు మధ్యవర్తిత్వం జరిపి అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ లోక్‌అదాలత్‌లో 582 కేసుగా విచారణ సాగింది. గతంలో వైసిపి ప్రభుత్వంలోని పెద్దలు, గత టిటిడి బోర్డులో పెద్దలు, ఓ ఉన్నతాధికారి, ఓ పోలీస్ అధికారి కీలకంగా వ్యవహరించి వాటాలు పంచుకుని లోక్‌అదాలత్‌లో రాజీచేశారనేది ప్రధాన ఆరోపణ వచ్చింది. అంతేగాక నిందితుడైన రవికుమార్ 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను టిటిడికి విరాళంగా ఇచ్చాడు. ఈ కేసు మూసివేయడంపై శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో ఫిర్యాదు చేయడంతో గత నెల 20వతేదీ కేసు విచారణ చేపట్టిన ధర్మాసనం పూర్తిస్థాయిలో దేవుని పరకామణిలో సొమ్మును కాజేసిన రవికుమార్‌ను తప్పించిన పోలీస్ అధికారి, టిటిడి ఉన్నతాధికారి ఎవరనే కోణంలో కేసును పునర్విచారణ చేయాలని సిఐడి ఐజిని ఆదేశించింది. ఆ సమయంలోనే ఈ విషయంపై తిరుమల పరకామణిలో అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి కూడా ఆరోపించారు. ఈ చోరీకి సంబంధించి మూడురోజుల్లో ఈకేసు వివరాలు సిఐడి ఐజి ద్వారా న్యాయస్థానానికి అందజేయాలని ఆదేశాలిచ్చింది. అయితే పోలీసు ఉన్నతాదికారులు జాప్యం చేయడంతో దీనిపై సోమవారం జరిగిన విచారణలో సిఐడి డిజికి స్పష్టమైన ఆదేశాలివ్వడంతో మంగళవారం ఉదయం రవిశంకర్‌అయ్యన్నార్ తిరుమలకు చేరుకున్నారు. తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్, టిటిడి విజిలెన్స్ వింగ్ విఎస్‌ఒ ఎన్టీవిరామ్‌కుమార్ ,ఆలయ ఏవిఎస్‌ఒ రాజశేఖర్‌తో కలసి పరకామణి భవనాన్ని తనిఖీ చేశారు. స్వయంగా పరకామణి భవనంలోకి చేరుకుని కానుకల లెక్కింపు,నోట్లు,నాణేలు వేరు చేయడం, లెక్కించడం, భద్రతాపరమైన అంశాలను స్వయంగా గమనించారు .అక్కడ సిసికెమెరా ఆపరేటర్ చంద్రను కూడా విచారణ చేశారు. కొన్ని సిసిఫుటేజీలు స్వాదీనం చేసుకున్నారు. మరీ రానున్నరోజుల్లో ఈ కేసుపై హైకోర్టు న్యాయస్థానం ధర్మాసనం వెలువడించే ఆదేశాలు,తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**అన్ని ఫైళ్లు, సిసిఫుటేజీ హైకోర్టుకు సమర్పిస్తాం:సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్**

2023లో తిరుమల పరకామణిలో జరిగిన చోరీ కేసుకు సంబంధించి సిడి ఫైళ్ళు, రికార్డులు, సిసిఫుటేజీలను తిరుమల పోలీసుల నుండి స్వాధీనం చేసుకున్నాం. అప్పట్లో రికార్డులన్నీ కూడా తీసుకుని వాటికి సంబంధించి ప్రొసీడింగ్స్ హైకోర్టుకు సమర్పించనున్నట్లు సిఐడి రవిశంకర్ మీడియాకు తెలిపారు. బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి కొన్ని ఆధారాలను సిఐడికి సమర్పించారు.

## గ్రామీణ పోస్టాఫీసుల్లో రైల్వే రిజర్వేషన్

### మరింత విస్తృతంగా ప్రయాణికులకు సౌకర్యాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** దేశవ్యాప్తంగా ఎంపికచేసిన పోస్టాఫీసులలో రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను బుక్ చేసుకునే సౌకర్యం ప్రారంభం అవుతోంది. రైల్వే స్టేషన్‌లు లేదా కౌంటర్లు లేని మారుమూల ప్రాంతాల్లోని ప్రజల కోసం, రైల్వే మంత్రిత్వ శాఖతో కలిసి రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను పోస్టాఫీసుల్లో బుక్ చేసుకునే సేవను ప్రారంభించింది. ఈ సదుపాయం ద్వారా అన్ని తరగతుల రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. రైల్ హెడ్ లేదా రైల్వే కౌంటర్లు లేని ప్రాంతాలపై దృష్టి సారించి ఈ సేవ ప్రారంభించింది. ప్రస్తుతం దేశం అంతటా 333 పోస్టాఫీసులలో రైల్వే టిక్కెట్ బుకింగ్ సేవ అందుబాటులో ఉంది. ఇందులో ఎక్కువ భాగం గ్రామీణ, పాక్షిక గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయి. తద్వారా రైల్వే ప్రయాణ సౌలభ్యాన్ని మెరుగుపరుస్తున్నాయి. ఇప్పుడు రైల్వే టికెటింగ్ సేవను జోడించడం ద్వారా తమ సేవలను మరింత విస్తరించింది. పోస్టాఫీసు ఇంటి వద్దకే రైల్వే టిక్కెట్లను డెలివరీ చేసే సేవను కూడా అందిస్తుంది. రైల్వే టిక్కెట్లను బుక్ చేసుకోవాలనుకునే ప్రయాణీకులు ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ కౌంటర్ ఉన్న పోస్టాఫీసుకు వెళ్లాలి. సాధారణంగా ఇవి రైల్వే స్టేషన్ లేదా కౌంటర్లు లేని ప్రాంతాలలో ఉంటాయి. ఇండియా పోస్ట్ వెబ్‌సైట్‌లో వివరాలు తెలుసుకోవచ్చు. కౌంటర్ వద్ద ఉన్న సిబ్బందికి మీ ప్రయాణ సమాచారాన్ని తెలియచేసి అక్కడ ఉన్న రిజర్వేషన్ ఫాం నింపి, టికెట్ డబ్బు కట్టాలి. పోస్టాఫీసు ద్వారా రైల్వే టిక్కెట్లను బుక్ చేసుకునే సదుపాయం అందుబాటులోకి రావడంతో, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల ప్రజలు రైల్వే ప్రయాణ సేవలను మరింత సులభంగా పొందగలుగుతారని కేంద్రం భావిస్తోంది

## తెలంగాణ ఆలయాల్లో కానుకల సమర్పణకు ఇ-హుండీలు

**హైదరాబాద్,అక్టోబర్ 14, ప్రభాతవార్త :** అంతా డిజిటల్ మయం అయిపోవడంతో చాలా మంది క్యాష్‌ను మెయింటేన్ చేయడం లేదు. దీంతో పుణ్యక్షేత్రాల దర్శనాలకు వెళ్లినప్పుడు హుండీలో వేయడానికి క్యాష్ లేక చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. ఈ సమస్యను పరిష్కరించడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్త విధానం తీసుకొచ్చింది. తెలంగాణలోని ప్రధాన ఆలయాల్లో ఇ-హుండీ విధానానికి శ్రీకారం చుట్టింది. ఇతర సేవల కోసం కూడా డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అమలులోకి తెచ్చింది. అందులో భాగంగా.. భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం, వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం, బాసర జ్ఞాన సరస్వతి ఆలయాల్లోనూ క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ పేమెంట్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. త్వరలో అన్ని దేవాలయాల్లో అమలు చేయనున్నారు. ఇప్పుడు అంతా డిజిటల్ మయం అయిపోయింది.

చాలా మంది చేతిలో క్యాష్ ఉండటం లేదు. తీర్థ యాత్రలు, పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్లినప్పుడు.. హుండీల్లో డబ్బులు వేయాలనుకున్నప్పుడు చేతిలో క్యాష్ లేక ఇబ్బంది పడుతుంటాం. అలాంటి సమస్యలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ఆలయాల్లో భక్తులకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు దేవాదాయ శాఖ అన్ని రకాల సేవలకు డిజిటల్ చెల్లింపుల (ఈ పేమెంట్స్) విధానాన్ని తీసుకొచ్చింది. ఈ పేమెంట్స్ విధానం ప్రకారం ఇకపై హుండీల్లో నేరుగా డబ్బులు వేయలేకున్నా.. ఫోన్‌పే, గూగుల్ పే వంటి వ్యాలెట్లతో కానుకలు చెల్లించొచ్చు. అందులో భాగంగా ఇ-హుండీలను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా ఆలయంలో జరిగే వివిధ సేవలకు ప్రత్యేక డిజిటల్ అకౌంట్లను కూడా కేటాయించనుంది దేవాదాయ శాఖ.

# అవినీతి అక్రమాలకు కేరాఫ్ భూమన, అనుచరులు

## ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ




మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ

**తిరుపతి హెల్త్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** అవినీతి అక్రమాలకు భూమన కరుణాకర్ రెడ్డి, తన అనుచరులు కేరాఫ్ అడ్రెస్ అని ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతి సామీజీ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమన కరుణాకర్ రెడ్డి పగటి వేషాలను ప్రజలు నమ్ముతారనుకోవడం అతని భ్రమ అని, పుణ్యక్షేత్రాలు తిరిగినంత మాత్రానా హింధువు కాలేదని, ఆయన చేసిన పాపాలు పోవు అని అన్నారు. రాజకీయ ఉనికి కోసం పనికట్టుకుని తిరుమలను, టిటిడిని విమర్శించడం మానుకోవాలని లేదంటే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. గత వైసిపి హయాంలో తిరుమల స్వామి వారి ఆలయంలోనే జగన్ రెడ్డి గోవిందా గోవిందా అన్నప్పుడు అప్పుడు ఎక్కడికి పోయావు కరుణాకర్ రెడ్డి అని ఆయన ప్రశ్నించారు. వైసిపి హయాంలో గోవిందరాజ స్వామి దేవాలయం విమాన గోపురం పై ఉన్న విగ్రహాలను విరగొట్టి గోపురానికి గుండు కొడితే అప్పుడు ఏమి చేస్తున్నామని విమర్శించారు. వైసిపి హయాంలో తిరుమల అన్నదానంలో ప్రతి రోజు అన్నం ముద్దలు ముద్దలుగా భక్తులకు పెడుతూ ఉంటే ఆ అన్నం తినకుండా సగంలోనే భక్తులు లేచి వెళ్ళిపోయే వాళ్ళు అప్పుడు ఎక్కడికి పోయావ్ అని అన్నారు.

తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయానికి మించి విశాఖ శారద పీఠం వారు భవనం ఎత్తు కడితే అప్పుడు ఏమి చేస్తున్నావని ప్రశ్నించారు. తిరుమల హుండీ సొమ్ముకు కన్నం వేసి 100 కోట్లు పైగా దోచు కున్న సివి రవి కుమార్ వ్యవహారం బయటపడి నప్పుడు అప్పుడు ఎక్కడికి వెళ్ళావు సెటిల్‌మెంట్ చేశావా అని ఎద్దేవా చేసారు.

వైసిపి హయాంలో తిరుమల శేషాచలం కొండల్లో ఎర్రచందనం చెట్లు దోచుకునప్పుడు అప్పుడు ఏమి చేస్తున్నావని అన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి క్రైస్తవుడని, తన కుమార్తెను క్రిస్టియన్ మత సంప్రదాయం ప్రకారం ఓ క్రైస్తవుడికి ఇచ్చి వివాహం జరిపిం చారని హిందుత్వం గురించి తిరుమల గురించి మాట్లాడుతూ ఉంటే దెయ్యాలు వేదాలు వల్లించి నట్లు ఉందని అన్నారు. ఇప్పటికైనా టిటిడి మీద విమర్శలు చేయడం మానుకో లేదంటే తగిన రీతిలో బుద్ధి చెబుతామని ఆయన తెలిపారు.



## కర్నూలుకు చేరుకున్న డిజిపి

### మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

**కర్నూలు, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఈనెల 16 తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కర్నూల్ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల పై మంగళవారం రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కర్నూల్ నగరంలోని బి.క్యాంప్ దగ్గర ఉన్న పోలీసు అతిథి గృహం చేరుకున్నారు. ఈ సందర్భంగా కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఏపీ రాష్ట్ర డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందచేశారు.

# ఎక్సైజ్ సురక్ష యాప్ బీర్స్‌కు వర్తించదు: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ, అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** బీర్స్ పై ఎక్సైజ్ అడ్డీసివ్ లేబుల్స్ ఇవ్వబ డలేదని, బీర్స్ పై ఉన్న క్యూఆర్ కోడ్ యాప్‌కు సంబంధం లేకుండా, బీర్ కంపెనీలు స్వయంగా ఇస్తున్నాయని, ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ బీర్స్ కు వర్తించదని మంత్రి కొల్లు రవీంద్రచేసారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ కేవలం మద్యం సీసాలకు మాత్రమే వర్తిస్తుందని , బీర్స్‌కు ఈ యాప్ ఉపయోగపడదని వివరించారు. బీర్స్ నకిలీగా తయారు చేయడం అత్యంత అరుదైనది కాబట్టి, ఈ రకమైన పర్యవేక్షణ అవసరం లేకపోతోంది. ఇక ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, డైరెక్టర్ చామకూరి శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తదితర అధికారులు వర్చువల్ గా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డెప్యూటీ కమిషనర్ల నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకు అందరూ ఫీల్డ్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల వచ్చిన నకిలీ మద్యం ఆరోపణలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ చట్టాల అమలులో నిరక్ష ్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులు లేదా అనధికారికంగా మద్యం విక్రయించే కేంద్రాలు



ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ గురించి వివరిస్తున్న మంత్రి రవీంద్ర

ఎక్కడా ఉండకూ డదని, వాటిపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి సూచించారు. ఎక్సైజ్ డైరెక్టర్ చమకూరి శ్రీధర్ ఈ సందర్భంగా ఏపీ ఎక్సైజ్ సురక్ష" మొబైల్ యాప్ పనితీరును ప్రత్యక్షంగా ప్రదర్శించారు. లైసెన్సుదారులు ఈ యాప్‌ను వెంటనే ఇన్‌స్టాల్ చేసి యాక్టివేట్ చేయాలని ఆయన సూచించారు. అక్టోబర్ 16 నుండి రాష్ట్రంలోని అన్ని రిటైల్ లిక్కర్ విక్ర యాలు తప్పనిసరిగా ఏపీ ఎక్సైజ్ సురక్ష (రిటైలర్) యాప్ ద్వారా మాత్రమే జరగాలి, ప్రతి మద్యం సీసాపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి దాని నిజమైనదా కాదా అనేది నిర్ధారించాలి అని కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రభుత్వం పారదర్శకత, వినియోగదారుల భద్రత, నకిలీ మద్యం నిర్మూలన కు కట్టుబడి ఉందని, సాంకేతిక ఆధారిత చర్యలతో ఎక్సైజ్ శాఖ పనితీరును బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆయన పలు బార్లు తనిఖీ చేసారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ గురించి వివరించారు.



## పనిచేసేవారికే గుర్తింపు

### వైసిపి కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ, అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీలో ఉత్సాహంగా పనిచేసేవారికి గుర్తింపు ఉంటుందని, ప్రాధాన్యత ఇవ్వాలని వైసిపి కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన పార్టీ రాష్ట్ర కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ పద వులను బాధ్యతగా భావించి చిత్తశుద్ధితో పనిచే యాలన్నారు. నకిలీ మద్యంపై సిఎం చంద్ర బాబు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. తప్పుల మీద తప్పులు చేస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాను విస్తృతంగా విని యోగించుకోవాలని, ప్రతి అనుబంధ విభాగాన్ని వాడుకోవాలని తెలిపారు. నియోజకవర్గం, పార్టీ కేంద్ర కార్యాలయానికి కళ్లు, చెవుల్లా పనిచే యాలన్నారు. మద్యం కల్తీ జరుగుతోందని, బెల్టుషాపులు విచ్చలవిడిగా ఉన్నాయని, వాటిని అరికట్టకుండా వైసిపిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. ఇక కేతిరెడ్డి నకిలీ మద్యం వెనుక ప్రభుత్వ పెద్దలు ఉన్నారని, అందుకే కేసు విచారణ సక్రమంగా జరగడం లేదని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి విమర్శించారు. కేసు దర్యాప్తును సిబిఐకి అప్ప గించాలన్నారు. నకిలీ మద్యం కేసులో టిడిపి నేతలు అడ్డంగా దొరికా రని, పొంతనలేని ప్రక టనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇబ్రహీం పట్నంలో నకిలీ మద్యం దందాను జోగి రమేష్ బయటపెడితే ఆయననే ఇరికించే పనిచేస్తు న్నారని విమర్శించారు.

## గూగుల్ రాకతో పెట్టుబడుల వెల్లువ -మంత్రి బిసి జనార్ధనరెడ్డి

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** గూగుల్‌తో చారిత్రాత్మక ఒప్పందం చేసుకో వడంపై మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా రాష్ట్ర ప్రతిష్టను తిరిగి నిలబెట్టి, పెట్టుబడుల హబ్‌గా ఏపీని తీర్చిది ద్దడంలో నారా లోకేష్ కృషి అనిర్వచనీయం. చంద్రబాబు, లోకేష్ అధ్వర్యంలో కేవలం 15 నెలల కాలంలో 7 లక్షల కోట్లకు పైగా పెట్టుబ డులకు ఆమోదం తెలపడంతో పాటు 6.2 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు పడటం రాష్ట్ర చరిత్రలోనే ఒక కీలకమైన మైలు రాయి. ఇక,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో గూగుల్ రాక ఒక గేమ్ ఛేంజర్ అని మంత్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే ప్రతిష్టాత్మక గూగుల్ రాకతో...ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల వదర వెల్లువలా వస్తోందని మంత్రి జనార్ధనరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడులకు సానుకూల వాతావరణం కొనసాగుతుంది.

# బొల్లా వ్యాఖ్యలపై మహిళా కమిషన్ సీరియస్..

## మహిళలకు క్షమాపణలు చెప్పకుంటే తీవ్రంగా పరిగణిస్తాం

### హెచ్చరించిన డాక్టర్ రాయపాటి శైలజ

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలను కించపరిచే విధంగా వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యలు చేయడాన్ని ఖరాష్ట్ర మహిళా కమిషనఖ తీవ్రంగా ఖండిస్తున్నట్లు కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ చెప్పారు. "ఆడవాళ్ళంతా తాగుబోతులు" అన్న మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యలపై మంగళవారం మీడియా కథనాలు దుమారం రేగాయి. ఈ వ్యవహారంపై మహిళా కమిషన్



చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మీడియాతో మాట్లాడి తీవ్రంగా స్పందించారు. మహిళలను అవమానపరుస్తూ చేసిన ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మచ్చగా చెప్పారు. అలాగే, ఆయన దిగజారుడు మాటల్ని బట్టి బొల్లా బ్రహ్మనాయుడుకి మహిళల పట్ల ఉన్న చులకన భావం అర్థమవుతుందన్నారు. మహిళలను అగౌరవపరిచినందుకు బహిరంగ క్షమాపణలు చెప్పాల్సిన నైతిక బాధ్యత బ్రహ్మ నాయుడు పై ఉందన్నారు. అలా చేయకుంటే మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణిస్తుందని రాయపాటి శైలజ హెచ్చరించారు. ప్రజాప్రతి నిధుల మాటలు ప్రజలు ఆదర్శవంతంగా స్వీకరించేలా ఉండాలి తప్ప అసహ్యించుకునేలా ఉండరాదని హితవు చెప్పారు. సంస్కారవం తులెవరూ బొల్లా బ్రహ్మనాయుడు మాదిరిగా మాట్లాడరని చెప్పారు. మహిళలను అవమానించే నాయకులు ప్రజాసేవకు అనర్హులని రాయపాటి శైలజ అన్నారు. ఒక మహిళపై ఎవరైనా వ్యాఖ్యలు చేసే ముందు వారింట్లో తల్లి, చెల్లి, భార్య, నిత్యం పూజించే దేవత కూడా మహిళనే అనేది గుర్తుపెట్టుకోవాలన్నారు. మహిళల గౌరవాన్ని దెబ్బ తీసే ప్రతీ వ్యాఖ్యను కూడా కమిషన్ తీవ్రంగా పరిగణనలోకి తీసుకుం టుందని తెలిపారు. మహిళల్ని తూలనాడుతూ వ్యాఖ్యలకు పాల్పడే రాజకీయ నేతలపై నిఘాపెట్టి ప్రభుత్వ పెద్దలు సైతం ఇలాంటి విషసంస్కృతిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ గుర్తుచేశారు.

## ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా

# తిరుపతి, విశాఖపట్నంలను గుర్తించండి

### పర్యాటక మంత్రుల సమావేశంలో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు మంత్రి కందుల వినతి



రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తున్న కందుల దుర్గేష్

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ పర్యాటక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు మరింత కేంద్ర సహకారం అందించాలని, కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారం ఏపీలోని తిరుపతి, విశాఖపట్నంలను ప్రపంచ పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దాలని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ కు మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్ పూర్‌లోని ఓ హోటల్లో కేంద్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు. కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో జరుగుతున్న సమావేశంలో ఏపీ ప్రభుత్వం తరపున మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడిచిన 15 నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ మిషన్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ తరపున విశాఖపట్నం, తిరుపతి లను ప్రధాన గమ్యస్థానాలుగా ప్రతిపాది స్తున్నామని, ఈ ప్రాంతాలు తమ రాష్ట్ర వైవిధ్యాన్ని, సంసిద్ధతను, అంతర్జాతీయ ప్రమాణాలను ప్రతిబింబింపజేస్తాయని వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ 2025-26 పేరా సముద్రతీర, మెరైన్ గమ్యస్థానంగా విశాఖ,అధ్యాత్మిక, సాంస్కృతిక గమ్యస్థానంగా తిరుపతిని తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. జాతీయ మిషన్ లక్ష్యాలను సాధిం చడంలో ఏపీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టు బడి ఉందని మంత్రి ప్రకటించారు. ఈ సం దర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాలను అభివృద్ధి చేయ డానికి ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చిం చడానికి ఏర్పాటు చేసిన ఈ చారిత్రాత్మక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించడం గర్వంగా భావిస్తున్నా నన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 2024-29 నూతన పర్యాటక విధానం ప్రకటించిందని తద్వారా సమగ్ర, పెట్టు బడి ఆధారిత విధానాన్ని అవలం బిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. గడిచిన 15 నెలల్లో దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులతో పాటు తాజ్, ఐటీసీ, ఒబెరాయ్, హిల్టన్, లెమన్ ట్రీ వంటి ప్రపంచ ప్రసిద్ధ బ్రాండ్లతో కూడిన 21 హోటల్ మరియు రిసార్ట్‌ప్రాజెక్టులను ఏపీకి వచ్చేలా ఆకర్షించా మన్నారు. రూ.4,500 కోట్లతో ఈ ప్రాజెక్టుల ద్వారా ఇప్పటివరకు 18,000 మందికి పైగా ఉద్యోగాలను సృష్టించామన్నారు. అంతేగాక గ్రామీణ, గిరిజన పర్యాటక సర్క్యూట్‌లలో 10,000 హోమ్‌స్టేలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీకి ప్రత్యేకమైన పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్) నమూనా ద్వారా పర్యాటక గమ్య స్థానాల అభివృద్ధిని ఏకీకృతం చేస్తున్నామని తెలిపారు. తద్వారా స్థానిక సంఘాలు, వ్యాపారవేత్తలు, అంతర్జా తీయ భాగస్వాములను ఒకే వేదికపై తీసుకువచ్చి కలిసి పని చేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. 2029 నాటికి పర్యాటకరంగం రాష్ట్ర జీవీఏలో వాటాను 4.6 నుండి 8 కు పెంచడం, 5లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టించడం, 50,000 హోటళ్లను ఏర్పాటు చేసే లక్ష ్యంతో పని చేస్తున్నామన్నారు.

భారతదేశపు తొలి ఓషనేరియం, మెరైన్ ఎక్స్‌పీరియన్స్ పార్క్‌గా తీర్చిదిద్దాలని ఏపీ ప్రభుత్వం సంకల్పించినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, క్రూయిజ్ టెర్మినల్, భీమిలి-రుషికొండ పర్యాటక కారిడార్‌ను ఒక శక్తివంతమైన తీరప్రాంత హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలను కాన్ఫరెన్స్ లో వివరించారు. తీరప్రాంతం, ఆధ్యాత్మికం కలగవలసిన ఈ రెండు ప్రాజెక్టులు భారతదేశ వైవిధ్యాన్ని, ప్రపంచస్థాయి పర్యాటక అనుభవాలను సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్ సామర్థ్యాన్ని తెలుపుతాయని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు వివరించారు. జాతీయ మిషన్ రూపకల్పనలో భాగంగా తాము ఏపీ పర్యాటక గమ్యస్థాన అభివృద్ధిపై దృష్టి పెడతామని టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట అన్నారు.

# తిరుమల సమాచారం

## 30న తిరుమలేశునికి పుష్పయాగం: ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 30వతేదీ గురువారం పుష్పయాగమ హోత్సవం ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. 29వతేదీ సాయంత్రం అంకురార్పణ జరగ నుంది. పుష్పయాగంరోజు ఆలయంలో ఉదయం రెండవ అర్చన, రెండవ గంట,నైవేద్యం అనం తరం ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి సంపంగి ప్రాకారంలోని కళ్యాణమండపానికి వేంచేపు చేస్తారు, అక్కడ విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. 30వతేదీ మధ్యాహ్నం 1గంట నుండి చామం తి, గన్నేరు, మొగలి, సంపంగి, కనకాం బరా లు, జాజి,రోజా,తామర, మల్లి, వృక్షి, బిల్వ పత్రం, తులసి, పన్నీరు ఆరురకాల ఆకులతో 12రకాల పుష్పాలతో ఉత్సవమూ ర్తులకు



పుష్పాలు, పత్రాలతో పుష్పయాగం నిర్వహి స్తారు. సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయమా డవీదుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఆ రోజు ఆర్జితసేవలు తిరుప్పావడ, కళ్యాణో త్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం రద్దయ్యాయి. వేకువజామున తోమాల,అర్చన సేవలు ఏకాం తంగా నిర్వహిస్తారు. 29వతేదీ బుధవారం సా యంత్రం సహస్రదీపాలంకార సేవ రద్దయ్యింది.

## నవంబరు17నుండి తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** సిరులతల్లి తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబర్ 17వతేదీ నుండి 25వతేదీ వరకు తొమ్మిదిరోజులపాటు వార్షిక కార్తీకమాస బ్రహ్మోత్సవాలు వేడుకగా జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు 16వతేదీ సాయంత్రం అంకు రార్పణ నిర్వహిస్తారు. నవంబర్ 11న ఆల యంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపడ తారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు ,రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు అమ్మవారి వాహనసేవలు ఊరేగింపు జరుగుతుంది. అమ్మవారి కార్తీక




### నవంబర్ 17నుండి బ్రహ్మోత్సవాలు

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| 17 సోమవారం | ధ్వజారోహణం | చిన్నశేషవాహనం |
| 18 మంగళవారం | పెద్దశేషవాహనం | హంసవాహనం |
| 19బుధవారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 20 గురువారం | కల్పవృక్షవాహనం | హనుమంతవాహనం |
| 21 శుక్రవారం | పల్లకీఉత్సవం | గజవాహనం |
| 22శనివారం | సర్వభూపాలవాహనం, | స్వర్ణరథం (సాయంత్రం) గరుడవాహనం |
| 23 ఆదివారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 24 సోమవారం | రథోత్సవం | అశ్వవా హనం |
| 25 మంగళవారం | పంచమీతీర్థం, | ధ్వజావరోహణం |

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లుపై టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీం ద్రనాథ్‌తో కలసి సమావే శమై సమీక్షించారు. కాగా బ్రహ్మోత్స వాల్లో ఎంతో విశిష్టతవున్న గజవాహనం శుక్రవారం జరగనుండటం, చివరగా పంచమీతీర్థం మంగళవారం అత్యంత ప్రధానమైన రోజులు. భద్రతపరంగా, భక్తులకు సౌకర్యాలపై రాజీలేని ధోరణితో పనిచేయాలని నిర్ణయించారు.

# తిరుమల పోలీసుల సేవలు భేష్

## భక్తుని అభినందనలు



**తిరుమల, అక్టోబరు 14ప్రభాతవార్త ప్రతి నిధి:** తిరుమల అన్న దానంభవనం క్యూలైన్లో భక్తుడు చర వాణీలు చోరీకి గుర వడం, దీనిపై పోలీసు లు సకాలంలో స్పందించి పట్టుకోవడం ఆనం దం కలిగించిందని భక్తుడు తెలిపారు. బమ్మిడి అరుణ్ కుమార్ భక్తుడు ఈనెల 10వతేదీ తిరుమలకు వచ్చాడు.. తిరుమలలో స్వామివారి దర్శనానంతరం చరవాణీలు తీసుకుని అన్నదానం భవనం క్యూలైన్లోకి వెళ్ళాడు. ఆ సమయంలో తనజేబులోని చరవాణీలను ఎవరో చోరీచేశారు. ఆరోజు మధ్యాహ్నం వెంటనే సిసిటివి కమాండ్ కేంద్రానికి వెళ్ళి పిర్యాదు చేశాడు. వివరాలు తెలపడంతో తిరుమల 1టౌన్ పోలీసులు ఏఎస్‌ఐ ఆనంద్, కానిస్టేబుల్ అశ్రద్ధ చేయకుండా సాంకేతికతతో నైపుణ్యంతో పోగొట్టుకున్న చరవాణీలను సాయంత్రానికి రికవరీ చేశారని భక్తుడు టిటిడికి రాసిన లేఖ మంగళవారం చేరింది. ఆ లేఖలో పోలీసుల స్పందన, సాయం కృతజ్ఞత లుతో ధన్యవాదాలు తెలిపాడు.

## మహారాష్ట్రలో చిక్కిన ఆంధ్రా వాంటెడ్ క్రిమినల్

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాత వార్తప్రతినిధి:** దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఓ వాంటెడ్ క్రిమినల్ పోలీసులకు చిక్కాడు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు మహారాష్ట్ర ఏటీఎస్ సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నిందితుడిని సోమవారం అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని అధికారులు మంగళవారం వెల్లడిం చారు. నిందితుడు తౌసిఫ్ షేక్‌పై ఆంధ్రాలో పలు కేసులు ఉన్నాయి. తీవ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ అతడు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని అధికారులు తెలిపారు. నిందితుడికి కొంతమంది విదేశీ పౌరులతోనూ సంబంధాలు ఉన్నట్లు వెల్లడించారు. ఓ కేసులోఅతడు వాంటెడ్ నిందితుడిగా ఉన్నట్లు పేర్కొన్నారు. గత కొంతకా లంగా పరారీలో ఉన్న షేక్ గురించి ఇటీవల ఆంధ్రప్రదేశ్ పోలీసులకు లీడ్ దొరికింది. దీంతో వారు మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) కు సమాచారమిచ్చారు. అనంతరం రెండు రాష్ట్రాల పోలీసులు సంయుక్తం గా ఆపరేషన్ నిర్వహించి మాలేగావ్‌లో నిందితుడని అరెస్ట్ చేశారు.

## శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసంలో మంగళవారం ఉదయం ఏడుకొండల శ్రీవేంకటేశ్వ రస్వామిని దర్శించుకోవడం మనస్సు ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. ఉదయం విఐపి బ్రేక్‌లో రేమాండ్స్ గ్రూప్ అధినేత ,ఎండి గౌతమ్‌సింఘా నియా, ఎన్జీఒ అధ్యక్షుడు విద్యాసాగర్, ఎస్పీ బాలుసతీమణి సావిత్రి బాలసుబ్రమణ్యం, ముంబై సినీదర్శకుడు మధు ర్భండార్కర్, ఎంపిమాగుంట శ్రీనివాసులురెడ్డి కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శిం చుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# రోడ్లపైకి 190కొత్త 108 వాహనాలు

## గోల్డెన్ అవర్‌లోగానే ఆస్పత్రులకు తరలింపు

### వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**సచివాలయం,అక్టోబరు 14,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 190కొత్త 108 అంబులెన్స్‌లను రోడ్లపైకి తీసుకురా బోతున్నట్లు వైద్యఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. దీంతో రోడ్డు,ఇతర ప్రమాద క్షతగాత్రులను ఇప్పటికంటె మరింత వేగంగా ఆస్పత్రులకు తరలించేందుకు వీలుకలుగుతుంది. కూటమి ప్రభుత్వం టెండరు నిబంధన లల్లో పేర్కొన్న ప్రకారం సిద్ధమైన ఈ కొత్త అంబులెన్స్‌లను త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు. గత ప్రభుత్వ హాయాంలో డొక్కు,తుక్కుగా తయారై తరచూ మరమ్మత్తులకు గురవు తున్న అంబులెన్స్‌లను తొలగించి, వాటి స్తానంలో కొత్త అంబులెన్స్‌లను నడపనున్నారు. దీంతో గోల్డెన్ అవర్‌లోనే రోడ్డు,ఇతర ప్రమాద క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో వైద్యం అందుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ వింగ్స్

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాత వార్తప్రతినిధి:** విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా 23వ డివిజన్ కార్పొరేటర్ టిడిపి ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి పాల్గొన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తక్కువ జీఎస్టీ రేట్లు అమలులోకి వచ్చాయని రోజువారి ఉపయోగించే చాలా వస్తువులపై జీఎస్టీ జీరో పర్సెంట్ లేదా 5% లేదా 12% మరియు 18% కలిగి ఉన్నాయని 99%వస్తు వులు పన్ను రహితంగా ఉన్నాయని గతంలో ఉన్న స్లాబులు తగ్గించారని ఈ జీఎస్టీ రేట్లు తగ్గింపు వల్ల ప్రతి కుటుంబానికి చాలా వరకు ఆదా అవుతుందని వ్యాపారులకు అమ్మకా లు పెరుగుతాయని పేద మధ్య తర గతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ సూపర్ జీఎస్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయాధికారి రమా దేవి, డివిజన్ అధ్యక్షులు చింతా దుర్గా రావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత కార్యదర్శి కోటి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వార్త

బంగారంలోని ప్రతికణానికి విలువ ఉన్నట్లే,
జీవితంలోని ప్రతిక్షణానికి విలువ ఉంది.

-జార్జి ఇలియట్

# పశ్చిమాసియా పరవశం!

ఇప్పుడక్కడ తుపాకీ పేలుళ్లు, మిస్సైళ్ల గర్జనలు వినపడవు. కనపడేవన్నీ ఉద్విగ్న సన్నివేశాలు. ఆత్మీయ పలకరింపుల మధ్య ఇజ్రాయెలీ బందీల ఆనందబాష్పాలు, హమాస్ చెర నుంచి విడుదలైన ఇజ్రాయెలీలు కాని, ఇజ్రాయెల్ విడుదల చేసిన 1968 మంది పాలస్తీనియన్‌లు ఒక్కసారిగా ఇలాంటి మధురక్షణాలను చవి చూశారు. ఇంతకాలం బందీలుగా నాలుగు గోడల మధ్య ఇక చివరి రోజులేననుకున్న తరుణంలో ఒక్కసారిగా వారిలో కాంతిరేఖ ప్రసరించింది. నవోదయం వెలుగు చూసింది. 738 రోజులు చీకట్లో మగ్గినవారు ఇప్పుడు స్వేచ్ఛాజీవులు. పశ్చిమాసియాలో శాంతికపోతాలు ఎగురు తున్నాయడానికివే సాక్షీభూతాలు. ఈసారి యుద్ధవిరమణ తంత్రంలో శ్వేతసౌధాధినేత ట్రంప్‌దే పైచేయి. ఎవరేమనుకున్నా హమాస్, ఇజ్రాయెల్‌ల మధ్య సంధి కుదర్చడమంటే మాటలు కాదు. ఇరుపక్షాల వారు ఒకరిపై ఒకరు రగిలిపోతున్నారు. వారి మధ్య కుదిరిన శాంతి ఒప్పందాలలో భాగంగా తొలిదశలో ఇరుపక్షాలు సోమవారం బందీలను పరస్పరం విడుదల చేశాయి. సజీవంగానైనా, నిర్జీవంగానైనా సరే 'మా వాళ్లు మాక్కావాలన్న' ధోరణిలో ఇజ్రాయెల్ పట్టుపట్టడంతో తొలి విడతగా తమ ఆధీనంలో ఉన్న 20మందిని సజీవంగా గాజా మూడు ప్రాంతాల నుంచి రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించింది. పాలస్తీనా ఖైదీల విడుదల ప్రక్రియ కూడా సజావుగానే సాగింది. ఇజ్రాయెల్ ఆక్రమణలో ఉన్న వెస్ట్ బ్యాంక్‌లోని పలు జైళ్లలో బందీగా ఉన్న పాలస్తీనియన్లు తమ ఆత్మీయులను కలుసుకోగలరు. ఈ శాంతి ఒప్పందం అమలయ్యే వరకు హమాస్ చెరలో ఉన్న ఇజ్రాయెలీలు కాని, ఇటు వెస్ట్ బ్యాంక్‌లో మగ్గుతున్న పాలస్తీనియన్లు కానీ తాము సజీవంగా బయటపడతామని ఏనాడూ అనుకోలేదు. ఇక మానవతాసాయం కూడా అనుకున్నట్లుగానే ఏర్పాట్లు జరిగాయి. గాజా పునర్నిర్మాణానికి సహాయం చేస్తామని, పాలస్తీనీయులు ఉగ్రవాదాన్ని, హింసను వదిలిపెట్టాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హమాస్‌ను హెచ్చరిస్తూనే ఉగ్రవాదంపై ఇజ్రాయెల్ విజయం సాధించినట్లు ప్రకటించారు. ఇరుపక్షాల మధ్య శాంతి ఒప్పందం అమలు, సయోధ్యకు సంపూర్ణ స్థాయిలో సిద్ధం చేయడం వంటి అంశాల పర్యవేక్షణకు ట్రంప్ స్వయంగా ఈజిప్టుకు హాజరవడం విశేషించదగినది. ట్రంప్ మధ్యవర్తిత్వానికి కృతజ్ఞతగా ఈజిప్ట్ పార్ల మెంట్‌లో ఆయనకు సభ్యులంతా నిలబడి ఒక్కసారిగా చప్పట్లు కొట్టారు. అదే అత్యున్నత గౌరవం. ఇది చరిత్రలోనే లిఖించదగిన విషయం. గాజా స్ట్రిప్‌ను మరుభూమిగా మార్చిన రెండేళ్ల యుద్ధానికి ఎలాగైతేనేం తెరపడింది. అది తాత్కాలికమా? శాశ్వతమా అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. కాలమే నిర్ణయిస్తుంది. పాలస్తీనా ప్రాంతానికి చెందిన పాలస్తీనియన్లు విడుదలై ఊపిరి పీల్చుకుంటు న్నారు. తమ తమ ఇళ్లకు చేరుకునే సరికి అవి శిథిలమై, కూలిన భవనాలను, కూల్చినఇళ్లను చూసుకుని బావురు మం టున్నారు. గాజా, ఇజ్రాయెల్‌ల మధ్య తుది ఒప్పం దాలు కుదిరి అమల్లోకి వచ్చేవరకు శాంతినినెలకొల్పడానికి తాను కట్టుబడిఉంటానని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్వయంగా ప్రకటించడమే ఈ ఒప్పంద సారాంశం. నెతన్యాహు ఎంతకైనా తెగిస్తాడని ప్రతీతి. అతనే స్వీయనిర్ణయాన్ని నిర్ద్వందంగా ప్రకటించారని హమాస్ నేతలు నమ్మి ముందుకు రావడం అటుఇటూ ఇరుపక్షాలను శాంతిమార్గంలో పయనింపచేసేందుకు మార్గం సుగమమయ్యింది. ఇక ముందు గాజాను నిస్సైనికీకరణ చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ శాంతి ఒప్పందా ల నేపథ్యం కనపడుతోంది. ఎవరెంతగా పోరాడారు. ఎవరి లక్ష్యాలు ఏమిటి? ఎవరు విజేతలయ్యారనేది ట్రంప్ చెప్పినంత సులభం కాదు. ఇరువర్గాలు భారీగానే నష్టపోయాయి. జననష్టం, ఆస్తినష్టాల విషయానికొస్తే ఇజ్రాయెల్ దాడుల్లో 67,800 మందిచనిపోయారు. వారిలో సగం మందికి పైగా మహిళలు, చిన్నారులే. ఇప్పటి శాంతి ఒప్పందంతో తమసొంత ప్రాంతాల్లోనే బందీలుగా ఉన్న పాలస్తీనియన్లకు స్వేచ్ఛ వచ్చినందుకు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియాగుటెరస్ ఎంతో సంతోషం వ్యక్తంచేశారు. యుద్ధాలతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ఇకపై గాజా స్ట్రిప్ ఇజ్రాయెల్‌లు శాంతి ధామాలని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. అంతే తప్ప ఈ దేశాల మధ్య యుద్ధానికి ప్రధాన కారణమైన 'పాలస్తీనాఅంశంపై ట్రంప్ ఏమీ మాట్లాడలేదు. దీనిపై ఎలాంటిఒప్పందమూ జరుగలేదు. కాల్పుల విరమణ అన్నది ప్రధానాంశం. అయితే గాజా పునర్నిర్మాణం కోసం సుమారు రూ. 4.7 లక్షల కోట్ల అవసరమౌతుందన్న అంచనాలు వేశారు. అన్నీ ఇజ్రాయెల్ నేతృత్వంలోనే జరుగుతాయన్నది సుస్పష్టం. కాగా 'హమా స్' దళాలకు ఎలాంటి పని చెప్పకుండా గాజాలో పాలస్తీనా భద్రతా దళాల్ని ఏర్పాటు చేయమన్నారు. అంటేపాలస్తీనా సమస్యకు పరిష్కారం లభించనట్లే! ప్రత్యేక 'పాలస్తీనా' ఏర్పాటు అన్నది హమాస్ ఆకాంక్ష. శాంతి ఒప్పందాలు స్వాగతించదగినవే. ఇరుపక్షాలు శషభిషలు లేకుండా వాటి అమలు చేయడమూ మంచిదే. గాజా అంటే అతిచిన్న ప్రాంతం. ఈయుద్ధంలో పరమ కిరాతంగా ఊచకోతకోసిన చరిత్ర ఇజ్రాయెల్‌దే. ఒకనాటి ఐక్యరాజ్యసమితి తీర్మానం మేరకు 56 శాతం భూభాగం ఇజ్రాయెల్‌ది కాగా 43 శాతం భూభాగం పాలస్తీనాకివ్వాలి. కానీ నిన్న మొన్నటి యుద్ధంలో ఇజ్రాయెల్ పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించుకుంది. పాలస్తీనా ప్రజల్లో అశాంతికి మూలకారణమయ్యిం ది. ఈ వివాదాలు ముగిసి పాలస్తీనాకు స్వతంత్ర దేశంగా గుర్తించబడినప్పుడే అక్కడ పూర్తిస్థాయి శాంతి నెలకొల్పినట్లవుతుంది. దానికోసం ఎదురు చూడాల్సిందే.



ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనైనా ధైర్యాన్ని కోల్పోరాదు.

హెచ్.లాంగ్‌ఫెలో



మన జీవితం మనం చేసిన పనులను బట్టి అంచనా వేస్తారు. కానీ జీవించిన కాలాన్ని బట్టి కాదు.

షేక్ స్పియర్

## ప్రజావాక్కు



### రిజర్వేషన్ సాధనకు బీసీల కదలిక అవసరం

బీసీ సమాజం దేశంలో పెద్దసంఖ్యలో ఉన్నప్పటికీ, రాజకీయ, ఆర్థిక, విద్యారంగాల్లో ఇంకా తగిన స్థానం పొందలేకపోయింది. అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అనేది సముచిత హక్కు. ఈ హక్కును సాధించడానికి బీసీలు ఒకటిగా కదలిక చేయడం అత్యవసరం. మొదటగా బీసీ సంఘాలు, విద్యార్థిసంఘాలు, ఉద్యోగుల సంఘాలు ఐక్యతతో ముందుకు రావాలి. ఈ సమస్యపై అవగాహన సదస్సులు, చర్చాకార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలి. ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇవ్వడం, ఎమ్మెల్యేలు, ఎంపీలను కలవడం వంటి చర్యల ద్వారా రాజకీయఒత్తిడి తీసుకురావాలి. అలాగే సోషల్ మీడియా, వార్తామాధ్యమాల ద్వారా ప్రజాభిప్రాయం మేల్కొలపాలి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### దారి తప్పిన వర్షం

దారితప్పిన వర్షంతో రైతులు ఆగం ఆగం అవుతున్నారు. చేతికాడికి వచ్చిన తెల్ల బంగారం దండగ దోషాలుకు అమ్ముకోవలసిన పరిస్థితిఉంది. దీనివల్ల దళారులు లాభం పొందుతారు తప్ప రైతన్నఆగం అయితుండు. క్యూమలో నింబస్ మేఘాల ప్రభావంవల్లనే ఈ పరిస్థితి దాపురించింది. బహుశా కోతుల గురించి కూడా రైతు కమిషన్ ఆలోచించే పరిస్థితి వచ్చిందంటే పరిస్థితి చెయ్యి దాటిపోయిందని అర్థం అవుతున్నది. స్వామినాథన్ కమిటీ సిఫారసులుగాల్లో కలిసిపోయాయి. 2007లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వేసిన జయంతి గోష్ కమిటీ నివేదిక బుట్టదాఖలు అయ్యింది. ఇన్ని ఒడిదుడుకుల మధ్య కూడా రైతన్నలు కాడిని నాగలిని నమ్ముకొని రేపటి ఉదయం కోసం ఎదురు చూస్తుంటారు.

- యార కొమురయ్య, అక్కపల్లి గూడెం

### రీ పట్టాలు ఇవ్వండి

రాష్ట్రంలోని మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలనీలలో రెవిన్యూ రికార్డుల ప్రకారం కొలతలుచూసి కొనుగోలు, అమ్మకాలు జరిగిన స్థలంలో వికలాంగుల ఇడ్లస్థలాలు కబ్జాలుచేశారు. ఇటీవల కొనుగోలు చేసిన వారికి రికార్డులు చూసి ప్రభుత్వం రీ పట్టాలు ఇవ్వాలి. కాలనీ భూ సమస్యలు పరిష్కారం చేసి న్యాయం చేయాలి. రీ పట్టాలు కొనుగోలు చేసిన వారికి ఇవ్వండి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు

భారతదేశం యువశక్తికి నిలయమని మనం గర్విస్తున్న తరుణంలో, విద్యాసంస్థల్లో చోటుచేసుకుంటున్న విద్యార్థుల ఆత్మహత్యలు మనల్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. నేటి విద్యావ్యవస్థ కేవలంమార్కుల పరుగుపందెంగా మారి, విద్యార్థులను అపారమైన ఒత్తిడికి గురిచేస్తోంది. తల్లిదండ్రుల అధిక అంచనాలు, కోచింగ్ కేంద్రాల వ్యాపార ధోరణి, విద్యాసంస్థల్లో మానసిక సంక్షేమానికి ప్రాధాన్యత లేకపోవడం ఈ విషాదానికి ప్రధాన కారణాలు. ఈ నిశ్శబ్ద వేదనలను అర్థం చేసుకోవడంలో మన సమాజం విఫలమవుతోంది. ఐఐటీ వంటి ప్రఖ్యాత సంస్థల్లోనేఆత్మహత్యలు జరగడం మనవిద్యావ్యవస్థలోని లోపాలను స్పష్టంగా చూపిస్తోంది. విద్యార్థి మానసిక ఆరోగ్యం ఒక ప్రాథమిక హక్కుగా గుర్తించాల్సిన సమయం ఇది. ఈ మార్పు తక్షణమే రాకపోతే, దేశ భవిష్యత్తుకు తీరని నష్టం వాటిల్లుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### మహిళలకు ప్రత్యేక బస్సులుండాలి

తెలుగురాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం బాగానే ఉంది. అయితే తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి ఉచిత బియ్యం ఇచ్చినట్లు, బస్సుల్లో కూడా తెల్ల రేషన్ కార్డు ఉంటే ఉచిత ప్రయాణానికి అనుమతి ఇస్తే బస్సుల్లో రద్దీ తగ్గుతుంది. ఎందుకంటే ఉచిత బస్సుఅనగానే బస్సు నిండా మహిళలునిండిపోతున్నారు. పురుషులకు కేటాయించినసీట్లను కూడా వారే ఆక్రమించుకొంటున్నారు. ప్రతి బస్సులో సగంసీట్లు మహిళలకు, మిగతా సగం సీట్లు పురుషులకు కేటాయిస్తే బస్సుల్లో గొడవలుజరగకుండా ఉంటాయి. అంతేకాకుండామహిళల కోసమే కొన్ని బస్సులునడిపితే, బస్సుల్లోరద్దీ కూడా చాలావరకు తగ్గించవచ్చు. ఈ దిశగా ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలి.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

### లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడుల సంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది. యునిసెఫ్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుండగా, వాటిలో 90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది. ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

**మనవి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నకిలీ డాక్టరేట్లతో ప్రతిభకు మకిలి!

**ఈ మధ్యకాలంలో రూ. 150 ఇస్తే చాలు ఆన్లైన్లో డాక్టరేట్ ఇస్తున్నట్టు ధ్రువపత్రాలను పప్పుబెల్లాలవలే పంచేస్తున్నారు. అలా ధ్రువపత్రాలను పొందినవారు వాటిని సామాజిక మాధ్యమాలలో పెట్టుకుని తెలుగు సాహిత్యాన్ని తామే ఉద్ధరిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రముఖులు ఇటువంటి నకిలీ సంస్థలు ఇచ్చే డాక్టరేట్లు, పురస్కార సభలకు వెళ్లి వారి స్థాయిని తగ్గించుకోవద్దని రచయితలు సూచిస్తున్నారు. డాక్టరేట్లు, పురస్కారం ఇచ్చేవాడి అర్హత ఏమిటి అని ఎవరూ ప్రశ్నించడం లేదు. ఇటువంటి నకిలీ సంస్థలపై ప్రభుత్వం దృష్టిపెట్టి తీవ్రస్థాయి చర్యలు చేపట్టి, వారి ఆటలు సాగకుండా అడ్డుకట్ట వేసి ప్రతిభావంతుల ఆత్మగౌరవాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది.**



షేక్ అబ్దుల్ హాకీం జాని

ఈ మధ్య కాలంలో నకిలీ డాక్టరేట్లను ప్రదానం చేసే సంస్థలు తెలుగు రాష్ట్రాలలో కలకలం సృష్టించాయి. గౌరవప్రదమైన డాక్టరేట్లను ఒక ప్రహసనంగా మార్చారు. పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకోవడం ఫ్యాషన్గా మారిపోయింది. కొందరు సాహితీవేత్తలు, కళాకారులు ఏదో ఒక బిరుదును పేరుకుముందు తగిలించుకుని తమ ప్రతిభకు తార్కాణంలా వాటిని సమాజానికి చూపే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని కళాసంస్థలు, సామాజిక సంస్థలు అవార్డుల పేరుతో సన్మానాలు, సత్కారాలు చేయడం తెలుగురాష్ట్రాలలో సర్వసాధారణంగా మారిపోయింది. కొంతమంది వ్యక్తులు ఏకంగా గౌరవ డాక్టరేట్లు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గొప్పగొప్ప యూనివర్సిటీలు ఇచ్చే డాక్టరేట్లను ఆయా సంస్థలు ఎగతాళి చేసేలా డాక్టరేట్లు ఇవ్వడం మొదలు పెట్టారు. వీటికోసం ఆయా సంస్థలు ఒక్కొక్కరి నంచి రూ.20వేల నుంచి రూ.50 వేల వరకు కూడా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి సంస్థలు చేసే నకిలీ డాక్టరేట్ల అమ్మకాల వ్యాపారం వల్ల సామాజిక, సాంస్కృతిక, సాహితీ, కళల రంగాల్లో సేవ చేస్తూ వస్తున్న నిజమైన సంస్థలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నకిలీ డాక్టరేట్లు ఇచ్చేవారు, తీసుకునేవారు ఇరువర్గాల వారు లాజిక్‌గా మాట్లాడుతుంటారు. ఆ సంస్థ ఇస్తుంది కాబట్టి మేము తీసుకుంటున్నామని తీసుకునే వారు చెబుతుంటే, మాకు ఐఎస్‌ఓ గుర్తింపు ఉంది. కాబట్టి మేము డాక్టరేట్లను ఇచ్చే అర్హత పొందాము, డాక్టరేట్లు తీసుకునే వారు అంగీకరిస్తున్నారు కాబట్టే మేము ఇస్తున్నాము అని ఇచ్చేనమ్మ వాయినం, పుచ్చుకోమ్మ వాయినంలో ఇరువర్గాలు మాట్లాడుతున్నారు. అసలు డాక్టరేట్ ఎలా వస్తుంది అనేమూలాల్లోకి వెళితే అనేక విషయాలు బహిర్గతమౌతాయి. వైద్య విద్యను అభ్యసించిన వారికి పేరుకుముందు డాక్టర్ అని పెట్టుకోవడానికి అర్హత ఉంది. అదేవిధంగా విశ్వవిద్యాలయాలలో అనేక సంవత్సరాలపాటు పరిశోధనలు చేసినవారు పట్టా పొందితే డాక్టరేట్ వస్తుంది. పలు రంగాలలో జీవితాంతం కృషిచేసిన వారి ప్రతిభను మెచ్చి యూజీసి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు గౌరవడాక్టరేట్ ఇస్తాయి. ఈ రకమైన మూడు డాక్టరేట్లు పొందడమంటే ఆషామాషీ కాదు. అకుంఠిత దీక్షతో ఏళ్ళతరబడి కష్టపడి పనిచేస్తేనే అవి లభ్యమోతాయి. అలా డాక్టరేట్లు పొందిన వారికి సమాజంలో ఎంతో గౌరవమర్యాదలు కూడా లభిస్తాయి. ఇటువంటి గౌరవమర్యాదలను అడ్డదారిలో పొందాలని కొందరు ప్రాకులాడుతున్నారు. కేవలం కీర్తికాంక్షతో తపించే ఇటువంటి వారి వద్ద డబ్బులు తీసుకుని కొన్ని సంస్థల వారు నకిలీ గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేస్తున్నారు. కీర్తి కండూతి కలవారు ఇటువంటి నకిలీ డాక్టరేట్లు కొనుక్కుని తమ పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకుని ఈ సమాజాన్ని తామే ఉద్ధరిస్తున్నట్టు పోజులు కొడుతుంటారు. ఇటువంటి వారి బలహీనతలను తెలుసుకున్న సంస్థలు మాకు ఐఎస్‌ఓ గుర్తింపు ఉంది. మా సంస్థ డాక్టరేట్లు ఇవ్వడానికి నిజమైన అర్హతకలిగిందని నమ్మబలికి నకిలీ డాక్టరేట్లను పప్పుబెల్లాలవలే పంచేస్తున్నారు. దీనివల్ల విశ్వవిద్యాలయల్లో కష్టపడి చదివి నిజమైన డాక్టరేట్లు సాధించిన పరిశోధకులు, వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్లు, యూజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల నుండి ప్రతిభతో గౌరవ డాక్టరేట్లు పొందిన వారి ఆత్మగౌరవం దెబ్బతింటుంది. అటువంటి ప్రతిభగలవారి గౌరవం కాపాడాలంటే నకిలీ డాక్టరేట్లను అరికట్టవలసిన అవసరం ఉంది. ఇటువంటి సంస్థలు రూ.20 వేల నుండి రూ.50 వేల వరకు ఒక్కొక్కరి నుండి వసూలు చేసి పేరొందిన



గొప్పకళాక్షేత్రంలో వైభవంగా నకిలీ డాక్టరేట్ల ప్రదాన సభను నిర్వహిస్తున్నారు. తమాషా విషయమేమిటంటే ఇటువంటి దోపిడీ సంస్థలు అతిథులుగా పిలవగానే పద్మశ్రీ పురస్కార గ్రహీతలు మొదలుకుని, కేంద్రసాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీతలు, కళారత్న అవార్డు గ్రహీతులు, ప్రముఖులుగా ప్రశంసలందుకుంటున్నవారు సైతం ఎగబడి అతిథులుగా వెళుతున్నారు. అటువంటి వారంతా పురస్కార ప్రదాతలుగా ఉండటం వల్ల ఆ పురస్కారం చాలాగొప్పదనే భావన చూసే వారికి ఇంతమంది ప్రముఖుల చేతులమీదుగా ఈ నకిలీ గౌరవ డాక్టరేట్ అందుకున్న కలుగుతుంది. ఇదోరకమైన మాయ. వారు తమ పట్టణాలకు వెళ్ళి గౌరవ డాక్టరేట్ పొందినట్టు పత్రికలకు ప్రకటనలు ఇచ్చి తాము ప్రతిభావంతులమని సమాజానికి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఫోటోలలో ప్రముఖులు ఉండటంతో ఇది చాలా గౌరవప్రదమైన డాక్టరేట్ అని భ్రమపడి విలేకర్లు విపరీతంగా కవరేజ్ ఇస్తున్నారు. ఆ డాక్టరేట్ నకిలీది అని తెలిసేలోపు అందుకున్న వారు ప్రతిభావంతులుగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఇటువంటి నకిలీ డాక్టరేట్ల ప్రదాన కార్యక్రమానికి ప్రముఖులు వెళ్ళడం మానుకుంటేనే వీటిని అరికట్టడానికి అస్కారం ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. మంచి, చెడు విజ్ఞత తెలిసిన విద్యాధికులు కూడా అనాలోచితంగా ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని నకిలీ డాక్టరేట్లకు ఎక్కడలేని గుర్తింపును ఇస్తున్నారు. కాబట్టి ఇటువంటి సంస్థలు ప్రముఖులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించినప్పుడు 'ఇవి నకిలీ డాక్టరేట్లు, వీటిని ప్రదానం చేయడం తప్పు' అని నిర్వాహులను మందలించవలసిన బాధ్యత వారిపై ఉంది. ముఖ్య అతిథులుగా వెళ్ళి పేపర్లో ఫోటోలు వేయించుకుందామని భావిస్తే తమ ప్రతిష్ఠ కూడా దిగజారిపోతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. మాకు ఐఎస్‌ఓ గుర్తింపు ఉంది కాబట్టి మా సంస్థ గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయడానికి అర్హత పొందిందని కొన్ని సంస్థలవారు బుకాయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐఎస్‌ఓ అంటే ఏమిటో తెలుసుకుందాం.

### ఐఎస్‌ఓ అంటే ఏమిటి?

ఐఎస్‌ఓ అంటే (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్) ఈసంస్థ స్విట్జర్లాండ్లోని జెనీవాలో ఉన్న ఒక అంతర్జాతీయ ప్రమాణ సంస్థ. ఇది ఉత్పత్తులు, సేవలు, నాణ్యత నిర్వహణ వ్యవస్థలు ఇత్యాది వాటికి ప్రమాణాలు ఇవ్వడం మాత్రమే చేస్తుంది. ఐఎస్‌ఓ9001 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఐఎస్‌ఓ 14001 ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్. ఇలాంటి వాటి ద్వారా ఒక సంస్థ పని నాణ్యత, విధాన పద్ధతులు సరైనవా అనిమాత్రమే నిర్ధారిస్తారు. అంతే కానీ ఐఎస్‌ఓ ఎప్పుడూ విద్యా అర్హతలు ఇవ్వదు. డాక్టరేట్లు ఇవ్వవడానికి అనుమతి అంతకన్నా ఇవ్వదు. ఐఎస్‌ఓ సర్టిఫికేట్ ఉన్నప్పటికీ అది విద్యా గుర్తింపు కాదు. నిజమైన డాక్టరేట్లను యూజీసి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, డీమ్డ్‌యూనివర్సిటీలు, విదేశీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలుమాత్రమే చట్టబద్ధమైన డాక్టరేట్లు ఇవ్వగలవు. కులం బలంగా పని చేస్తున్న ఈ రోజుల్లో మతపరమైన డాక్టరేట్లు ఇచ్చేవారు ఒక అడుగు ముందుకు వేసి పద్యకవులు, వచన కవులకు కూడా డాక్టరేట్లు ఇవ్వడం ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలలోని పలురంగాలలో ప్రతిభావంతులకుడాక్ట రేట్లు ఇస్తున్నామని కొన్ని విదేశాలకు చెందిన విశ్వవిద్యాల యాలు సైతం హైదరాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతా లలో ఒకరోజు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆసక్తి ఉన్న వంద మందిని సేకరించి ఒక్కొక్కరి నుండి రూ.50 వేలువసూలు చేసి అట్టహాసంగా కార్యక్రమాన్ని జరిపిగౌరవ డాక్టరేట్లు ఇస్తున్నారు. ఈ విధంగా వారు ఒక్కరోజు నిర్వహించిన కార్యక్రమానికిగాను రూ. 50లక్షలు సంపాదించుకుంటున్నారు. ఆ విశ్వవిద్యాలయానికి గుర్తింపు ఉందో? లేదో ఎవరు చూడరు. రూ.50 వేలు చెల్లించి గౌరవ డాక్టరేట్ తెచ్చేసి సమాజంలో రాత్రికిరాత్రి పేరుప్రఖ్యాతులు సంపాదించుకోవాలనే తపన తప్ప వీరివల్ల సమాజానికి ఎటువంటి ఉపయోగం లేదని గ్రహించలేకపోతున్నారు. ఇలా నకిలీ డాక్టరేట్లు ఇచ్చే సంస్థలు తెలుగు రాష్ట్రాలలో చాలా ఉన్నాయి. ఈ మధ్యకాలంలో రూ. 150 ఇస్తే చాలు ఆన్లైన్లో డాక్టరేట్ ఇస్తున్నట్టు ధ్రువపత్రాలను పప్పుబెల్లాలవలే పంచేస్తున్నారు. అలా ధ్రువపత్రాలను పొందినవారు వాటిని సామాజిక మాధ్యమాలలో పెట్టుకుని తెలుగు సాహిత్యాన్ని తామే ఉద్ధరిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రముఖులు ఇటువంటి నకిలీ సంస్థలు ఇచ్చే డాక్టరేట్లు, పురస్కార సభలకు వెళ్ళి వారి స్థాయిని. తగ్గించుకోవద్దని రచయితలు సూచిస్తున్నారు. డాక్టరేట్లు, పురస్కారం ఇచ్చేవాడి అర్హత ఏమిటి అని ఎవరూ ప్రశ్నించడం లేదు. ఇటువంటి నకిలీ సంస్థలపై ప్రభుత్వ దృష్టిపెట్టి తీవ్రస్థాయి చర్యలు చేపట్టి, వారి ఆటలు సాగకుండా అడ్డుకట్ట వేసి ప్రతిభావంతుల ఆత్మగౌరవాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

# మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలను ఆపలేమా?

కామిడి సతీష్ రెడ్డి

ఉభయ తెలుగు రాష్ట్రాలలో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలు శృతిమించి పోతున్నాయి. గతంలో పలువురు పేదమహిళల ప్రాణాలు బలిగొన్న మైక్రోఫైనాన్స్‌లు మళ్లీ విజృంభిస్తున్నాయి. పేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా పతనం చేస్తూ వారిపాలిట శాపంగా మారిన మైక్రో ఫైనాన్స్‌లను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం నిషేధించింది. తిరిగి పుంజుకున్న మైక్రో ఫైనాన్స్‌లు ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుంటూ పడగ విప్పుతున్నాయి. తీసుకున్న రుణాన్ని ప్రతీవారం చెల్లించాల్సిన మైక్రోఫైనాన్స్‌ల ఊబిలో పేదవర్గాలు కూరుకుపోతున్నాయి. మరోసారి పాత దుర్ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు. సమభావన సంఘాలు, స్త్రీనిధి, ముద్ర తదితర రూపకాలలో ప్రభుత్వం రుణాలను అందిస్తున్నప్పటికీ పలువురు మహిళలు తక్షణ ఆర్థిక అవసరాల కోసం మైక్రో ఫైనాన్స్‌లను ఆశ్రయిస్తున్నారు. కానీ తిరిగి చెల్లింపులో ఇబ్బందులకు గురవుతూ మానసిక, ఆర్థికక్షోభకు గురవుతుండగా నెలవారీగా చెల్లించాల్సిన బ్యాంకు లింకేజీ రుణాలను చెల్లించలేకపోతున్నారు. దీంతో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలను ప్రారంభంలోనే నియంత్రించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భారత బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాల చెల్లింపులో మహిళా సంఘాలే అగ్రగామిగా ఉంటున్నాయి. ఏ ఒక్క సభ్యురాలు రుణ వాయిదాల చెల్లింపులో ఆలస్యం చేసినా మిగతా సభ్యులు బాధ్యత వహిస్తూ ఆ మహిళతో రుణ వాయిదా చెల్లింపచేయడమో లేదా తామే భరించడమో చేస్తున్నారు. దీంతో మహిళా సంఘాల రికవరి సుమారు 100 శాతంగా ఉంటోంది. దీంతో మహిళల ఆర్థిక అవసరాలు, రుణాల చెల్లింపులో నిజాయితీని ఆసరాగా చేసుకుంటూ పలు మైక్రోఫైనాన్స్‌లు విజృంభిస్తున్నాయి. ఆర్‌బీఐ అనుమతులు, నిబంధనల మేరకే మైక్రోరుణాల మంజూరు ప్రక్రియను నిర్వహిస్తున్నామంటూ మైక్రోఫైనాన్స్‌ల ఏజెంట్లు



పట్టణాలలోని బస్తీలు, గ్రామాల్లో ఇల్లిలు తిరుగుతున్నారు. 10మందితో సంఘాలు ఏర్పాటు చేయించి రుణ మంజూరు తంతును పూర్తిచేసి వారంవారం రుణ వాయిదాలను వసూలు చేస్తున్నారు. మొదటి విడతగా ఒక్కో సభ్యురాలికి రూ. 30వేల మైక్రోరుణం మంజూరు చేస్తూ క్రమేపీ రుణ పరపతిని పెంచుతున్నారు. అంతేకాక ఆస్తులపై మార్టిగేజీ లోన్‌లు కూడా ఇస్తున్నారు. దీంతో పలువురు మహిళలు సంఘాలుగా ఏర్పడిన స్తోమతకు మించి మైక్రోరుణాలను స్వీకరిస్తూ చెల్లించలేక చతకిలపడుతున్నారు. రుణవాయిదా చెల్లించే రోజున ఇంటికి తాళం పెట్టి వెళ్తున్న సందర్భాలు, ఫోన్‌లో అందుబాటులో ఉండని పరిస్థితులు పెరుగుతున్నాయి. దీంతో సంఘం మిగతా సభ్యులు, మైక్రో ఫైనాన్స్ ప్రతినిధులు సభ్యురాళ్ల ఇంటి ముందు గొడవలు చేస్తున్నారు. గతంలో రుణగ్రహీతలు అయిన సభ్యురాళ్లు మరణిస్తే రుణ చెల్లింపు జరిపే వరకు అంత్యక్రియలు నిర్వహించకుండా అడ్డుకున్న పరిస్థితులు ఉండేవి. నేడు కూడా అలాంటి దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదాలున్నాయని పలువురు అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లా డివిజన్, మండలకేంద్రాల్లో వేలాది మైక్రో ఫైనాన్స్‌లు వున్నాయని చెన్నయి రాష్ట్రం నుండే కార్య కలాపాలు నిర్వహిస్తూ ఉన్నాయి. రూ.30 వేల నుంచి రూ.2లక్షల వరకు ఇస్తున్న రుణాలను 48 వారాల్లో సమ వాయిదాలతో చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క వాయిదా చెల్లింపులో ఆలస్యం జరిగినా భారీ జరిమానాతో వసూళ్లు చేస్తున్నారు. సకాలంలో వాయిదాలు చెల్లించని రుణగ్రహీతల పరువును బజారులో నిలదీస్తున్నారు. ఈ క్రమంలో మైక్రో ఫైనాన్స్‌లను నిషేధించాలంటూ మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో పలు పేదకుటుంబాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదాలు ఉన్నాయి. అవగాహన రాహిత్యం, ఆర్థిక అవసరాల కోసం అధికవడ్డీతో రుణాలుతీసుకుంటున్న పలువురు మహిళలు వాయిదాలు చెల్లించలేక మొహం చాటేస్తున్న పరిస్థితి ఉంది. స్తోమతకు మించి రుణాలు మంజూరు జరుగుతుండడంతో తిరిగి చెల్లించలేక ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం స్పందించకుంటే త్వరలోనే గత దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదం ఉంది. ●

# రెవెన్యూ వ్యవస్థలో పర్యవేక్షణ అవసరం

తరిగోపుల నారాయణస్వామి

ప్రస్తుత కాలంలో మన సమాజంలో ఎదురవుతున్న సమస్యలలో ఒకటి రెవెన్యూ వ్యవస్థలో నెలకొన్న అవ్యవస్థలు. సాధారణ ప్రజలు తమ హక్కుల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నిస్సహాయ స్థితిలో పడుతున్నారు. ప్రభుత్వం పౌరుల సేవ కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాలు కొంతమంది బలవంతుల ఆధీనంలోకి వెళ్లినట్లు అనిపిస్తోంది. సత్యం చెప్పాలంటే, ప్రజలకు సహాయం చేయాల్సిన కొందరు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. గ్రామాల్లో భూములపై హక్కుల నిర్ధారణ, వారసత్వ హక్కులు, సర్వే వివరాలు వంటి ప్రాథమిక సేవలు సకాలంలో అందుబాటులో ఉండాలి. కానీ వాస్తవంలో ఇది చాలా అరుదుగా జరుగుతోంది. ప్రజలు దరఖాస్తులు వేసినా నెలల తరబడి సమాధానాలు రాకపోవడం సాధారణ విషయంగా మారింది. కొన్నిసార్లు ఫైళ్లను కావాలనే ఆపివేయడం కూడా జరుగుతోందన్న అనుమానం ప్రజల్లో ఉంది. గ్రామస్థాయిలో భూ సమస్యలు చిన్న చిన్న అపార్థాల వల్ల పెద్ద సమస్యలుగా మారిపోతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ వ్యవస్థలోని సిబ్బంది తగిన సమయానికి చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. దాంతో సమస్యలు పెరిగి కోర్టుల దాకా వెళ్లే పరిస్థితి ఏర్పడుతోంది. సాధారణ ప్రజలకు ఇది చాలా భారంగా మారుతోంది. రీ సర్వే పనులు చేపట్టినప్పటి నుండి చాలా చోట్ల భూముల సరిహద్దులు తప్పుగా నమోదు చేయబడటం, పాత రికార్డులతో కొత్త వివరాలు సరిపోలకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రజలు తమ పూర్వీకుల నుండి వస్తున్న భూములకు కూడా హక్కులు నిర్ధారించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. భూములపై హక్కుల నిర్ధారణలో కొంత మంది బలవంతులు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. నిజమైన హక్కుదారుల కంటే బలమైన సంబంధాలు కలిగిన వారు తమ ఆధీనంలో పత్రాలు మలుచుకుని, అసలు హక్కుదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ పరిస్థితి గ్రామీణ ప్రజల్లో న్యాయం మీద నమ్మకాన్ని తగ్గిస్తోంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కూడా పలు అవ్యవస్థలు చోటు చేసుకుంటున్నాయి. ఒక భూమి పై రెండు మూడు రకాల పత్రాలు



తయారు అవుతున్న సంఘటనలు తరచూ వినిపిస్తున్నాయి. ఇది ప్రజల్లో భయాన్ని కలిగిస్తోంది. భూమి కొనుగోలు చేసిన తర్వాత కూడా తామే నిజమైన యజమానులమా కాదా అన్న అనుమానం వారికి మిగిలిపోతోంది. దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం ఒక పెద్ద సమస్యగా ఉంది. ఒక సాధారణ సర్టిఫికెట్ పొందడానికి కూడా వారాల తరబడి తిరగాల్సిన పరిస్థితి. ఆన్లైన్ వ్యవస్థలు వచ్చినప్పటికీ వాటి ద్వారా పూర్తి పరిష్కారం లభించడం లేదు. సాంకేతిక లోపాలు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల సిబ్బంది తీరుతో ప్రజలు భయపడి సరైన సమాచారం అడగకుండానే వెళ్లిపోతున్నారు. ప్రజాసేవకులు కావాల్సిన వారు బలవంతుల పక్షాన నిలబడి ప్రజలను వెనక్కి తగ్గేలా చేస్తున్నారనే భావన పెరుగుతోంది. సమస్యలు పెరగడానికి ప్రధాన కారణం పర్యవేక్షణ లోపం. ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయకపోవడం వల్ల క్రింద స్థాయిలో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. ఫిర్యాదులు చేసినా సరైన స్పందన లేకపోవడం కూడా ప్రజలలో నిరాశను పెంచుతోంది. ఈ పరిస్థితుల్లో సాధారణ ప్రజలు న్యాయం కోసం మధ్యవర్తులు, రాజకీయ నాయకులు లేదా న్యాయవాదుల సహాయం తీసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది సమయ పరంగా, ఆర్థికపరంగా భారంగా మారుతోంది. రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు తిరిగి నమ్మకం కలిగించాలంటే కఠినమైన చర్యలు అవసరం. ఫైళ్ల ఆలస్యం, తప్పు రికార్డులు, బలవంతుల ఆధిపత్యం, సిబ్బంది నిర్లక్ష్యం వంటి అంశాలను సీరియస్‌గా పరిగణించి తక్షణ పరిష్కారం చేయాలి. ప్రజలు హక్కుల కోసం అధికారులను వేడుకోవాల్సిన పరిస్థితి కాకుండా, వారు స్వయంగా సేవలు అందేలా వ్యవస్థ మారాలి. పారదర్శకత, బాధ్యత, సమయపాలన వంటి విలువలను రెవెన్యూ వ్యవస్థలో అమలు చేయాలి. ప్రజల భూముల సమస్యలు పరిష్కారమైతే సమాజంలో శాంతి, న్యాయం నెలకొంటుంది. ఈ సమస్యలను వాయిదా వేస్తే సామాజిక అసమానతలు పెరుగుతాయి. అందుకే రెవెన్యూ వ్యవస్థలో తక్షణ సంస్కరణలు అవసరం. రెవెన్యూ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తే గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. లేకపోతే బలవంతులు మాత్రమే లాభపడే పరిస్థితి కొనసాగుతుంది. అందుకే ప్రభుత్వ యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలి. ఈ సమస్యలను ప్రతి పౌరుడు సీరియస్‌గా పరిగణించి, సమాజంలో న్యాయం నిలబెట్టే ప్రయత్నం చేయాలి. వ్యవస్థలో మార్పులు రావాలంటే ప్రజల అవగాహన కూడా అంతే ముఖ్యం. ●

# 71 మందితో బీహార్ బిజెపి తొలి జాబితా

## కేంద్ర మాజీ మంత్రి, ఇద్దరు డి.సిఎంలకు చోటు, స్పీకర్ నందకిశోర్ యాదవ్‌కు దక్కని కమలం టిక్కెట్

**పాట్నా, అక్టోబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిజెపి 71 మంది పేర్లతో తొలి జాబితా విడుదల చేసింది. ఇందులో 9 మంది మహిళలకు కమలం పార్టీ టికెట్లు ఇచ్చింది. ఈ జాబితాలో మాజీ కేంద్ర మంత్రి రాంక్రిపాల్ యాదవ్, ఇద్దరు డిప్యూటీ సిఎంలు పేర్లుండగా, స్పీకర్ నందకిశోర్ యాదవ్‌కు చోటు దక్కలేదు. డిప్యూటీ సిఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాల తారాపూర్, లఖిసరాయ్‌ల నుంచి పోటీ చేస్తుండగా, మాజీ కేంద్ర మంత్రి రాంక్రిపాల్ యాదవ్ దానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు. ఇక అసెంబ్లీ స్పీకర్ నందకిశోర్ యాదవ్ 2010 నుంచి పాట్నా సాహిబ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఈసారి ఆ స్థానం నుంచి రత్నేష్ కుశ్వాహాను బిజెపి బరిలోకి దించింది. సీనియర్ బిజెపి నేత, మాజీ మంత్రి తార్‌కిశోర్ ప్రసాద్ (కటిహార్), ఆరోగ్య మంత్రి మంగల్ పాండే (సివాన్), మరో మంత్రి నితిన్ నబిన్ (బంకిపూర్)లకు తొలి జాబితాలోనే టికెట్లు దక్కించుకున్నారు. కామన్‌వెల్త్ గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్ శ్రేయాసి సింగ్ మరోమారు జముయి నియోజకవర్గంలో తన భవితవ్యం తేల్చుకోనున్నారు. 243 బీహార్ అసెంబ్లీలో ఎన్‌డిఎ కూటమి తరఫున బిజెపి 101, జెడియు 101, ఎల్‌జెపి(ఆర్‌వి) 29, ఆర్‌ఎల్‌ఎం 6, హెచ్‌ఎఎం 6 సీట్లలో పోటీ చేస్తున్నాయి. ఈ మేరకు కూటమిలోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కుదిరిన విషయం తెలిసిందే.







### ప్రశాంత్ కిశోర్ 65 మందితో రెండో జాబితా

ప్రశాంత్ కిశోర్ తన జన్ సురాజ్ పార్టీ తరఫున 65 మంది అభ్యర్థుల పేర్లతో రెండో జాబితాను విడుదల చేశారు. ప్రతి వర్గానికి ప్రాతినిధ్యం కల్పిస్తామని చెబుతూ వస్తున్న ప్రశాంత్ కిశోర్ ఆమేరకు కుల, మత, వర్గ సమీకరణాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అత్యంత వెనుకబడిన తరగతులకు చెందిన 14 మందికి పీకే అవకాశం కల్పించారు. అలాగే మైనారిటీలకు 14 సీట్లు కేటాయించారు. మరో 10 మంది ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులను జన్ సూరజ్ పార్టీ తరఫున పోటీ చేయిస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు 116 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ప్రశాంత్ కిశోర్, ఏ స్థానం నుంచి పోటీ చేస్తున్నది ఇంకా వెల్లడించలేదు. అసలు పోటీ చేస్తాడా లేదా అన్నదానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. 1989 భాగల్పూర్ అల్లర్ల బాధితుల తరఫున ఉచితంగా వాదించిన లాయర్ అభయ్ కాంత్ ఝా, సివాన్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ షానవాజ్ ఆలం బధారియా నుంచి పోటీ చేయనున్నారు. రిటైర్డ్ పోలీస్ అధికారి నస్రుల్లా ఖాన్ నోఖా (రోహ్తాస్) నుంచి, ప్రొఫెసర్ శశికాంత్ ప్రసాద్ పుల్వారీ నుంచి బరిలోకి దిగుతున్నారు. మొదటి జాబితా(51)లోని అభ్యర్థులలో 49 మంది తొలిసారి పోటీ చేస్తున్న వారే. మలి జాబితాలోనూ వైద్యులు, న్యాయవాదులు, సివిల్ సర్వీసెస్ మాజీ అధికారులున్నారు.

### తండ్రి టికెట్లిచ్చాడు.. కొడుకు వెనక్కి తీసుకున్నాడు

బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మహాకూటమిలో కీలక భాగస్వామి ఆర్‌జెడిలో తండ్రి, కొడుకుల మధ్య టికెట్ల పంచాయతీ రచ్చకెక్కింది. సోమవారం మధ్యాహ్నం అధినేత లాలూప్రసాద్ యాదవ్ తమ పార్టీ విధేయులు కొందరికి ఫోన్ చేసి, ఇంటికి ఆహ్వానించారు. వారికి స్వయంగా బి.ఫారాలు అందజేశారు. కార్యకర్తలు, అనుచరులతో సంబరాలు చేసుకుంటూ స్వస్థలాలకు వెళ్లిపోయారు. టికెట్ల విషయం తెలిసిన లాలూ తనయుడు తేజస్వి యాదవ్ తండ్రి లాలూపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎవరెవరికి టికెట్లు తీసుకున్నారో వారందరికీ రాత్రి ఫోన్ చేసి, ఆయా బి.ఫారాలు వెనక్కి తీసుకున్నాడు. మహాఘట్ బంధన్‌కు సంబంధించి సీట్ల సర్దుబాటు ఇంకా కొలిక్కి రాలేదు. అప్పుడే టికెట్ల కేటాయింపు మంచిది కాదని, అందుకే తేజస్వి యాదవ్ ఆ నిర్ణయం తీసుకున్నారని ఆర్‌జెడి పార్టీ వర్గాలు తెలిపాయి. తండ్రి టికెట్లు ఇస్తే, కొడుకు వెనక్కి తీసేసుకున్నాడంటూ బీహార్ రాజకీయ వర్గాలలో చర్చనీయాంశమైంది.

**మహాకూటమికి కుదిరిన సీట్ల సర్దుబాటు?**

ఆర్‌జెడి- కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ కూటమిలో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చినట్లు సమాచారం. ఆర్‌జెడి 135, కాంగ్రెస్ 61 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. మిగిలిన సీట్లలో కూటమిలోని పార్టీలకు కేటాయించాలని సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు ఆర్‌జెడి పార్టీ వర్గాలు తెలిపాయి. మరోవైపు సిపిఐ(ఎంఎల్) 18 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది.

# పాక్ పిఎం ప్రశంసలతో ట్రంప్ ఉక్కిరిబిక్కిరి



**ఇస్లామాబాద్, అక్టోబరు 14:** ఇజ్రాయెల్-హమాస్‌ల యుద్ధం ముగింపునకు సంబంధించి ఈజిప్టులోని షర్మ్-షేక్‌లో శాంతి ఒప్పందంపై దేశాధినేతలు సంతకాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. ఆయనంత గొప్ప అధ్యక్షుడు లేడన్నట్లు వ్యాఖ్యలు చేశారు. షరీఫ్ మాటలకు ట్రంప్ ఉక్కిరిబిక్కిరి అయిపోయారు. చివరకు తాను మాట్లాడాల్సింది ఏమి లేదంటూ చేతులెత్తేసి ఇంటికి వెళ్లిపోదామంటూ షరీఫ్‌తో చమత్కరించారు. షెహబాజ్ మాట్లాడుతూ 'ఈ రోజు చరిత్రలో గొప్ప రోజులలో ఒకటి. ఎందుకంటే అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అవిశ్రాంత ప్రయత్నాల తర్వాత గాజాలో శాంతి సాధన అయ్యింది. ఆయన నిజంగా శాంతిని కోరుకునేవాడు. ట్రంప్ ఈ ప్రపంచాన్ని శాంతి, శ్రేయస్సుతో జీవించేలా చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారు' అని కొనియాడారు. ఈ సందర్భంగా భారత్-పాక్ మధ్య జరిగిన ఘర్షణను కూడా ట్రంపే ఆపారంటూ క్రెడిట్ ఇచ్చేశారు. 'భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపడంతోపాటు కాల్పుల విరమణ సాధించడానికి ట్రంప్ అసాధారణ ప్రయత్నాలు చేశారు. భారత్-పాక్ రెండూ అణ్వస్త్ర శక్తులు. ఆ నాలుగు రోజుల్లో ట్రంప్, ఆయన అద్భుతమైన బృందంతో జోక్యం చేసుకోకపోతే.. ఆ ఘర్షణలు పశ్చిమాసియాకు విస్తరించి ఉండేవి. ఏం జరిగిందో చెప్పేందుకు కూడా ఎవరూ మిగిలేవారు కాదు. ఇందుకుగాను నోబెల్ శాంతి బహుమతికి పాక్ ఆయన్ను నామినేట్ చేసింది. ఇది అందుకునేందుకు ఆయన అర్హుడు. ఇప్పటివరకు ఏడు యుద్ధాలు ఆపారు. ఇది ఎనిమిదవది' అంటూ షరీఫ్ తన ప్రసంగాన్ని ముగించారు. షరీఫ్ ప్రసంగం నేపథ్యంలో అక్కడే ఉన్న ఇటలీ ప్రధాని జార్జియా మెలోని నోటిమీద చేయి వేసుకొని చూస్తూ ఉండిపోయారు. షరీఫ్ ప్రసంగం తర్వాత ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. షరీఫ్ ప్రసంశలతో ఉబ్బితబ్బిబ్బయిన ట్రంప్ ఇది తాను ఊహించలేదన్నారు. ఇంకా తాను మాట్లాడేందుకు ఏమీ లేదంటూ ఇంటికి వెళ్దాం అంటూ చమత్కరించారు. దీంతో ఆ ప్రాంగణం మొత్తం నవ్వులు విరిశాయి.

### షరీఫ్ సమక్షంలోనే ట్రంప్ భారత్‌పై పొగడ్తలు

#### ఆ దేశంతో గొడవ పడకండి అంటూ పాక్ ప్రధానికి హితవు

**కైరో, అక్టోబరు 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై పొగడ్తలు కురిపించారు. ఇండియా చాలా గొప్ప దేశమని, తన స్నేహితుడు అక్కడ ఉన్నత పదవిలో ఉన్నాడని వ్యాఖ్యానించారు. ఈజిప్ట్‌లో జరిగిన పీస్‌సమ్మిట్‌లో ట్రంప్ ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సమిట్‌కు ప్రపంచ దేశాల అధ్యక్షులు, ప్రధానులు, ప్రతినిధులు హాజరయ్యారు. ట్రంప్ వెనకే పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ఉన్నారు. ట్రంప్ తన ప్రసంగంలో భాగంగా భారత్‌ను పొగడడంతో పాటు ఇండియా, పాక్ సామరస్యంగా కలిసి ఉంటాయని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా తన వెనకే ఉన్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ఇదే విషయమై అక్కడికక్కడే ప్రశ్నించారు. భారత్‌తో గొడవ పడకుండా కలిసి ఉంటారు కదా?అని అడగగా షెహబాజ్ షరీఫ్‌కు ఏం చెప్పాలో అర్థంకాక అలాగే అన్నట్లు నవ్వుతూ తలూపడం కనిపించింది.



### మీరు చాలా అందంగా ఉన్నారు..

#### ఇటలీ ప్రధానిపై అమెరికా అధ్యక్షుడు ప్రశంసలు

**కైరో, అక్టోబరు 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో మరో సారి వార్తల్లో నిలిచారు. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీని ఉద్దేశించి ఆయన చేసిన కొన్ని సరదా వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఓ అంతర్జాతీయ కార్యక్రమంలో ఇతర దేశాధినేతల సమక్షంలో మెలోనీ అందాన్ని ఆయన బహిరంగంగా ప్రశంసించారు. ఈజిప్టులో జరిగిన ఓ శాంతి ఒప్పందంపై సంతకాల కార్యక్రమానికి ట్రంప్, మెలోనీ సహా పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, నిజానికి ఇలాంటి మాటలు చెప్పడానికి నాకు అనుమతి లేదు. బహుశా ఇలామాట్లాడితే నారాజకీయ జీవితం కూడా ముగిసిపోవచ్చు. అయినా సరే నేను ఆ అవకాశాన్ని తీసుకుంటున్నానని అన్నారు. అనంతరం మెలోనీ వైపు చూస్తూ, మిమ్మల్ని అందంగా ఉన్నారని పిలవడంలో మీకు ఎలాంటిఅభ్యంతరంలేదు కదా? ఎందుకంటే మీరునిజంగానే అలా ఉన్నారని పేర్కొన్నారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఆహ్లాదకరంగా మారింది. ప్రధాని మెలోనీతో పాటు అక్కడ ఉన్న ఇతర నేతలందరూ నవ్వులు చిందించారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ జార్జియా మెలోనీ ఒక అద్భుతమైన నాయకురాలని కొనియాడారు. శాంతి ఒప్పందం కోసం ఆమె ఇక్కడికి వచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించినవీడియోలు ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

# అమెరికా అధ్యక్షుడికి మాజీల ప్రశంసలు

## గాజా శాంతి ఒప్పందంపై ప్రపంచనేతల హర్షం



**కైరో, అక్టోబరు 14:** అమెరికా రాజకీయాల్లో అరుదుగా కనిపించే దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆయన రాజకీయ ప్రత్యర్థులు, మాజీ అధ్యక్షులు జో బైడెన్, బిల్ క్లింటన్ ప్రశంసల వర్షం కురిపించారు. ఇజ్రాయెల్‌హమాస్ మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరదించుతూ, ట్రంప్ చొరవతో కుదిరిన శాంతి ఒప్పందమే ఈ అనూహ్య పరిణామానికి కారణమైంది. ఈ ఒప్పందంలో భాగంగా, రెండేళ్లుగా హమాస్ చెరలో ఉన్న 20 మంది ఇజ్రాయెలీ బందీలు సురక్షితంగా తమ స్వదేశానికి చేరుకున్నారు. ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలో భాగంగా ఈ కీలక ముందడుగు పడింది. ఈ ఒప్పందంపై మాజీ అధ్యక్షుడు జో బైడెన్ హర్షం వ్యక్తం చేశారు. గాజా ఒప్పందాన్ని ఆయన స్వాగతించారు. ఇలాంటి ఒప్పందం కుదిరేలా చూడటం సులభమైన విషయం కాదు. బందీల విడుదల చాలా సంతోషాన్నిచ్చిందని ఆయన అన్నారు. అమెరికా, ప్రపంచ దేశాల మద్దతుతో మధ్యప్రాచ్యం శాంతి బాట పడుతోందని బైడెన్ వ్యాఖ్యానించారు. మరో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ కూడా ట్రంప్ దౌత్యాన్ని కొనియాడారు. హమాస్ దాడితో మొదలైన ఘర్షణలో జరిగిన మానవ నష్టం తీవ్రంగా బాధించింది. ఇప్పుడు కాల్పుల విరమణ జరగడం, 20 మంది బందీలు విడుదల కావడం, గాజాకు మానవతా సాయం అందడం గొప్ప విషయం. ఈ ఘనత అధ్యక్షుడు ట్రంప్, ఆయన బృందం, ఖతార్ వంటి దేశాలకు దక్కుతుందని క్లింటన్ ప్రశంసించారు. రాజకీయ ప్రత్యర్థుల నుంచి వస్తున్న ఈ పొగడ్తలపై అధ్యక్షుడు ట్రంప్ స్పందిస్తూ, ఇదంతా చాలా బాగుంది. వారు వాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. కాగా, ఈజిప్టులోని షర్మ్ ఎల్‌షేక్‌లో ఈ చారిత్రక శాంతి ఒప్పందంపై అధికారికంగా సంతకాలు జరిగాయి. పలు దేశాల అగ్రనేతల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలి సంతకం చేయగా, ఆ తర్వాత ఈజిప్టు, ఖతార్, తుర్కియే అధినేతలు సంతకాలు చేశారు.

# పింఛన్ విత్‌డ్రాలలో భారీ మార్పులకు ఇపిఎఫ్ఒ నిర్ణయం

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఏడుకోట్లకు పైగా పీఎఫ్ చందాదారుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పాక్షిక విత్‌డ్రాలకు సంబంధించిన నిబంధనలు సరళీకరిస్తూ ఈపీఎఫ్‌వో బోర్డు నిర్ణయం తీసుకుంది. చందాదారులు తమ ఈపీఎఫ్ ఖాతా నిల్వలో వంద శాతం వరకు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాండవీయ నేతృత్వంలో జరిగిన ఈపీఎఫ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) సమావేశంలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నట్టు కార్మిక మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించింది. ఈపీఎఫ్ సభ్యుల సౌకర్యార్థం ఈపీఎఫ్ స్కీమ్‌లోని పాక్షిక విత్‌డ్రా నిబంధనలను సులభతరం చేయాలని సీబీటీ నిర్ణయించింది. తాజా నిర్ణయంమేరకు చందాదారులు ఉద్యోగి, యజమాని వాటాతో సహా ప్రావిడెంట్ ఫండ్‌లోని అర్హమైన బ్యాలెన్స్‌లో వంద శాతం వరకు విత్‌డ్రాచేసుకునే అవకాశం ఉంటుంది. ఈమేరకు 13 క్లిష్టమైన నిబంధనలను ఒక నిబంధనగా క్రమబద్ధీకరించింది. దీనిని మూడు రకాలుగా వర్గీకరించింది. అవి ముఖ్యమైన అవసరాలు (అనారోగ్యం, విద్య, వివాహం), గృహ అవసరాలు, ప్రత్యేక పరిస్థితులు. మరోవైపు ఉపసంహారణ పరిమితులను కూడా సరళీకరించారు. విద్య కోసం విత్‌డ్రాలు పదిసార్ల వరకు, వివాహం కోసం ఐదుసార్ల వరకు అనుమతించారు. ఇక అన్ని పాక్షిక విత్‌డ్రాలకు సంబంధించిన కనీస సర్వీసును 12 నెలలకు తగ్గించారు. ఇంతకు ముందు ప్రత్యేక పరిస్థితుల కింద చందాదారు పాక్షిక ఉపసంహారణకు సంబంధించి ప్రకృతి విపత్తు, సంస్థల లాకౌట్లు/మూసివేతలు, నిరుద్యోగం, మహమ్మారుల విజృంభణ వంటి కారణాలను స్పష్టం చేయాల్సిన అవసరం ఉండేది. ఇప్పుడు చందాదారు ఏ కారణాన్ని పేర్కొనకుండానే దరఖాస్తు చేసుకో వచ్చు. పీఎఫ్ ఖాతాలో జమ చేసే మొత్తంలో 25 శాతాన్ని కనీస నిల్వగా ఉంచాలన్న నిబంధన తీసుకువచ్చారు. దీంతో ఈపీఎఫ్‌వో అందించే అధిక వడ్డీ రేటు (ప్రస్తుతం 8.25 శాతం వడ్డీ) ప్రయోజనాన్ని సభ్యులు పొందడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇది పదవీ విరమణ సమయానికి నిధిని కూడబెట్టుకోవడానికి దోహదపడనుంది. ఈపీఎఫ్ ముందస్తు ఫైనల్ సెటిల్‌మెంట్‌ను పొందే వ్యవధిని ప్రస్తుత 2 నెలల నుంచి 12 నెలలకు మార్చారు. అలాగే తుది పెన్షన్ ఉపసంహారణ వ్యవధిని 2 నెలల నుంచి 36 నెలలకు మార్చారు. కాగా ఈపీఎఫ్ 95 పెన్షనర్ల ఇంటి వద్దనే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డీఎల్‌సీ) సర్వీసులు అందించడానికి గాను ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు (ఐపీపీబీ)తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకోవడానికి బోర్డు ఆమోదం తెలిపింది. కాగా. వచ్చే నెల 1నుంచి పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు (డీఎల్‌సీ) ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఈ కార్యక్రమం 30 వరకు అమలు కానుంది.







# సముద్రంలోనూ యుఎస్-చైనా ట్రేడ్ వార్

## నౌకలపై సైతం ప్రత్యేక ఫీజులు

**బీజింగ్, అక్టోబరు 14:** అమెరికా-చైనా మధ్య ఇటీవల వాణిజ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గు మన్న సంగతి తెలిసిందే. బీజింగ్‌పై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనతో ఇరు దేశాల మధ్య మళ్లీ వాణిజ్య యుద్ధం రాజుకుంది. తాజాగా ఇరు దేశాలు నౌకలపై పరస్పర ప్రత్యేక ఫీజులు ప్రకటించాయి. అమెరికా యాజమాన్యం నిర్వహణలో ఉన్న నౌకలు, యుఎస్ నిర్వహించే లేదా ఆ దేశ జెండాలతో వచ్చే ఓడలపై ప్రత్యేక ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు చైనా మంగళవారం ప్రకటించింది. అయితే, చైనా నిర్మించిన నౌకలకు ఈ ఫీజుల నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. అటు అమెరికా కూడా మంగళవారం నుంచి ఈ ఫీజులు వసూలు ప్రారంభించింది.

**చివరి వరకూ పోరాడతాం: చైనా:** మరోవైపు, అమెరికా అదనపు సుంకాలపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పందించింది. 'వాణిజ్య యుద్ధం, టారిఫ్‌ల అంశంపై మా వైఖరి స్థిరంగా ఉంది. మీరు (అమెరికాను ఉద్దేశిస్తూ) యుద్ధం కోరుకుంటే మే చివరి వరకూ పోరాడతాం. అదే చర్చలు కావాలనుకుంటే మా తలుపులు తెరిచే ఉన్నాయి' అని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు.

ప్రపంచంలో ఎక్కడా దొరకని అరుదైన ఖనిజాల ఎగుమతిపై ఇటీవల చైనా నియంత్రణలు విధించింది. ఇకపై విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఇది ట్రంప్‌నకు కోపం తెప్పించింది. దీంతో బీజింగ్‌పై 100 శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. అవి నవంబరు 1వ తేదీ నుంచి గానీ, అంతకు ముందు నుంచి గానీ అమలులోకి వస్తాయని తెలిపారు. దీంతోపాటు చైనాకు అమెరికా సంస్థలు ఎగుమతి చేసే కీలక సాఫ్ట్‌వేర్‌ల పైనా నియంత్రణలు విధిస్తామని వెల్లడించారు.

# అఫ్ఘాన్‌తో సంబంధాలు నిలిపేశాం..

## పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



**ఇస్లామాబాద్, అక్టోబరు 14:** అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాల మధ్య ఘర్షణలు తీవ్రతరమయ్యాయి. ఈ క్రమంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అఫ్ఘాన్‌తో ఉన్న అన్ని సంబంధాలను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు సంబంధించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం ప్రతిష్టంభన నెలకొంది. శత్రుత్వాలు లేవని మీరు చెప్పొచ్చు. కానీ ప్రస్తుత పరిస్థితులు దానికి ప్రతికూలంగా ఉన్నాయి. నేటికి దానితో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధాలు లేవు' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో రెండు దేశాల మధ్య ఉన్న శత్రుత్వం తిరిగి ప్రారంభమవుతుందన్నారు. ఈ సందర్భంగా చర్చలకు అవకాశం ఉంటుందా అనే ప్రశ్నకు.. బెదరింపులతో కూడి చర్చలు సరికావన్నారు. బెదరింపులపై చర్యల తర్వాత చర్చలకు అంగీకరిస్తామన్నారు. ఈ సందర్భంగా పాక్ సైనిక ప్రతిస్పందనకు ఆసిఫ్ మద్దతిచ్చారు. దాడికి ప్రతిదాడి సహజమన్నారు. పౌరులను, వారు ఉన్న ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోలేదన్నారు. కేవలం వారి రహస్య స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. అఫ్ఘాన్ పలు ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పిస్తోందని ఆరోపించారు. అక్కడ అంతర్జాతీయ ఉగ్రవాదం ఉందని ప్రపంచానికి తెలుసన్నారు. తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ (టిటిపి) చీఫ్ నూర్ వలీ మెహస్సూద్ గురించి అడగ్గా తాము లక్ష్యంగా చేసుకున్న వ్యక్తి వారి భూభాగంలోనే ఉన్నారని ఆసిఫ్ బదులిచ్చారు. ఈ సందర్భంగా దౌత్య ప్రయత్నాలలో నిజాయితీ అవసరమన్నారు. పొరుగు దేశాలు మాతో సంతోషంగానే ఉన్నాయి. తాజా ఉద్రిక్తతలపై అఫ్ఘానిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ మాట్లాడారు. పాక్ తప్ప, పొరుగు దేశాలన్నీ తమతో సంతోషం గానే ఉన్నాయన్నారు. తమకు ఎవరితోనూ గొడ వలు అక్కర్లేదన్నారు. అఫ్ఘాన్‌లో శాంతి ఉందన్నారు.

# సంక్షిప్తంగా..

## మలేసియాలో చిన్నారులను కబళిస్తున్న వింతవైరస్..



**కౌలాలంపూర్, అక్టోబరు 14:** మలేషియాలో వేల మంది చిన్నారులు ఫ్లూ తరహా వ్యాధి బారినపడటం కలకలానికి దారి తీసింది. కొవిడ్ సంక్షోభం తొలి రోజులను గుర్తుకు తెస్తున్న ఈ పరిణామంతో అప్రమత్తమైన ప్రభుత్వం వెంటనే పలు స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. అయితే, ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునేందుకు తగిన అనుభవం వైద్య సిబ్బందికి ఉందని అక్కడి వైద్య శాఖ డైరెక్టర్ జనరల్ మహమ్మద్ ఆజమ్ అహ్మద్ తెలిపారు. ఇన్‌ఫెక్షన్ల వ్యాప్తి నిరోధానికి సంబంధించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా ఫాలో కావాలని స్కూల్ యాజమాన్యాలకు సూచించారు. ఎన్ని స్కూళ్లకు సెలవులు ప్రకటించారనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు . దేశ వైద్య శాఖ సమాచారం ప్రకారం, పలు ప్రాంతాల్లో చిన్నారులు ఫ్లూ తరహా ఇన్‌ఫెక్షన్ల బారిన పడ్డారు. 97 ప్రాంతాల్లో కేసుల సంఖ్య అధికంగా ఉంది. అంతకుముందుకు 14 ప్రాంతాల్లో కేసుల సంఖ్య ఎక్కువగా ఉండగా కేవలం వారం రోజుల్లో ఇన్‌ఫెక్షన్ క్లస్టర్ల సంఖ్య 97కు చేరుకుంది.


## మిలిటెంట్ల చొరబాట్లను భగ్నంచేసిన ఆర్మీ

**శ్రీనగర్, అక్టోబరు 14:** జమ్మూకశ్మీర్‌లో నియంత్రణ రేఖ వెంబడి సోమవారం మరోసారి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. కుప్వారా జిల్లాలోని మచిల్, దుద్నియాల్ సెక్టర్‌లో చొరబాటు యత్నాలను భద్రతా దళాలు భగ్నం చేశాయి. ఇద్దరు ఉగ్రవాదులను మట్టుపెట్టాయి .మచ్చిల్ సెక్టర్‌లో నియంత్రణ రేఖకు సమీపంలో సోమవారంరాత్రి భద్రతా దళాలు ఉగ్రవాదుల కదలికల్ని గుర్తించాయి. ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ జరగ్గా భారత సైన్యం జరిపిన కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఇక దుద్నియాల్ సెక్టర్‌లో పేలుళ్లు సంభవించడం ఆందోళనకు దారి తీసింది.దీంతో, భద్రతాదళాలు ఆ ప్రాంతమంతా జల్లెడ పట్టాయి. సరిహద్దు వెంబడి మళ్లీ చొరబాట్లకు ప్రయ త్నాలు మొదలయ్యాయన్న ఆందోళన వ్యక్తమవు తోంది. ఇప్పటికే భద్రతా దళాలు అనుమా నాస్పద ప్రాంతాల్లో ఉగ్రవాద ఏరివేత చర్యలు ప్రారంభించాయి. ఉగ్రవాదులకు సహకరిస్తున్న హ్యాండర్లు, సానుభూతిపరుల నెట్‌వర్క్‌ను ధ్వంసం చేసే పనిలో ఉన్నాయి.

## మరోదాడికి సిద్ధం అవుతున్న పాక్: మనోజ్‌కుమార్

**న్యూఢిల్లీ,అక్టోబరు 14:** పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నించే అవకాశం ఉందని వెస్టర్న్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ హెచ్చరించారు. జమ్ము కశ్మీర్‌లో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ తరహాలో పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నిస్తే భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టిగా బదులిచ్చినప్పటికీ పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదని విమర్శించారు. పాకిస్థాన్ ప్రతి కదలికపై దృష్టి సారించామని మనోజ్‌కుమార్ వెల్లడించారు. ఈసారి అలాంటి దుశ్చర్యకు పాల్పడితే మనం ఇచ్చే సమాధానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. పాకిస్థాన్ దుందుడుకు చర్యలకు పాల్పడితే ఈసారి గట్టి గుణపాఠం చెబుతామని భారత సైన్యం గత నెలలోనే స్పష్టం చేసింది. ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌కు సమీపంలో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్‌లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన విషయం తెలిసిందే.

## ఫ్లాట్‌కొనాలని వెళ్లి 31వ అంతస్తు పైనుంచి పడి మృతి



**లక్నో, అక్టోబరు 14:** ఒక వ్యక్తి ఫ్లాట్ కొనుగోలు చేయాలని భావించి స్నేహితుడితో కలిసి అపార్ట్‌మెంట్ బిల్డింగ్ వద్దకు వెళ్లిన ఒక వ్యక్తి లోపల భవనం చూద్దామని 31వ అంతస్తు వరకూ వెళ్లి ఆపైనుంచి పడి చనిపోయిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. ప్రాపర్టీ డీలర్‌ను కలిసి మాట్లాడిన వెనువెంటనే ఆ బిల్డింగ్ 31వ అంతస్తు నుంచి కిందపడి అతడు మరణించాడు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. 27 ఏళ్ల సత్యం త్రిపాఠి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఇందిరపురంలో నిర్మించిన సాయా గోల్డ్ అవెన్యూ సొసైటీలోని ఒక ఎత్తైన అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొనుగోలు చేయాలని అతడు భావించాడు. ఆదివారం రాత్రి 8 గంటలకు సత్యం త్రిపాఠి తన స్నేహితుడు కార్తీక్ సింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారితో కలిసి ఫ్లాట్ చూడటానికి ఆ అపార్ట్‌మెంట్ బిల్డింగ్ వద్దకు వెళ్లాడు. ఆ ముగ్గురు సుమారు 50 నిమిషాలు అక్కడ ఉండి మాట్లాడుకున్నారు. ఇంతలో సత్యం త్రిపాఠి ఉన్నట్టుండి బిల్డింగ్ 31వ అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడ్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# గూగుల్ తో ఒప్పందంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం.

- రాష్ట్ర ఐటీ అభివృద్ధిలో గూగుల్ పెట్టుబడి ఒక గేమ్ చేంజర్.
- మొన్న క్వాంటం వ్యాలీ, నేడు గూగుల్ ఏఐ డేటా సెంటర్.
- సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ కష్టం ఫలిస్తోంది.

**ఏలూరు, అక్టోబర్ 14: ప్రభాతవార్త** ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ సంస్థ విశాఖపట్నంలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ను ఏర్పాటు చేయడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ఒక గేమ్ చేంజర్ గా మారనుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ సంస్థ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపైహొహర్షం వ్యక్తం చేస్తూ ఏలూరు ఎంపీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఒప్పందంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమ రూపు రేఖలు మారనున్నాయని ,ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఐటీ సంస్థలను, పరిశ్రమలను తీసుకువచ్చి హైదరాబాద్ ను చంద్రబాబు నాయుడు ఏ విధంగా అభివృద్ధి చేశారో గతంలో చూశామని, ఇప్పుడుహొచంద్రబాబు నాయుడుగారుతోపాటు నారా లోకేష్ గారు ప్రత్యేక దృష్టికి సారించడంతోహొ అనేక సంస్థలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయన్నారు. వీరిద్దరి చొరవతో గత 16 నెలల్లోనేహొ రాష్ట్రానికి 11 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రావడం జరిగిందని, ఇప్పుడు గూగుల్ డేటా కంపెనీలో రాకతో ఆంధ్రప్రదేశ్ యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ, నైపుణ్య అవకాశాలు లభించబోతున్నాయన్నారు. పరిశ్రమలు తీసుకురావడంతోపాటు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి వారు ప్రపంచ స్థాయి అవకాశాలను అందుకునే విధంగా కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోందని, అంతేగాకుండా పాఠశాల స్థాయి నుంచి ఏఐ పాఠ్యాంశాలను స్కూల్ సిలబస్ లో చేర్చుతున్నామని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సంస్థ రానున్న ఐదు ఏళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ పెట్టుబడి విశాఖలో పెట్టనుందన్నారు. భారతదేశంలో ఈ కంపెనీకి ఇప్పటివరకు పెట్టిన అన్నిటికంటే ఇదే అతిపెద్ద పెట్టుబడి కాబోతోంది,

# చాట్రాయి ప్రాంతంలో వరి కోతలు ప్రారంభం

- తుఫాన్ ప్రభావంతో ఆందోళనలో అన్నదాత
- ఇదే అదునుతో మోసగిస్తున్న వ్యాపారులు
- పచ్చిధాన్యం గత ఏడాది రు.1470 ఈ ఏడాది రు.1320

ప్రభాతవార్త చాట్రాయి : చాట్రాయి మండలంలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఒకపక్క తుఫాను ప్రభావం చూపిస్తున్నప్పటికీ రైతులు కోతలు కోయక తప్పడం లేదు. దీనిని అదునుగా తీసుకుని దళారీ వ్యాపారులు ధర తగ్గించి రైతులను మోసగిస్తున్నారు. గత ఏడాది 75 కేజీల పచ్చి వరి ధాన్యం రు. 1470లకు కొనుగోలు చేయుగా ఈ ఏడాది వర్షం భయంతో రైతులు అమ్ముకునేందుకు తొందరపడుతుండడంతో ధర తగ్గించి రు.1320 లకే కొనుగోలు చేస్తుండగా రైతులు తప్పేది లేక అయిన కాటికి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షం వస్తే కోసిను ధాన్యం తడిసి పాడవుతాయని దళారులు అడిగిన రేటుకి అమ్మకాలు చేస్తున్నారు. వరి వంగడాలలో 1010 నరకం ఇతర వంగడాల కన్నా 20 రోజులు ముందుగా కోతకు రాగా రైతులు ఆ వంగడాన్ని కోసి అమ్మకాలు జరుపుతున్నారు. ప్రభుత్వం రైతు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ పండిన ధాన్యాన్ని నిల్వ ఉంచుకునే అవకాశం లేకపోవడంతో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తుఫాన్ ప్రభావం మరో రెండు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ సామాజిక మాధ్యమాలలో చెప్పుండటంతో రైతులు సొమ్ము చేసుకునేందుకు అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు నిత్యం వర్షాలు పడటం వల్ల వరి కోతకు ట్రాక్ యంత్రమునే వినియోగించాల్సి ఉండగా రైతుకు మరింత భారంగా తయారయింది. చాట్రాయి మండలంలో 11,000 ఎకరాల వరకు వరి సాగు ఉండగా 30శాతం రైతులు1010 నే ఎంచుకున్నారు. ఇప్పటికే మండలంలో పలు గ్రామాలలో 2000 ఎకరాల వరకు వరి కోతలు పూర్తయినట్లు సమాచారం.



# కృష్ణశాస్త్రి సాహిత్యం తెలుగు భాషకు ఔన్నత్యం

## - ప్రముఖ వక్త పొన్నపల్లి శ్రీరామారావు



ప్రభాతవార్త నరసాపురం : తెలుగు కవుల్లో దేవులపల్లి కృష్ణశాస్త్రి పద్యంలో వచనంలో గేయంలో అందించిన గొప్ప సాహిత్యం తరతరాల తెలుగుకు ఎంతో వన్నెతెచ్చిందని ప్రముఖ కవి వక్త విశ్రాంత ప్రిన్సిపాల్ పొన్నపల్లి శ్రీరామారావు అన్నారు. అల్లూరి సాహితీ కేంద్రంలో మంగళవారం సాయంత్రం జరిగిన సాహిత్య సభలో ఆయన కృష్ణశాస్త్రి సాహితీ వైభవం పై మాట్లాడారు. తెలుగు కవుల్లో కృష్ణశాస్త్రి పెద్దన్న స్థాయి కలిగిన కవి అన్నారు. ప్రకృతి అందాలను భాషకు పొందుపరిచి మధురమైన పాటలను అందించిన గొప్ప వ్యక్తి కృష్ణశాస్త్రి అన్నారు. ప్రపంచంలో ఎన్నదగిన వ్యక్తుల్లో కృష్ణ శాస్త్రి గొప్ప ప్రసంగీకులని ఆంధ్ర కవులను బాగా చదివిన ఆంధ్ర కవిసేకరుడన్నారు. భావ కవిగా సాహిత్యంలో కన్నీరు కురిపించే కవిగా పేరు పొందారున్నారు. జయ జయ జయ ప్రియ భారతి వంటి గొప్ప దేశభక్తి గేయాన్ని అందించిన కవి కృష్ణశాస్త్రి అన్నారు. విశ్వనాథ శ్రీశ్రీ వంటి మహాకవుల మెప్పును పొందిన గొప్ప కవి ఆయన అన్నారు. ఆయన కృష్ణపక్షమ్ ప్రపంచంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిందని చాటి చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన భారతి పుత్ర కడిమెళ్ల వర ప్రసాద శతావధాని మాట్లాడుతూ కృష్ణ శాస్త్రి రచనల్లోని సహజత్వమే ఆయనకు గొప్ప పేరు రావడానికి కారణం అన్నారు. వందలాది సినిమాలకు ఆయన పాటలు జీవం పోసాయన్నారు. ప్రముఖ వక్త చక్రావధానుల రెడ్డప్ప దవేజి కృష్ణశాస్త్రి సినీ పాటలను ఆయా సందర్భాలను సభకు పరిచయం చేశారు. మహాకవి శ్రీశ్రీ కృష్ణశాస్త్రిని షెల్లి తో పోల్చడం కృష్ణశాస్త్రి సాహిత్యానికి గీటు రాయన్నారు.కవిగా పేరు పొందారని పొన్నాల సుబ్రహ్మణ్యం అన్నారు. నాగశ్రీ రంగినేడి సుబ్బారావులు ఈ సందర్భంగా కృష్ణశాస్త్రి పాటలను పాడారు. నిర్వాహకులు బాబు శ్రీ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామారావును సత్కరించారు.



# ఘనంగా ప్రారంభమైన సూపర్ జిఎస్టి బెనిఫిట్ బజార్



**భీమవరం అక్టోబర్ 14ప్రభాతవార్త** :అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తున్న జీఎస్టీ ఫలాల ప్రచారాన్ని జన బహుళ్యంలోనికి విస్తృతంగా తీసుకెళ్లాలని రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ అన్నారు. జువ్వలపాలెం రోడ్డులోని కాస్మోపాలిటన్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన భీమవరం సూపర్ జిఎస్టి బెనిఫిట్ బజార్ ను రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్ని షాపులలో ప్రదర్శించిన వస్తువులను పరిశీలించి జీఎస్టీ తగ్గింపు పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల మోటర్ బైక్ ల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టి ప్రయోజనాలను అనేక విధాలుగా కలుగ చేయడం జరిగిందన్నారు. బెనిఫిట్ బజార్ నందు ప్రదర్శన, అమ్మకం ఐదు రోజులపాటు కొనసాగుతాయని, నచ్చిన వస్తువులను కొనుగోలు చేసే అవకాశం కూడా ప్రజలు సద్వినియోగం చేసుకుంటూనే అవగాహన కూడా ఏర్పరచుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపుతో వచ్చిన ఆర్థిక లాభంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. నేడు ప్రారంభించిన భీమవరం సూపర్ జీఎస్టీ బెనిఫిట్ బజారు కాస్మోపాలిటన్ క్లబ్ నందు అక్టోబర్ 19 వరకు కొనసాగుతుందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జీఎస్టీ నోడల్ అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు మూడు వారాలుగా వివిధ కేటగిరిలలో జిఎస్టి తగ్గింపు ప్రచారాన్ని చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు.

# ఉపాధ్యాయ కొలువుల్లో... నూతన గురువులు !

## ఒకేసారి గురువులైన బాల్య మిత్రులు

పెనుమంట్ర-ప్రభాతవార్త :ఇద్దరు భాల్యమిత్రులు ఒకే ఊరిలో కలసి చదువుకొని ఇటీవల జరిగిన డీఎస్సీ ఫలితాలలో పిడి ఉ ద్యోగుల సాధించి పలువురు చేత ప్రశంసలు పొందారు. వివరాల్లోకి వెళితే మండలంలోని మార్టేరులో ఎల్ కెజి నుండి ఫిజికల్ ఎడ్యుకేషన్ వరకు కలసి చదువుకున్న ఇద్దరు బాల్యమిత్రులు ఈఏడాది డిఎస్సీలో విజేతలుగా నిలిచారు. మార్టేరులోని వ్యవసాయ, మధ్యతరగతికి చెందిన సబ్బిళ్ల ఆదిత్యా రెడ్డి మండలంలోని ఆలమూరు జిల్లా పరిషత్ పాఠశాలలో, సత్తి తేజా కృష్ణారెడ్డి పోడూరు మండలంలోని పండిత విల్లూరు జిల్లా పరిషత్ పాఠశాలలో నియమితులయ్యారు. కాగా, రాష్ట్రస్థాయిలో, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ రెండో ర్యాంక్ సాధించిన మార్టేరు అమ్మాయిల్లో వెలగల రమ్యశ్రీకి మండలంలోని ఆచంట గవర్నమెంట్ హై స్కూల్ పోస్టింగ్ వచ్చింది. సత్తి చాందినికి రంపచోడవరంలోని ట్రైబల్ హై స్కూల్, కాలెపు మేఘమాలకు పాలమూరు జిల్లా పరిషత్ హై స్కూల్ పోస్టింగ్స్ వచ్చాయి. ఇదే మండలంలోని నెలమూరుకు చెందిన కోయ సుభాష్ కు ఆచంట మండలంలోని పెదమల్లం మోడల్ స్కూల్, పాలమూరుకు



చెందిన తోట సాయి లక్ష్మీకి కుక్కునూరు హై స్కూల్, సరిపల్లి శ్రీనివాస క్కు నెలమూరు హై స్కూల్లో పోస్టింగ్స్ పొందారు. వీరంతా సోమవారం విధుల్లో చేరారు.

# 320 మందికి ఉచిత వైద్య సేవలు

తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: ఆరోగ్యకరమైన జీవనశైలితోనే సంపూర్ణ ఆరోగ్యం అని ఆరుగొలను సొసైటీ అధ్యక్షుడు ఉ ప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ అన్నారు. తాడేపల్లి గూడెం మండలం ఆరుగొలను గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సౌజన్యంతో,మానవతా స్వచ్ఛంద సంస్థ, ఆరుగొలను సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంపును సొసైటీ అధ్యక్షుడు ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏలూరు ఆశ్రమం ఆసుపత్రి వైద్యులచే మెడిసిన్, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, పీడియాట్రిక్స్, డెర్మటాలజీ, ఈ.ఎన్.టి, సైకియాట్రి, డెంటల్, రేడియాలజీ, ఎక్స రే , ఈసీజీ వంటి వైద్య విభాగాల నిపుణులు సేవలందించారు. కాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఆరుగొలను, దండగర్ర, కొత్తూరు, లింగారాయుడుగూడెం గ్రామాల ప్రజలు రైతు సోదర సోదరీమణులు భారీ ఎత్తున హాజరయ్యారు. 320 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉ చితంగా మందులు పంపిణీ చేశారు. సొసైటీ చైర్మన్ ఉ ప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆశీస్సులతో మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో సొసైటీ సహకారంతో ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ వారి సౌజన్యంతో ప్రజలంతా దూరప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవడం కష్టతరమయ్యే పరిస్థితుల్లో గ్రామంలో ఇటువంటి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మానవసేవే మాధవసేవ అన్నట్లుగా రైతులు ఆరోగ్యంగా ఉంటేనే సొసైటీలు మనగలుగుతాయన్నారు. . ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షుడు,డి. రాజేంద్రప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్ కెవి రామారావు, నాయకులు అడపా శ్రీనివాస్, మొసళ్ళ నాని, ప్రభాకర్, వీరమల్లు రాంపండు, అడ్డగర్ల మహేష్, పురేటి శ్రీరామ్, గోపిరెడ్డి రాము, కుడవల్లి ధనరాజు, కుడవల్లి రాంబాబు,యు.వి.వి సేన ,సొసైటీ కార్యదర్శి గోపిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు చారిత్రాత్మకం

## అవగాహన సదస్సులో వక్తలు

తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త : కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం వస్తు సేవల పన్నులు తగ్గించడం చారిత్రాత్మకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. దేశంలోని ప్రజలకు ఇది ఎంతో ప్రయోజనకరమణి అన్నారు.ప్రభుత్వ ఆదేశాలమేరకు తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ భవన%శీ%లో మంగళవారం సాయంత్రం తాడేపల్లిగూడెం ఎంపీ డి ఓ చంద్రశేఖర్ అధ్యక్షతన వస్తు సేవలపన్నులు అవగాహన సదస్సు నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లు జీఎస్టీ పై సమీక్షించి ఆగస్టు 15వ తేదీన ప్రధాని ప్రసంగంలో ఇచ్చిన హామీ మేరకు జిఎస్టి స్లాబులను గురించి అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరేలా జీఎస్టీని తగ్గించడం జరిగిందన్నారు. సామాన్య పేద కుటుంబం నుంచి వచ్చిన నరేంద్ర మోడీ గారికి పేదల కష్టాలు తెలుసునన్నారు. జీఎస్టీ అంటే పన్ను కట్టడమే కాదని దేశాభివృద్ధికి దోహదపడటం అని అన్నారు. అధికారులతో పాటు రాజకీయ నాయకులు జీఎస్టీ తగ్గింపు పై చేకూరిన ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజెప్పాలని పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం ప్రత్యేక అధికారి జీవీకే మల్లికార్జునరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా జీఎస్టీ ని నరేంద్ర మోడీ నాయకత్వం లోని ప్రభుత్వం తగ్గించడం హర్షణీయమన్నారు. దీనికి మద్దతు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. . ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చే ఈ అంశం గురించి విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ కు రాష్ట్రస్థాయిలో మంచి పేరు ఉందని, నిత్యవసర వస్తువులు సంబంధించి విజిలెన్స్ దాడులు అధికంగా జరగడంతో ఇక్కడ చాంబర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించడంతో రాష్ట్ర ప్రభుత్వం దీనిపై సానుకూల నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ ఈతకోట భీమశంకర్ రావు మాట్లాడుతూ గతంలో 14 రకాల పన్ను లు ఉండేవని, ఇది వ్యాపారులకు ప్రజలకు కష్టతరంగా ఉండేది అన్నారు.

# చెత్త సేకరణ పై సీఆర్పీలకు శిక్షణ కార్యక్రమం

మొగల్తూరు అక్టోబర్ 14 ( ప్రభాతవార్త) ప్రతి ఇంటి వద్ద తడి చెత్త పొడి చెత్త సేకరణ కొరకు ప్రజలకు అవగాహన కల్పించాలని నరసాపురం డి ఎల్ పి ఓ జ్యోతిర్మయ్య అన్నారు. మంగళవారం మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ వనరుల శిక్షణ కేంద్రంలో సిఆర్పి లకు ఒకరోజు పాటు నిర్వహించిన శిక్షణ తరగతులలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామాలలో పొడి చెత్త తడి చెత్త సేకరించే సమయంలో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డి పి ఆర్ సి. అడ్వర్టు, యుపిఆర్డి మేడిది నవీన్ కిరణ్,మొగల్తూరు ఎలమంచిలి నరసాపురం మండలాలకు చెందిన సీఆర్పీలు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన పై

## అవగాహన పెంచాలి - కలెక్టర్ నాగరాణి

**భీమవరం అక్టోబర్ 14ప్రభాతవార్త** : ప్రధానమంత్రి వికసిప్ భారత్ రోజ్ గార్ యోజన పథకంపై ప్రైవేట్ రంగం యాజమాన్యాలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పీఎంవిబిఆర్ వై పథకం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్గార్ యోజన పథకాన్ని భారత ప్రధాని ఆగస్టు 1,2025న ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి వికసిత్త భారత రోజ్గార్ యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ప్రోత్సాహకాలను అందించనున్నట్లు తెలిపారు. 2025 ఆగస్టు ఒకటి నుండి 2027 జులై 31 మధ్యకాలంలో కల్పించిన ఉద్యోగాలకు ఈ పథకం ప్రయోజనాలు వర్తిస్తాయి అన్నారు. ఈ సమావేశంలో



భీమవరం పిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి డి. ఎలీషా రావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు మంగపతి రావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి వి.వరలక్ష్మి, సహాయ ఉపాధి కల్పనాధికారి పి.నిరుపమ, యంగ్ ప్రొఫెషనల్ ఎం.కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉషోదయ పాఠశాల ఆకస్మిక తనిఖీ



చాట్రాయి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : మండలంలోని చనుబండ ఉషోదయ ప్రైవేట్ హైస్కూల్ ను మండల విద్యాశాఖ అధికారి 1 శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, అడ్మిషన్ రికార్డు పరిశీలిచడంతోపాటు విద్యార్థుల ప్రగతి పత్రాలు పరిశీలించి తగు సూచనలు, సలహాలను ఇచ్చారు.అనంతరం పదవతరగతి విద్యార్థుల తో ముచ్చటించి నైతిక విలువలు గురించి, మాదకద్రవ్యల గురించి, ఆడపిల్లల భద్రత గురించి వివరంగా విద్యార్థినీ విద్యార్థులకు తెలియచెప్పారు. ఉపాధ్యాయ సిబ్బంది కి పలు సూచనలు ఇచ్చి విద్యాబోధనలో మెలుకువలను అయన తెలియ చెప్పారు.

# ఉపాధి హామీ శ్రామికునికి ఈకెవైసీ తప్పనిసరి

అత్తిలి అక్టోబర్ 14( ప్రభాతవార్త ):అత్తిలి మండలలో గల ప్రతి ఉపాధి హామీ శ్రామికుడు తప్పనిసరిగా ఈకెవైసీ చేయించుకోవాలని ఎంపీడీఓ పి. శామ్యూల్ తెలిపారు. మండలంలో ఉపాధి హామీ శ్రామికుల ఈకెవైసీ పై ఎంపీడీఓ సమీక్షించారు. మండలంలోని 18 గ్రామాలకు 14,323 జాబ్ కార్డ్స్ ఉండగా, ఇప్పటివరకు 7,492 మందికి ఈకెవైసీ పూర్తి అయిందన్నారు. మిగిలిన 6,831 కార్డ్ దారులు అక్టోబర్ 20వ తేదీలోపు ఈకెవైసీ పూర్తి చెయ్యాలని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ ఏ వి వి ఎస్ వి ప్రసాద్, టీ ఏ ఎం.బాపూజీ,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# టీబి కార్యక్రమాలను పరిశీలించిన డాక్టర్.

అత్తిలి/ గణపవరం- అక్టోబర్ 14 (ప్రభాతవార్త ):గణపవరంప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డా. ధీరజ్ సందర్శించి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం పై సమీక్ష చేసారు. ప్రోగ్రామ్ అమలు విధానం, రోగుల చికిత్సా స్థితి, మందుల సరఫరా, సిబ్బందికి అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలపై సమగ్రంగా పరిశీలించారు. టీబీ నియంత్రణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పనితీరు పై కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జాలాది విల్సన్ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలోఇంచార్జి వైద్యదికారి జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ అధికారి డా.సీ హెచ్. ధనలక్ష్మి , సిబ్బంది స్థానిక ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి టిబి సూపర్వైజర్ గిరి , శ్రావణ్ యోహాను, ఎస్.ధనుజయ్ , బాలమురళి పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం వైద్య సిబ్బంది ధర్నా

పెనుమంట్ర ప్రభాతవార్త : మండల కేంద్రం పెనుమంట్ర ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ముందు తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోరుతూ వైద్య సిబ్బంది మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టైమ్ బౌండ్ ప్రమోషన్లు లో భాగంగా గత 20-25 సంవత్సరాల నుంచి పదోన్నతులు లేక ఒకే హొదాలో సేవలందిస్తున్న వైద్యాధికారులకు న్యాయం చేయాలన్నారు. ఇన్-సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధరించడం తో పాటు జి.ఓ 99 రద్దు చేయాలన్నారు. నోషనల్ ఇంక్రిమెంట్ల మంజూరు చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తున్న వైద్యులకు 50% మూల వేతనంను గిరిజన భత్యంగా మంజూరు చేయాలన్నారు. చంద్రన్న సంచార చికిత్స కార్యక్రమానికి రూ. 5000/- భత్యం మంజూరు చేయాలన్నారు. స్థానికత్వం, పట్టణ



వైద్యాధికారులు సర్వీస్ అర్హత సమస్యలను పరిష్కరించడం మరియు ఇతర అన్ని దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ ఎన్ వెంకటరమణ, ఎం పి హెచ్ డబ్ల్యు ఎస్ కే మల్లేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియన్ మూర్తి, స్టాఫ్ నర్స్ కుమారి, ఏఎన్ఎం భాగ్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం దందా అరికట్టాలి -మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు



పోడూరు, అక్టోబర్ 14, (ప్రభాత వార్త): రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న నకిలీ మద్యం దందా ప్రజల ప్రాణాలను బలితీస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తూ, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఈ దందాపై సిబిఐ దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. మంగళవారం నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఆచంట మండల ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ, ఇటీవల చిత్తూరు జిల్లా మొలకలచెరువు, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో భారీ స్థాయిలో నకిలీ మద్యం తయారీ యంత్రాలు, స్పిరిట్ డ్రమ్ములు, బాటిళ్లు, మూతలు స్వాధీనం కావడం ఈ దందా ఎంత విస్తృతంగా వ్యాపించిందో చూపిస్తోందన్నారు. అలాగే విజయవాడ, ఏలూరు, పరవాడ ప్రాంతాల్లో కూడా ఈ కల్తీ మద్యం తయారీ వెలుగులోకి వచ్చిందని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 421 మంది నకిలీ మద్యం వల్ల ప్రాణాలు కోల్పోయారని వివరాం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడే ఈ దందా వెనుక ఉన్నవారెవరో బయటపెట్టే బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ముదునూరి మురళీకృష్ణం రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని వైన్ షాపులు, బార్లు, బెల్టు షాపులపై ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేయాలని, నకిలీ మద్యం తయారీని కుటీర పరిశ్రమలా మార్చి, బెల్టు షాపుల ద్వారా విక్రయాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దందా వెనుక ఎంత పెద్ద వారైనా వారిని అరెస్ట్ చేయాలని, నకిలీ మద్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో జీఎస్టీపై అవగాహన



భీమవరం అక్టోబర్ 14 (ప్రభాతవార్త) : భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని 27,28 వార్డులలోని స్థానిక ప్రజలతో జీఎస్టీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటె పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ఆదేశాలతో భీమవరం పట్టణంలో ఇంటింటికి జీఎస్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని జీఎస్టీ పన్నుల తగ్గింపుతో పేద మధ్య తరగతి కుటుంబాలలో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు మద్దుల రాము మాట్లాడుతూ జీఎస్టీ పన్నుల తగ్గింపుతో పేద మధ్య తరగతి కుటుంబాలకు అధిక పన్నుల భారం తగ్గి వారికి కావలసిన వస్తువులు సరుకులు కొనుగోలు చేసుకుంటున్నారని తెలిపారు. పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జీఎస్టీ పన్నులు తగ్గించడంతో ప్రతి ఒక్క కుటుంబానికి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రారంభమైందని ఇదే విషయాన్ని ప్రజలకి వివరిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండి షబీనా జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి మైలబత్తుల ఐజాక్ బాబు తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు గోలగాని రమేష్ టిడిపి నాయకులు సయ్యద్ నాసిమా బేగం మాంతి గణపతి యలమంచిలి శ్రీనివాస్ నేదునూరి గంగాధర్ సిహెచ్ తిరుపతయ్య కాపా అవతారబాబు నక్కరాజు గోవింద్ బాత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగు దిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, పెదపాడు, పెదవేగి, పోలవరం, కొయ్యలగూడెం

ప.గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సంప్రదించవలెను.

ఫోన్: 9704502377

## లయన్ కృష్ణంరాజుకు డాక్టరేట్




భీమవరం అక్టోబర్ 14 (ప్రభాతవార్త :సామాజిక సేవలు అందిస్తున్న లయన్స్ ఇంటర్నేషనల్ చైర్ పర్సన్, మాజీ జిల్లా గవర్నర్ చిలుకూరి కృష్ణంరాజు గౌరవ డాక్టరేట్ ను పొందారు. ఢిల్లీలో ఇండియా హ్యాబిటెట్ సెంటర్లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో కృష్ణంరాజు బిజినెస్ మేనేజ్ మెంట్ అండ్ సోషల్ సర్వీస్ రంగాల్లో చేస్తున్న సేవలకు గాను అమెరికా లోని ఐర్లింగ్టన్ స్టేట్ యూనివర్శిటీ డాక్టరేట్ తోపాటు గోల్డ్ మెడల్ ను అందించారు. ఈ డాక్టరేట్ తో తన బాధ్యత మరింత పెరిగిందని, తన 30 ఏళ్ల సేవకు తగిన గుర్తింపు లభించిందన్నారు. డాక్టరేట్ పొందిన కృష్ణంరాజును సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కంతేటి వెంకటరాజు, వవిలికొల్లి కనకరాజు, లయన్స్ క్లబ్ సభ్యులు, పలువురు సామాజిక వేత్తలు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## దయనీయ స్థితిలో రహదారి, మరమ్మతులు చేయించండి



పెనుమంట్ర, అక్టోబర్–14, (ప్రభాతవార్త): మండలంలోని మార్టేరు గ్రామపంచాయతీకి వెళ్లే రహదారి గత రెండు సంవత్సరాలుగా అధ్వానంగా మారిపోయిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గూడెం రోడ్డునుంచి లోపలకు సుమారు 30 మీటర్ల దూరం వరకూ రహదారి గుంతలతో నిండిపోయి, స్వల్ప వర్షానికే బురదమయంగా మారిపోతోంది. ఈ రహదారిలో పశువుల ఆసుపత్రి, రైతు భరోసా కేంద్రం, ప్రభుత్వ హాస్టలతో ఉన్న కారణంగా రోజూ వందలాది మంది ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్నారు. అంతేకాక వనంపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిగా ఇది ఉపయోగపడుతోంది. ప్రతి ఆదివారం, మంగళవారం జరిగే వారపు సంత సందర్భంగా వందలాది వాహనాలు ఇక్కడ గుంపులుగుంపుగా ట్రాఫిక్ జామ్లు సాధారణమయ్యాయి. సాయంత్రం వేళల్లో ఈ దారిలో ఇడ్లీ పిండి అమ్మకాలు ఎక్కువగా జరుగుతుండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. రహదారి ఇంత దారుణంగా ఉన్నా గుంతల్లో తట్ట మట్టి వేయాలన్నా ముందుకు వచ్చే అధికారి, నాయకుడు లేరని ప్రజలు మండిపడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ వెంటనే స్పందించి ఈ రహదారి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు



అత్తిలి– అక్టోబర్ 14 (ప్రభాతవార్త): రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ తణుకు డిపోలో యాజమాన్యం వారు కొత్తగా పెట్టిన పని భారం పెరిగిన రెస్ట్ ఆఫ్ డ్యూటీల యొక్క ఇన్రమింగ్ టైము, కిలోమీటర్లు తగ్గించమని డ్రైవర్ గారపాటి రామారావు అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలని, వెహికల్ కండిషన్ ను మెరుగు పరచాలని, డిపోలోని మిగిలిన ఇతర సమస్యలపై తణుకు డిపో నేషనల్ మజ్దూర్ అసోసియేషన్ వారు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.. ఈ దీక్షలో మొదటి రోజు తణుకు డిపో డ్రైవర్ లు దూప గంట్ల రాంబాబు, ముదునూరి జగన్నాధ రాజు , వుట్ల వెంకట నాగసుబ్రమన్యం,వేల్పూరి రాంబాబు, గారపాటి రామారావు పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్ష శిబిరం ను నేషనల్ మజదూర్ యూనియన్ అసోసియేషన్ డిపో సెక్రెటరీ బయ్యే సుబ్బారావు, ప్రెసిడెంట్ సరిదే ఏసుబాబు ప్రారంభించారు. ఎన్ ఎం యూ ఏ డిపో చైర్మన్ తులసి శ్రీనివాసరావు నిమ్మరసం ఇచ్చి శిబిరం లో పాల్గొన్న వారిని అభినందించారు. ఎస్ డబ్ల్యూఫ్, బహుజనసమాజ్ నాయకులు సంఘీభావం ప్రకటించారు.

## మెరుగైన జీవనోపాధికి మెప్మా కృషి చేయాలి:కలెక్టర్ నాగరాణి



భీమవరం అక్టోబర్ 14(ప్రభాతవార్త) :పట్టణ ప్రజలకు మెరుగైన జీవనోపాదుల కల్పనకు మెప్మా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు "మెప్మా లైవ్లీ హుడ్ ప్రమోషన్ సెల్ " గోడపత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు వివిధ వ్యాపారాల స్థాపనకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేయించుకునేందుకు "మెప్మా లైవ్లీ హుడ్ ప్రమోషన్ సెల్ " ను ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక కుటుంబం, ఒక వ్యాపార వేత్త అనే నినాదంతో 51 రకాల వ్యాపార యూనిట్ లకు సంబంధించిన బ్రోచర్ ను రూపొందించడం జరిగిందన్నారు. బ్రోచర్లను పట్టణ ప్రజలకు పంపిణీ చేయాలని సూచించారు. వ్యాపారం చేయుటకు ఆసక్తి గలవారు ఆన్లైన్లో సులువుగా దరఖాస్తు చేసుకుని, ఒక మంచి ఆదాయ మార్గాన్ని ఇచ్చే వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. దీనిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. గోడపత్రిక ఆవిష్కరణలో ఇంచార్జి మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.హెప్సిబా, జిల్లా లైవ్లీ హుడ్ స్పెషలిస్ట్ సిహెచ్ నానిబాబు, జిల్లా ఐబీ సిహెచ్ మోహనరావు ఉన్నారు.

## సమ్మె చేస్తున్న వైద్యులకు మద్దతు



చాట్రాయి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న వైద్యులకు చాట్రాయి మండలంలోని పలు సచి సెంటర్ల సిబ్బంది మద్దతు తెలియజేస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ విధులు నిర్వహిస్తున్నారు. వైద్యుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని సిబ్బంది పేర్కొంటున్నారు. వైద్యుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.

## సమస్యల పరిష్కారానికై ఛలో ఐటీడీఏ



వేలేరుపాడు, అక్టోబర్ 14,ప్రభాత వార్త : వేలేరుపాడు మండల కార్యవర్గ సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం పిట్ట ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు, పోడు భూముల సమస్యలు,పెద్దవాగు ప్రాజెక్టు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 22న ఐటీడీఏ వద్ద ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. వేలేరుపాడు మండలం నుండి 600 మంది తరలించడం జరుగుతుందన్నారు . ఈ సమావేశం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య,సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మునీర్, సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, కరటం వెంకటేశ్వరరావు,బంధం నాగేశ్వరరావు,బంధం అర్జున్, తాటి దుర్గారావు,మడకం దుర్గారావు,తెల్ల మహేష్, బంధం ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణం లో ఆకస్మికంగా పర్యటించిన జె. సి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం అక్టోబర్ 14 ప్రభాతవార్త: మంగళవారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్థానిక మున్సిపల్ అధికారులతో పట్టణంలోని 38వ వార్డులో రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతంలో ఆకస్మికంగా పర్యటించారు. వార్డులో పారిశుధ్యం, వాటర్ సప్లై పనితీరును పరిశీలించారు. ప్రతిరోజు ఉదయాన్నే ఇంటింటికి వచ్చి మున్సిపల్ సిబ్బంది చెత్త సేకరణ చేస్తున్నారా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వర్షములు కురుస్తున్నందున ఎక్కడపడితే అక్కడ నీళ్లు నిలవకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. డ్రైనేజీలో ఎక్కడా కూడా చెత్త అడ్డు లేకుండా తొలగించాలని అన్నారు. పనులలో ఎక్కడా నాణ్యత లోపములు కనిపించిన సంబంధిత అధికారులు పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంలో వార్డులోని గ్రంథాలయం నిర్మాణం కొరకు ఆలోచనలో ఉన్న స్థలమును పరిశీలించారు. ఇరిగేషన్, ఆర్ అండ్ బి, రైల్వే శాఖలలో ఏ శాఖకు సంబంధించిన స్థలమో ఎంక్వయిరీ చేసి తెలియజేయాలని మున్సిపల్ అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ పర్యటన సందర్భంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఏ రాంబాబు, ఎ పి సి లక్ష్మి, మున్సిపల్ ఇంజనీర్ త్రినాధ్ రావు, టి పి ఓ పార్థసారథి, శ్యానిటీ ఇన్స్పెక్టర్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను అందించండి

### - తెదేపా మండల అధ్యక్షుడు ఇజ్జగాని

చాట్రాయి, అక్టోబర్ 14, ప్రభాతవార్త కూటమి ప్రభుత్వం డీఎస్సీ ద్వారా నియమించిన నూతన ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇజ్జగాని వెంకటేశ్వరరావు చెప్పారు. చాట్రాయి మండలంలో మెగా డీఎస్సీ లో నూతన ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన సిబ్బంది క్రమంలో పక్కా గుత్తులపేట (హెచ్ డబ్ల్యూ) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు నూతన ఉపాధ్యాయురాలుగా వచ్చిన మాతంగి శాంతి కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిది విస్మరణ నుండి విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులను, కోరారు. ఈ సందర్భంగా మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

## నూతన ఉపాధ్యాయులకు ఎస్టీయు స్వాగతం





అత్తిలి/ గణపవరం– అక్టోబర్ 14 (ప్రభాతవార్త) :గణపవరం ఎస్టియూ మండల శాఖ,డీ ఎస్ సీ -2025 ద్వారా మండలంలో పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా నియామకమైన 26 మంది స్కూల్ అసిస్టెంట్లకు, 13 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లకు మొత్తం 39 మంది ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. వారికి నూతన సర్వీస్ రిజిస్టర్ ను కానుకగా అందిస్తూ ఎస్టియూలోనికి ఆహ్వానిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియూ రాష్ట్ర కార్యదర్శి పి.ఎస్ ప్రకాష్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ సి హెచ్ రాంబాబు ,జి ఏడుకొండలు, ఫైనాన్స్ సెక్రటరీ డి శ్రీనివాస్, కె శ్రీనివాసరావు, కె నారాయణ రావు, జి రామాంజనేయులు, వెంకట్, మాకా ప్రసాదరావు పాల్గొన్నారు.

## అటవీ భూమిని ఆక్రమించేందుకు వినియోగిస్తున్న జెసిబి సీజ్

### - రేంజ్ ఆఫీసర్ సత్యనారాయణ

చాట్రాయి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : అటవీ భూమిని చదును చేసి ఆక్రమించేందుకు జెసిబి తో పనులు చేయిస్తున్న జెసిబి ని సీజ్ చేసి ఉన్నతాధికారులకు నివేదిక అంద చేసినట్లు నూజివీడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సత్యనారాయణ చెప్పారు. కోటపాడు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో గల కొంత భూమిని చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆయన చెప్పారు. గతంలో అటవీ భూమిలో అడుగుభాగంలో ఉన్న 12 గంటల ప్రాంతంలో అటవీ భూమిని చదును చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం అందటంతో హుటాహుటిన తన సిబ్బందితో వెళ్లి జెసిబి ని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అటవీ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దీనిలో ఎటువంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. అటవీ భూమిని సంరక్షించేందుకు నిత్యం అందుబాటులో ఉంటామని ఎవరైనా సమాచారం అందజేస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నూర్జహాన్, రాజు, శివ పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. చేయగా అడ్డుకున్నప్పటికీ సోమవారం అర్ధరాత్రి సుమారు

## త్రాగునీటి సమస్యను పరిష్కరించండి - కారం దారయ్య




వేలేరుపాడు, అక్టోబర్ 14, ప్రభాత వార్త : కన్నాయిగుట్ట, తిర్లాపురం గ్రామాల ప్రజలు మూడు నెలలుగా మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మంచి నీటి వసతి కల్పించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కారం ధారయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం తిర్లాపురం పంచాయతీలో మంచినీటి వసతులు పరిశీలించి స్థానికులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మూడు నెలలుగా మంచినీటి కోసం గోదావరి నీటిని తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నదిలోకి దిగి నీళ్లు తెచ్చుకోవడం ఎంతో ప్రమాదమని తెలిసినప్పటికీ తప్పడం లేదని స్థానికులు వాపోయారన్నారు. నిత్యం గోదావరి ఒడ్డు దిగి నీళ్ల బరువుతో ఒడ్డు ఎక్కటం చాలా కష్టంతో కూడుకున్న పని అని వెంటనే ప్రభుత్వం స్పందించి మంచినీటి సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కారం బొజ్జి, కారం రాజ్యలక్ష్మి, గొంది రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చనుబండలో మద్యం మత్తులో కారు బీభత్సం

### - ఇరువురికి గాయాలు





చాట్రాయి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చనుబండ సెంటర్ లో ఒక యువకుడు కారు నడుపుతూ బీభత్సం సృష్టించడంతో ఇరువురికి గాయాలైన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. వివరాల ప్రకారం నరసింహారావు పాలెం రోడ్డు నుండి చనుబండ సెంటర్ వైపు వస్తున్న కారు సెంటర్ లో అదుపుతప్పి దుకాణం వైపు దూసుకుపోవటంతో ఇరువురు వ్యక్తులకు గాయాలయ్యాయి. మద్యం మత్తులో కారు నడుపుతున్న ఆ వ్యక్తి సెంటర్లో ఆపకుండా వెళ్లిపోవడంతో కారు నెంబర్ ప్లేటు అక్కడే పడిపోయింది. కారు నెంబర్లను చూసిన ప్రజలు చాట్రాయి ఎస్సై కు సమాచారం అందించడంతో విస్సన్నపేట మండలం పుట్రేల వద్ద కారును స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన నాగుల శీను భీమవరపు మణికంఠ ఇరువురు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## రోడ్డు అనుసంధానం చేయండి అని గ్రామస్తులు ధర్నా



మొగల్తూరు అక్టోబర్ 14 (ప్రభాత వార్త) ముత్యాలపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో జాతీయ రహదారి నుండి గొల్లవంపు వెళ్లే రోడ్డు మార్గం అనుసంధానం చేయాలని మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు , రోడ్డు అనుసంధానం సక్రమంగా లేనందున తరచు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో సామాజిక సేవ కార్యకర్త నాగిడి రాంబాబు పాల్గొని ఈ విధంగా మాట్లాడారు ప్రతిరోజు ఈ రోడ్డు వెంట వందలాది మంది ప్రయాణం చేస్తున్నారని రోడ్డు మార్గాన్ని వెంటనే వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దొంగ శ్రీను, కాపూరు రమేష్, మామిడి శెట్టి నాగరాజు, గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 38 మంది ఉపాధ్యాయులు విధులలో చేరిక.



అత్తిలి/ గణపవరం– అక్టోబర్ 14( ప్రభాతవార్త): గణపవరం మండలంలో కొత్తగా 38 మంది ఉపాధ్యాయులు విధులలో చేరారని మండల విద్యాధికారి గొర్లె బాలయ్య తెలిపారు. వీరు మండల వనరుల కార్యాలయంలో నియామకపు ఉత్తర్వులను తీసుకుని విధులలో చేరినట్లు చెప్పారు.

## సూపర్ జీఎస్టీ పై బైక్ ర్యాలీ



అత్తిలి /ఇరగవరం– అక్టోబర్ 14( ప్రభాతవార్త) సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ఇరగవరం మండల కేంద్రంలో మండల పరిషత్ ఆధ్వర్యంలో మండల స్థాయి బైక్ ర్యాలీని నిర్వహించారు. ఎంపీడీఓ ఏ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో సూపర్ జీఎస్టీ వల్ల సామాన్య ప్రజలతోపాటు రైతులు, చిరు వ్యాపారులు, ఫీమా చెల్లించేవారు ప్రయోజనం పొందుతారని తెలిపారు. ర్యాలీలో కూటమి నాయకులతోపాటు పంచాయతీ కార్యదర్శులు సచివాలయాలు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ శేష మహల్ సెంటర్లో ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు దానవరప్రసాద్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి భవన నిర్మాణ కార్మికులకు పరిహారాలు ఇవ్వటం లేదని తెలిపారు. సంక్షేమ బోర్డు లో ఉన్న నిధులను గత ప్రభుత్వాలు వేరే పథకాలకు దారి మళ్లించారని చెప్పారు. అధికారంలోకొస్తే భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటామని గతంలో కూటమి నాయకులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. బోర్డు లో ఉన్న నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికే ఉపయోగిస్తామని మాట ఇచ్చవలసి కాకుండా జనసేన అధ్యక్షులు సంక్షేమ బోర్డు కు కోటి రూపాయలు ఇస్తానని మాటిచ్చారన్నారు . దాంతో భవన నిర్మాణ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా కూటమి కి ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించి అధికారంలోకి తెచ్చారని 17 నెలల్లో కాసుస్నప్పటికీ, ఇంతవరకు ఒక్క భవన నిర్మాణ కార్మికుడుకు ఒక సంక్షేమ పథకాలు అమలు చేయలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్ల రూపాయలు బోర్డులో జమ అయ్యాయని ఒక కార్మికుడికి కూడా సింగల్ పైసా ఇవ్వలేదు అన్నారు. జూన్ ఒకటో తారీఖున బి ఓ సి బోర్డు చైర్మన్ వలవల బాబ్జిని కలిసి వినతిపత్రం ఇచ్చామని చెప్పారు. గతంలో సభ్యులుగా చలన కల్గి సభ్యులుగా నమోదు తీసుకుంటున్నారు తప్ప దానివల్ల కార్మికులకు ఏమీ ప్రయోజనం లేదన్నారు, ఇటువంటి పరిస్థితుల్లో కార్మికులు నిరాశతో ఉన్నారని, ఈ ప్రభుత్వం ఆదుకుంటాదని ఎంతో ఆశ చూస్తున్న కార్మికులకు నిరాశే మిగిలింది అన్నారు .ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని ,కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ,కార్మికులందరికీ పక్కా గృహాలు కట్టించాలని, కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, 10 గంటల పని విధానాన్ని ప్రభుత్వం ఒకసారి ఉపసంహరించుకోవాలి నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకొని కార్మిక చట్టాలను అమలు చేయాలని, పేద వర్గాలకి 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తానన్న మాట నిలబెట్టుకోవాలి అని ,తక్షణమే పేద వర్గాలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, లేని పక్షంలో కార్మికులను సమీకరించి సమరశీల పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## డాక్టర్ సూరి భాగవతం 116వ జయంతి వేడుకలు

ఆగిరిపల్లి, అక్టోబర్ 14 (ప్రభాతవార్త) : స్థానిక వేద శాస్త్ర పాఠశాలలో డిఆర్పి వ్యవస్థాపకులు డాక్టర్ సూరి భాగవతం 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమం ప్రారంభంలో ఆయన కాశ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పాఠశాల కార్యదర్శి సూరిశర్మ మాట్లాడుతూ డాక్టర్ సూరి భాగవతం గారు ఆగిరిపల్లి గ్రామంలో అక్టోబర్ 141909న జన్మించారు.

# అందరిని ఆహ్లాదపరిచే చిత్రం 'మిత్రమండలి'

కామెడీగా ఆద్యంతం నవ్వించేలా బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీవాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీలో ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు విజయేందర్ దర్శకత్వం వహించారు. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, సత్య, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, విటివి గణేష్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని అక్టోబర్ 16న విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో సోమవారం (అక్టోబర్ 13) నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ హీరో శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినకార్యక్రమంలో..శ్రీవిష్ణుమాట్లాడుతూ,తిప్పరా మీసం టైంలో విజయ్ ఏడీగా పని చేశారు. 'మిత్ర మండలి' పెద్ద హిట్ అవుతుంది. విజయ్ కోసం ఫ్రెండ్స్ అందరూ ఇలా వచ్చి సపోర్ట్ చేయడం ఆనందంగా ఉంది. ప్రియదర్శి ఎప్పుడూ ఎనర్జీగానే ఉంటాడు. ఆయన మంచి కథల్ని ఎంచుకుంటూ ఉంటాడు. ఇలానే ఎప్పుడూ మంచి కథలు, సినిమాల్ని చేస్తూ వెళ్లాలి. నిహారిక రీల్స్ నేను చూస్తుండేవాడిని. తెలుగులో ఆమె ఇంకా ఎన్నో చిత్రాలు చేయాలి. ఈ చిత్రంలో పాటలు బాగున్నాయి. ప్రియదర్శి



మాట్లాడుతూ, మా"మిత్ర మండలి'మూవీ ఈవెంట్ కోసం వచ్చిన శ్రీ విష్ణుకి థాంక్స్.'మిత్ర మండలి'సినిమా బాగా వచ్చింది. ఈ చిత్రం మీకు నచ్చకపోతే.. నెక్స్ట్ వచ్చే నా ఏ సినిమాని కూడా చూడకండి."మిత్ర మండలితో దీపావళిని మేం మీ కోసం ముందుగానే తీసుకు వస్తున్నాం. అక్టోబర్ 16న ఫ్రెండ్స్, ఫ్యామిలీతో వెళ్లి మా చిత్రాన్ని చూడండి అని అన్నారు. బన్నీ వాస్ మాట్లాడుతూ,మా కోసం వచ్చిన శ్రీ విష్ణుకి . 'మిత్ర మండలి' కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ప్రియదర్శి నాకు వ్యక్తిగతంగా చాలా ఇష్టమైన వ్యక్తి. 'మిత్ర మండలి'చిత్రం చాలా బాగా వచ్చింది. మా సినిమాను అక్టోబర్ 16న రిలీజ్ చేస్తున్నాం. అందరూ వచ్చి మా మూవీని చూసి ఎంజాయ్ చేయండి. విజయ్, అనుదీప్, కళ్యాణ్, ఆదిత్య హాసన్ ఫ్రెండ్‌షిప్ చూస్తుంటే నాకు ఆనందంగా ఉంది. విజేందర్ అన్న చాలా మంచి వ్యక్తి. భాను, కళ్యాణ్‌లకు థాంక్స్. నా టీం ట్రైలర్ కింద నెగెటివ్ కామెంట్లు చూపించింది. ఎక్కడ నవ్వాలి అనే కామెంట్ ఉంది. సినిమాకు రండి ప్రతీ సీన్‌కు నవ్వుతారు. నా సినిమానే ఆడాలని నేను ఎప్పుడూ స్వార్థంగా ఆలోచించను. అన్ని సినిమాలు ఆడాలి.. అన్నీ హిట్ అవ్వాలి. మంచి చిత్రాల్ని ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తారు. మన మూవీ బాగుండాలని పక్కన చిత్రాల్ని తక్కువ చేయడం, ట్రోలింగ్ చేయించడం, నెగెటివ్ ప్రచారం చేయించడం తప్పు. పోటీ అనేది ఎప్పుడూ ధర్మంగా ఉండాలి. నేను ధర్మం వైపు ఉంటాను. అక్టోబర్ 16న రాబోతోన్న నాలుగు చిత్రాలు పెద్ద హిట్ అవ్వాలి అని అన్నారు.నిహారిక ఎన్ ఎం మాట్లాడుతూ., 'మిత్రమండలి' తో నేను తెలుగు పరిశ్రమలోకి వస్తున్నాను. అందరి సహకారంతో ఇక్కడి వరకు వచ్చాం. మా కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అక్టోబర్ 16న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి హిట్ చేయండి అని అన్నారు. డైరెక్టర్ విజయేందర్ మాట్లాడుతూ. ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన బన్నీ వాస్‌కి థాంక్స్. 'మిత్ర మండలి' సినిమా చాలా బాగా వచ్చింది. అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు.'మిత్ర మండలి' ప్రయాణం నాకెంతో మెమరబుల్‌గా ఉంటుంది. ఈ మూవీతో నాకు మంచి మిత్ర బృందం దొరికింది. ఈ చిత్రం, అందులోని పాత్రలు అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. అక్టోబర్ 16న ఈ మూవీ రాబోతోంది. ఈ సినిమాతో మీ దీపావళి మరింత కలర్ ఫులర్‌గా మారుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకులు అనుదీప్ కేవీ, కళ్యాణ్ శంకర్, వివేక్ ఆత్రేయ, ఆదిత్య హాసన్ వంటి వారు సందడి చేశారు.



అనుపమ పరమేశ్వరన్

# ఆకట్టుకున్న 'మీసాలపిల్ల' లిరికల్ సాంగ్ రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు ఫస్ట్ సింగిల్ ప్రోమోకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ వీడియో రికార్డ్ వ్యూస్‌ను సాధించింది, ఇప్పటికే లెక్కలేనన్ని ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ తో సంచలనం సృష్టించింది. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నయనతార కథానాయిక. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పైసాహు గారపాటి, సుస్మిత కొణిదెల గోల్డ్‌బాక్స్ ఎంటర్ టైన్ మెంట్స్‌తో కలిసిభారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను అర్చన గర్వంగా సమర్పిస్తు న్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మీసాల పిల్ల లిరికల్ వీడియో విడుదలైంది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ట్రాక్ పవర్ ఫుల్ ఎలక్ట్రానిక్ బీట్స్, పంచ్ బాస్ లైన్స్, మెలోడీలతో అదిరిపోయింది. భాస్కరభట్ల సాహిత్యం ప్రత్యేకఆకర్షణగా నిలిచింది. ఉదిత్ నారాయణ్ చాలాకాలం తర్వాత మెగాస్టార్ సినిమా కోసం పాడటా నికి తిరిగి రావడం బిగ్గెస్ట్ హైలైట్‌లలో ఒకటి. నోస్టాల్జిక్ వాయిస్ మరింత వైబ్ యాడ్ చేసింది. శ్వేతా మోహన్



వోకల్స్ మరింత బ్యూటీని యాడ్ చేసింది చిరంజీవి చార్మింగ్, స్టైలిష్ సూట్‌లో కనిపిస్తూ తన ట్రేడ్‌మార్క్ మెగా గ్రేస్‌ను స్టైలిష్ డ్యాన్స్ మూవ్స్‌తో అదరగొట్టారు. విజయ్ పొలాకి అందించిన కొరియోగ్రఫీ ఫ్యాన్స్‌కు విజువల్ ట్రీట్‌లా మారింది. చిరంజీవి విన్టేజ్ డ్యాన్స్ స్టైల్ ప్రేక్షకులుని అద్భుతంగా అలరించ్చింది. నయనతార అందమైన చీరలో మెరిసింది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ మ్యాజికల్‌గా వుంది. మ్యూజిక్ కంపోజిషన్, లిరిక్స్, కొరియోగ్రఫీ, లీడ్ పెయిర్ కెమిస్ట్రీ.. ఇవన్నీ కలిసి కలర్ ఫుల్ సెట్‌ల మధ్య అద్భుతమైన వైబ్ క్రియేట్ చేశాయి. మీసాల పిల్ల పాట ఇన్‌స్టంట్ చార్ట్‌బస్టర్‌గా నిలుస్తోంది. 'మన శంకర వర ప్రసాద్ గారు' చిత్రానికి స్ట్రాంగ్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ సహ రచయితలు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు.మన శంకరవరప్రసాద్ గారు 2026లో సంక్రాంతి పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానుంది.నటీనటులు: మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్. సాంకేతిక సిబ్బంది: రచన,దర్శకత్వం అనిల్ రావిపూడి నిర్మాతలు : సాహు గారపాటి , సుస్మిత కొణిదెల,బ్యానర్లు: షైన్ స్క్రీన్స్ గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్,సమర్పణ : అర్చన, సంగీతం: భీమ్స్ సిసిరోలియో,డీవోపీ : సమీర్ రెడ్డిప్రొడక్షన్ డిజైనర్, ఎ.ఎస్. ప్రకాష్ఎడిటర్ : తమ్మిరాజు, రైటర్స్ : ఎస్ కృష్ణ, జి ఆది నారాయణ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ఎస్ కృష్ణ,సూపర్‌వైజర్: నరేంద్ర లోగిసా, లైన్ ప్రొడ్యూసర్: నవీన్ గారపాటి,ఎడిషనల్ డైలాగ్స్ : అజ్జు ,మహంకాళి, తిరుమల నాగ్: చీఫ్ కోడైరెక్టర్: సత్యం బెల్లంకొండ: పిఆర్‌ఓ: వంశీశేఖర్,మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా .

# అర్థం తెలియక క్యూట్ అనుకుని వాడేశా 'తెలుసు కదా' సినిమా




'తెలుసు కదా' సినిమా ప్రమోషన్లలో నటి రాశీ ఖన్నా వివాదాస్పద వ్యాఖ్య .ఇంటర్వ్యూలో 'పిచ్చి ము....డ' అనే బూతు పదం వాడటంతో దుమారం సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎదుర్కోవడంతో తాజాగా వివరణప్రముఖ కథానాయిక రాశీ ఖన్నా ఇటీవల చేసిన ఓ వ్యాఖ్య సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపింది. ఓ ఇంటర్వ్యూలో ఆమె వాడిన అభ్యంతరకర పదంపై పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరగడంతో, దీనిపై ఆమె తాజాగా వివరణ ఇచ్చారు. తాను ఆ పదాన్ని బూతు అని తెలియక వాడానని, అదొక క్యూట్ వర్డ్ అని భావించానని స్పష్టం చేశారు.సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా జంటగా నటించిన తాజా చిత్రం 'తెలుసు కదా'. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా చిత్రబృందం వరుస ఇంటర్వ్యూలు ఇస్తోంది. ఈ క్రమంలో ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న రాశీ ఖన్నా, హీరో సిద్ధు గురించి మాట్లాడుతూ.. అతని కాన్ఫిడెన్స్ చూసి తానొక 'పిచ్చి ము..డ'లా చూస్తూ ఉండిపోయానని వ్యాఖ్యానించారు. ఈ వీడియో క్లిప్ క్షణాల్లో వైరల్ అవ్వడంతో, నెటిజన్లు ఆమెపై విమర్శలు గుప్పించారు.ఈ వివాదంపై రాశీ ఖన్నా స్పందిస్తూ, నిజంగా అది ఒక బూతు పదమని నాకు తెలియదు. నేను దాన్ని ఓ అందమైన, క్యూట్ వర్డ్ అనుకున్నాను. అందుకే అలా అనేశాను. తర్వాత నా స్నేహితురాలు ఫోన్ చేసి దాని అసలు అర్థం చెప్పింది అనిచెప్పుకొచ్చారు. ఆమెకు మద్దతుగా హీరో సిద్ధు జొన్నలగడ్డ కూడా మాట్లాడారు. తమ సినిమాలో ఒక బొమ్మ పాత్ర ఈ పదాన్ని వాడుతుందని, రాశీకి దాని అసలు అర్థం తెలియదని, క్యూట్ వర్డ్ అనే భ్రమలోనే ఆమె మాట్లాడిందని ఆయన తెలిపారు. ఈ వివరణ తర్వాత కూడా కొందరు నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాగా, శ్రీనిధి శెట్టి మరో కీలక పాత్రలో నటిస్తున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కబడ్డీ బ్యాక్ డ్రాప్‌లో 'బైసన్' ట్రైలర్

నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ నిర్మాణంలో, ప్రముఖదర్శకుడుపా రంజిత్ సమర్పణలో మారి సెల్వరాజ్ దర్శకు డుగా ధృవ్ విక్రమ్ హీరోగా నటిస్తున్న చిత్రం బైసన్.ఈ చిత్రాన్ని అక్టోబర్ 24న జగదంబే ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు.తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను హీరో దగ్గుబాటి రానా రిలీజ్ చేసి టీమ్‌కుబెస్ట్‌విషెస్ అందించారు.1990 బ్యాక్ డ్రాప్ పీరియాడిక్ నేపథ్యంలో కబడ్డీ ఆట కథాంశంతో వచ్చిన ఈ ట్రైలర్‌రా అండ్ రస్టిక్‌గా ఇంట్రెస్టింగ్‌గా సాగింది. తమ గ్రామంలో ముందు కబడ్డీ పిచ్చి పుట్టాకే మనిషి పుడతాడు అని కాన్సెప్ట్‌ను తెలియజేసేలా ఉంది ట్రైలర్. ఓ వైపు ఆట కోసం తను కన్న కల, మరోవైపు తీరని పగతో పాటు తండ్రీ కొడుకుల రిలేషన్‌తో సాగిన ట్రైలర్ ఆకట్టుకుంది. అలాగే రాజకీయ పరమైన అంశాలు, కుటుంబాల ఎమోషన్ వంటి అన్నిరకాల ఎలిమెంట్స్‌తో కంప్లీట్ యాక్షన్ డ్రామాగా ట్రైలర్‌ను కట్ చేశారు. ఫస్ట్‌షాట్‌లో ఆంబోతు పుర్రెను చూపించడం, చివరిలో అదే పుర్రెను హీరో తండ్రి నీళ్లలో పడేయడం వంటి సీన్స్ సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేశాయి. ఒకప్పుడు తన కొడుకు కలలకు వ్యతిరేకంగా ఉన్న తండ్రి తర్వాత అతడిని విజయ శిఖరాలకు తీసుకెళ్లేలా ప్రోత్సహించే సీన్ హృదయానికి హత్తుకునేలా ఉంది. రియలిస్టిక్ విజువల్స్, అదిరిపోయే బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తో పాటు హృదయన్ని హత్తుకునేలా ఉన్న ఎమోషన్ సీన్స్‌తో సాగిన ఈ ట్రైలర్ ధృవ్ కెరీర్లో మరో మైలు రాయిగా నిలుస్తుంది. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌తో లవ్ ట్రాక్ ఆకట్టుకుంది. మరో హీరోయిన్ గా రెజిషా విజయన్ ఇంపార్టెంట్ రోల్‌లో కనిపించింది. పశుపతి, కలైయరసన్, హరికృష్ణన్, అళగమ్ పెరుమాళ్, అరువి మదన్ ప్రధాన పాత్రలు పోషించారు. సమీర్ నాయర్, దీపక్ సెగల్, పా రంజిత్, అదితి ఆనంద్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి నివాస్ కే ప్రసన్న సంగీత దర్శకుడుగా వ్యవహరిస్తున్నారు.ట్రైలర్ రిలీజ్ సందర్భంగా జగదాంబే ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ మాట్లాడుతూ,"ఈ చిత్ర ట్రైలర్ ఆసక్తికరంగా ఉంటూనే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. ధృవ్ తనదైన యాక్షన్ పర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ సినిమాలకు తెలుగులో మంచి ఆదరణ దక్కుతుంది. అలాగే ఇప్పుడు కబడ్డీ బ్యాక్ గ్రౌండ్‌లో రాబోతున్న ఈ సినిమా కూడా తెలుగులో మంచి విజయాన్ని అందుకుంటుందని నమ్ముతున్నా. ఈ చిత్రాన్ని నాకు తెలుగులో విడుదల చేసే అవకాశాన్నిచ్చిన నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ సంస్థలకు ధన్యవాదాలు" అని అన్నారు.



# 'ఆర్యన్ 'అక్టోబరు 31న విడుదల



హీరోనితిన్ తండ్రి సుధాకర్‌రెడ్డిఈ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో శ్రేష్ట్ మూవీస్ ద్వారా విడుదల చేయనున్నారు. అనేక బ్లాక్ బస్టర్లను అందించిన ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ బ్యానర్ మద్దతుతో ఈ చిత్రం తెలుగురాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది . శ్రేష్ట్ మూవీస్ గతంలో విక్రమ్, అమరన్, థగ్ లైఫ్ వంటి చిత్రాలను విడుదలచేశారు. సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానసచౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్, అభిషేక్ జోసెఫ్ జార్జ్ సహాయక పాత్రల్లో నటిస్తున్నారు.విష్ణువిశాల్ ఫైర్ చిత్రానికి దర్శకత్వం వహించిన మను ఆనంద్ ఈ చిత్రానికి సహ రచయితగా పనిచేశారు. హారీష్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, గిబ్రాన్ సంగీతం, శాన్‌లోకేష్ ఎడిటర్. ట్రైలర్, ఆడియో లాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్‌లు త్వరలో అనౌన్స్ చేస్తారు.తారాగణం : విష్ణు విశాల్, సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి,నిర్మాణం : విష్ణు విశాల్ (విష్ణు విశాల్ స్టూడియోస్), దర్శకత్వం: ప్రవీణ్ కె: నిర్మాతలు: శుభ్ర, ఆర్యన్ రమేష్, విష్ణువిశాల్ తెలుగురిలీజ్: శ్రేష్ట్ మూవీస్‌డిఓపి: హారీష్ కన్నన్.సంగీతం : జిబ్రాన్.ఎడిటర్ :శాన్ లోకేష్. స్టంట్స్ స్టంట్ సిల్వా, పిసి స్టంట్స్ ప్రభు.ఎడిషల్ స్క్రీన్ ప్లే మను ఆనంద్. ప్రొడక్షన్ డిజైన్. ఎస్.జయచంద్రన్,కాస్ట్యూమ్ డిజైనర్, స్టైలిస్ట్ వినోద్, సుందర్, పిఆర్‌ఓ: వంశీఖకర్

# 'అరి' సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది

డైరెక్టర్ జయశంకర్



ఆర్వీ సినిమాస్ పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ( ఆర్‌వీ రెడ్డి ) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి, శేషురెడ్డి మారంరెడ్డి, డా. తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, బీరం సుధాకర్ రెడ్డి నిర్మించిన సినిమా 'అరి' . లింగ గుణపనేని కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటించారు. "పేపర్ బాయ్ చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది.'అరి' సినిమా ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి ప్రేక్షాకదరణతో మంచి వసూళ్లు సాధిస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో సినిమా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటుడు వినోద్ వర్మ మాట్లాడుతూ మా "అరి' సినిమాకు ప్రేక్షకులు అందిస్తున్న ఆదరణ చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. అరిషడ్వర్గాల నేపథ్యంలో జయశంకర్ సినిమా రూపొందించినప్పుడు ఇందులో ఏదో ఒక ఎమోషన్ ప్రేక్షకులకు తప్పకుండా కనెక్ట్ అవుతుందని నమ్మాను. మా నమ్మకాన్ని నిజం చేస్తూ ఆడియెన్స్ విజయాన్ని అందించారు. పేపర్ బాయ్ సినిమాలో అవకాశం ఇచ్చి నాకు గుర్తింపు తీసుకొచ్చిన దర్శకుడు జయశంకర్...ఈ చిత్రంలో లీడ్ రోల్ ఇచ్చి మరింతగా పేరుతెచ్చుకునేలా చేశారు. ఈ పాత్రలో నటిస్తున్నప్పుడు నా క్యారెక్టర్ కు న్యాయం చేస్తున్నానా లేదా అనేది మాత్రమే ఆలోచించాను. ఆ క్యారెక్టర్ ను బాగా ప్లే చేసేందుకు ప్రయత్నించాను. ఈ సినిమా చిత్రీకరణ సమయంలో జయశంకర్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. సక్సెస్ ఫుల్ గా సినిమాను మన ముందుకు తీసుకొచ్చాను. నటన పట్ల నా ప్యాషన్ ను గుర్తించి మా పేరెంట్స్ ఎంకరేజ్ చేయడం వల్లే ఈ రోజు ఈ వేదిక మీద ఉండగలిగాను.'అరి' సినిమాను సక్సెస్ చేసిన ప్రేక్షకులకు, సపోర్ట్ చేసిన మీడియాకు థ్యాంక్స్. అన్నారు. దర్శకుడు జయశంకర్ మాట్లాడుతూ 'అరి' సినిమాను సక్సెస్ చేసిన ప్రేక్షకులకు, మంచి రివ్యూస్, రేటింగ్స్ ఇచ్చిన మీడియా వారికి థ్యాంక్స్. మూవీకి స్లోగా ఓపెనింగ్స్ వచ్చి పికప్ అవుతుందని ముందే అనుకున్నాం. అయితే రెండో రోజునే శ్రీకాంత్ అయ్యంగార్ ఇష్యూ వల్ల మా సినిమా పోస్టర్స్ ను థియేటర్స్ దగ్గర చించివేయడం చూసి బాధగా అనిపించింది. ఎంతో కష్టపడి చేసిన సినిమాకు ఇలా జరుగుతుందేంటని ఇబ్బందిపడ్డాం. ఆ తర్వాత ఆ వివాదం సద్దుమణిగింది. థర్డ్ డే నుంచి అరి సినిమా థియేటర్స్ లో ప్రేక్షకుల సందడి కనిపించింది. అరిషడ్వర్గాల గురించి ఎంతోమంది గొప్పవాళ్లు చెబుతూ వచ్చారు గానీ వాటికి పరిష్కారం చూపించలేదు. ఈ ఆలోచనతోనే అరి చిత్రాన్ని రూపొందించాను. నేను చూసిన సినిమాలు కొన్ని ఇలాంటి కాన్సెప్ట్ తో చిత్రాన్ని చేసేందుకు స్ఫూర్తినిచ్చాయి. ఈ సినిమా కథతో త్వరలోనే పుస్తకాన్ని తీసుకొస్తున్నాం. మా సినిమా ఇప్పుడే ఓటీటీలోకి రావడం లేదు.

# న్యాక్యారెక్టర్ షాకింగ్‌గా ఉంటుంది : హీరో



సిద్ధు జొన్నల గడ్డ

మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్ ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. 'తెలుసు కదా' అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**నీరజ ఈ కథ ఎప్పుడు చెప్పారు?**

ఏడాదిన్నర క్రితమే చెప్పారు. నాకు చాలా నచ్చింది. చాలా ఎక్సైట్ అయ్యాను. అయితే క్యారెక్టరైజేషన్ మీద ఇంకా వర్క్ చేద్దాము అని చెప్పాను. టిల్లు స్క్వేర్ చేసిన తర్వాత అనుకుంటున్న సినిమా కాబట్టి క్యారెక్టరైజేషన్ స్ట్రాంగ్ గా వుండాలని భావించాం.

**తెలుసు కదాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో నా క్యారెక్టర్ చాలా స్ట్రాంగ్ గా ఉండబోతుంది. కచ్చితంగా ఆడియన్స్‌ని షాక్ చేస్తుందని నమ్ముతున్నాను.

**ఈ సినిమాలో ఒక యూనిక్ పాయింట్ ఉందని డైరెక్ట్ గా చెప్పారు మీరు ఒప్పుకోవడానికి కారణం కూడా అదేనా?**

అవునండి. తను చెప్పిన కథ లో ఒక యూనిక్ నెస్ ఉంది.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

విశ్వ, కృతి తో నాకు మంచి అనుబంధం ఉంది. నాకు చాలా ఫ్రీడం ఇస్తారు. దేనికి వెనకడుగు వేయరు. వారితో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. అంతకుముందు మిస్టర్ బచ్చన్ లో కూడా చేశాను.

**హీరోయిన్స్ గురించి?**

శ్రీనిధి, రాశి క్యారెక్టర్స్ చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. సెకండ్ హాఫ్ లో ఒక సీన్లో రాశి ఆడియన్స్ ని పిచ్చి సర్ప్రైజ్ చేస్తుంది. క్యారెక్టర్స్ చాలా బాగుంటాయి. ఇద్దరికీ చాలా స్ట్రాంగ్ క్యారెట్స్ ఉన్నాయి.

**తెలుసు కదాకి సీక్వెల్ చేసే అవకాశం ఉందా?**

ఈ కథకైతే ముగింపు ఉంది. టిల్లుకి కూడా మేము సీక్వెల్ చేస్తామని ఎప్పుడు అనుకోలేదు.

# హురూన్ ఇండియా రిచ్ లిస్ట్‌లో తొలి స్థానం

**టెక్నాలజీ, కార్పొరేట్ రంగాల్లో మహిళల సంఖ్య పెరగడమే కాదు.. ఉన్నత స్థానాల్లో తమ సత్తా చాటుతున్నారు. తాజాగా అరిస్టా నెట్వర్క్స్ సీఈవో జయశ్రీ ఉల్లాల్ భారతీయ సంపన్న ప్రొఫెషనల్ మేనేజర్లలో (హురూన్ ఇండియా రిచ్ లిస్ట్ 2025) తొలిస్థానంలో నిలిచారు. దీనితోపాటు దేశంలోని రిచెస్ట్ సెల్ఫ్‌మేడ్ విమెన్ ఆంత్రప్రెన్యూర్ల జాబితాలోనూ మొదటిస్థానం సంపాదించారు.**




జయశ్రీ ఉల్లాల్... టెక్నాలజీ పరిశ్రమలో పెరుగుతోన్న మహిళాశక్తికి నిదర్శనం. విజయపథంలో దూసుకుపోతున్న సిలికాన్ వ్యాలీ నెట్ వర్కింగ్ కంపెనీల్లో అరిస్టా ఒకటి. ప్రపంచ సాంకేతికంగా బలమైనదిగా ఏర్పరచుకుంది సంస్థ. అయితే, అరిస్టా నెట్వర్క్స్ కేవలం 5 శాతం వాటా ఉన్న జయశ్రీనే కంపెనీ వృద్ధికి కారణమంటే అతిశయోక్తి కాదు. జయశ్రీ లండన్‌లో జన్మించారు. ఆమె బాల్యమంతా న్యూఢిల్లీలో సాగింది. చిన్నప్పటి నుంచీ చురుకైన విద్యార్థిని. సైన్స్‌తో పాటు సమస్యపరిష్కారాల పట్ల ఎక్కువ ఆసక్తి ఉండేవారం స్కూలింగ్ పూర్తయ్యాక ఉన్నత చదువులకోసం అమెరికా వెళ్లారు. అక్కడే శాన్‌ఫ్రాన్సిస్కో స్టేట్ యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని, శాంటాక్లారా యూనివర్సిటీ మాస్టర్స్ పట్టాను అందుకున్నారు. చదువయ్యాక అమెరికన్ కంపెనీ ఫెయిర్ చైల్డ్ సెమీ కండక్టర్లో సీనియర్ టాజిక్ డెవలప్మెంట్ ఇంజినీర్‌గా జయశ్రీ ఉల్లాల్ తన కెరియర్ని ఆరంభించారు. తర్వాత అడ్వాన్స్ మైక్రో డివైజెస్‌లో చేరారు. అక్కడ ఆమె ఐబీఎం హిటాచీల కోసం హైస్పీడ్ మెమరీ చిప్‌లను రూపొందించారు. ఆ తర్వాత మరికొన్ని సంస్థల్లోనూ పని చేశారు. ముఖ్యంగా అరిస్టా నెట్‌వర్క్స్‌లో చేరడానికి ముందు జయశ్రీ సిస్కోలో 15 ఏళ్లకు పైగా పనిచేశారు. ఈ సంస్థ పది బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించడంలో ఆమెదే ప్రధాన పాత్ర. ఇక్కడ డేటా సెంటర్ స్విచింగ్‌తో సహా పలు విభాగాలను పర్యవేక్షించారు.

**ఐపిఓకి తీసుకెళ్లి..** 2008లో అరిస్టా నెట్వర్క్స్ సీఈవో, ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారామె. అప్పట్లో అరిస్టా కఠినమైన పోటీని ఎదుర్కొంటున్న ఓ చిన్న కంపెనీ. సంస్థ ఉద్యోగుల సంఖ్య 50 మాత్రమే. లాభాలను చూసి తక్కువే అలాంటి సమయంలో తన విజనరీ లీడర్‌షిప్ సంస్థ పనితీర ఆ వాతావరణాన్ని మార్చేశారు. ఇంజినీరింగ్ బ్యాగ్రౌండ్, వ్యాపార చతురత, బృందస్ఫూర్తి, ఏ ఓపెన్ నెట్‌వర్కింగ్ ట్రెండ్‌లను స్వీకరించడం, వ్యూహాత్మక ఒప్పందాలు... రాష్ట్ర జయశ్రీ బలాలు. దీనికి తోడు క్లౌడ్ నెట్‌వర్కింగ్, డేటా సెంటర్ సొల్యూషన్స్ ఆవిడ దృష్టి సారించడంతో కంపెనీ వేగంగా అభివృద్ధి చెందింది. దాంతో 2014లో అరిస్టాను న్యూయార్క్ 5 ఎక్స్ఛేంజ్‌లో ఐపీఓకి తీసుకెళ్లగలిగారు. అది జయశ్రీ కెరియర్‌లో అతి పెద్ద మైలురాయిగా నిలిచింది. అంతేనా, 2024 నాటికి అరిస్టాను 7బిలియన్ కంపెనీగా మార్చడంలోనూ కీలకపాత్ర పోషించారు. తాజాగా హురూన్ ఇండియా రిచ్లాస్ట్ 2025 ప్రకారం జయశ్రీ ఉల్లాత్ నికర విలువ రూ.50,170 కోట్లు. ఈ సంపదతో ఆమె అత్యంత సంపన్న ఇండియన్ ప్రొఫెషన్ మేనేజర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ జాబితాలో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యనాదెళ్ల నెట్‌వర్త్ రూ.9,770 కోట్లు కాగా 7వ స్థానంలో ఉన్న సుందర్ పిచాయ్ నికర విలువ రూ.5 కోట్లు మాత్రమే. దీనితో పాటు రిచెస్ట్ సెల్ఫ్‌మేడ్ విమెన్ ఆంత్రప్రెన్యూర్ల జాబితాలోనూ మొదటిస్థానం సంపాదించారు. ఈ విజయాలతో జయశ్రీ టెక్నాలజీ పరిశ్రమలో మహిళాశక్తి చిహ్నంగా మారారు. ఇదంతా స్వయంకృషితోనే సాధించగలిగారు. ఈ ప్రయత్నమే... ఫోర్బ్స్ పార్చ్యూన్, హురూన్ వంటి సంస్థలు గుర్తించేలానూ చేసింది. జయశీ వెంచర్ క్యాపిటలిస్ట్ విజయ్ ఉల్లాల్‌ను పెళ్లి చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు. ◻

# నేర్చుకునే తత్వం ఉంటే ఉన్నత స్థాయికి..

**నేటి మహిళలు ఉద్యోగంలో చేరినప్పటి నుంచే ఎప్పుడు మానేద్దామా అని ఆలోచిస్తున్నారు. కానీ అది సరికాదు. సమన్వయం చేసుకునే ఓపిక, నేర్చుకునే తత్వం ఉంటే ఎవరైనా ఉన్నతస్థాయికి చేరుకుంటారు. అందుకు తానే ఉదాహరణ అంటారు డాక్టర్ శ్రీదేవి దేవిరెడ్డి. ఇండో అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐఎసిసి) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ఐ చైర్పర్సన్ అయ్యారీమె. ఆ హోదాను దక్కించుకున్న తొలి మహిళ కూడా. ఆమె గూర్చి తెలుసుకుందాం..**




. నేను పుట్టి, హైదరాబాద్‌లో పెరిగింది. నాన్న ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగి, తమ్ముడితో సమానంగా నన్ను ప్రోత్సహించేవారు. నన్ను డాక్టర్ చేయాలని అమ్మానాన్నల కోరిక. కానీ మెడిసిన్లో సీటు రాలేదు. అందుకని పీహెచ్ చేసి డాక్టరేట్ సంపాదించా. అలా వాళ్ల కోరిక తీర్చా. చదువు పూర్తయ్యి ఉద్యోగంలో చేరినా ఐఐఎంకోజికోడ్‌లో స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ చేశా. నా జీవితంలో కీలక మలుపు మాత్రం చెవనింగ్ రిసెర్చ్ ఇన్నోవేషన్ ఫెలోషిపనకు ఎంపికవ్వడం. దేశం నుంచి ఎంపికైన 9మందిలో నేనొకర్ని. దీనిద్వారా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో కోర్సు చేశాను. కుటుంబ బాధ్యత నిర్వర్తిస్తూనే... మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నన్ను నేను అప్డేట్ చేసుకోవాలంటే తపనతో చదవడం ఓ వ్యసనంలా మార్చుకున్నా. ఇప్పటికీ కొనసాగుతున్నా. అదే నా బలం. వరంగల్‌లో ఉద్యోగం చేస్తున్నప్పుడు మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అంకుర సంస్థలతో పనిచేశా. అప్పుడే స్టార్టప్‌లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల కోసం పనిచేస్తున్న ఐఎసిసి నన్ను ఆకర్షించింది. తొలుత వాలంటీర్‌గా చేరా. నా ఆలోచనలను గమనించిన అప్పటి చైర్మన్ ప్రోత్సాహంతో సభ్యురాలిగా చేరి, అంచెలంచెలుగా ఎదిగా. చైర్‌పర్సన్‌గా ఎంపికయ్యా. ఈ విభాగం 1983లో ఏర్పడిన నాటి నుంచి ఎంపికైన తొలి మహిళా చైర్‌పర్సన్‌ని నేను. 2019లో కేంద్ర ప్రభుత్వం నుంచి నేషనల్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ అవార్డునీ అందుకున్నా.

**విరామం తీసుకున్నా...**

మహిళల్లో ఎంతో శక్తి ఉంది. ఆలోచనలూ బోలెడు. కానీ, ఇంటిని నిర్వహించడంలోనే తపన శక్తియుక్తులంతా వినియోగిస్తున్నారు. నేనెక్కడ సదస్సులకు వెళ్లినా యువతులే కనిపిస్తూ మధ్యవయసు మహిళలు ఒకరిద్దరే ఉంటారు. అంటే, పెళ్లి, పిల్లలు, కుటుంబం... ఇలా అంశాలు ఒక వయసు వారిని ఉద్యోగం, వ్యాపారం చేయనీయకుండా ఆపేస్తున్నాయనే కదా ధోరణి మారాలి. పురుషాధిక్యత ఎక్కువ, మాకు అవకాశాలుండవు అని అమ్మాయిలూ వెనకడుగేస్తుంటారు. అవకాశాలు ఎప్పుడూ ఉంటాయి. ఒకప్పటితో ఇంకా పెరిగా ఐఏసీసీ చైర్పర్సన్ నేను పెట్టుకున్న లక్ష్యమూ అదే! మహిళా ఆంత్రప్రెన్యూర్లను ప్రోత్సహించడానికి! అయితే ఇల్లు. పిల్లలంటూ ఇంట్లోనే ఉండిపోవద్దు. మీ గురించీ ఆలోచించుకోండి. విరామం తీసుకున్నా... మీ 2.0 వెర్షన్‌తో మళ్లీ ప్రయత్నించండి. ఈ సమయంలో రోజులో కొద్దిసేపైనా కేటాయించుకుని మరీ నైపుణ్యాలను పెంచుకోవాలి. కంఫర్ట్ జోన్‌లోకి వెళ్లొద్దు. త్యాగాలు చేయడం మంచిదే. కానీ, అవి మనల్ని ఉన్నత స్థానానికి తీసుకెళ్లేలా ఉన్నా కొందుకు లాగేలా కాదు. నేను సెమీకండక్టర్ సంస్థ ఏఎస్‌ఐపీ టెక్నాలజీస్ మానవ వన విభాగాన్ని నడిపిస్తున్నా. ఈ సందర్భంగా మరో విషయమూ చెప్పాలి... నన్ను పైకి రానీయడం లేదనే ఆలోచన ఎప్పుడూ సరికాదు. ఇప్పటి, భవిష్యత్తుకు తగ్గ నైపుణ్యాలుంటే ఎవరూ అడ్డురారు. ఆ విధంగా మిమ్మల్ని సిద్ధం చేసుకోండి. నా విజయం వెనక మా నాన్న స్ఫూర్తి, తమ్ముడి కేరింగ్, నేను పనిచేసిన సంస్థల యజమానుల ప్రోత్సాహం ఉందని గర్వంగా చెబుతాను. ◻

# మన శరీరం మాట వినదు!

**చాలాసార్లు మనసు మాట విన్నట్టుగా, మనం శరీరం మాట వినం కదా!** అందుకే, లేనిపోని ఆనారోగ్యాలు... పుట్టినరోజు, పెళ్లిరోజుల్లాంటి వేడుకలప్పుడు చికెన్, మటన్, తింటారు చాలామంది. ఇక కేకులు, చిప్స్, చాక్లెట్ల ఇష్టపడని అమ్మాయిలు ఉండరేమో! అంతేనా, సందర్భంతో పనిలేకుండా ఎప్పుడంటే అప్పుడు వాటిని తినే అలవాటూ ఇప్పుడు పెరిగిపోయింది. ఇదే ఇప్పుడు చాలామందిలో అలర్జీలకు. ఈ పదార్థాలలో ఉండే



హిస్టామిన్ అనే సాయనం... ఆకలి మందగించడం, తల తిరగడం, మూడ్ స్వింగ్స్... లాంటి వాటికి కారణం అవుతోంది. అంతేకాదు, హిస్టామిన్ పాళ్లు అధికంగా ఉన్న ఆహారం తినడం వల్ల దోమలు ఎక్కువగా కుట్టడం, నిద్రలేమి, భావోద్వేగాల్లో మార్పులూ వస్తాయట. నెలసరిలో అధిక రక్తస్రావానికీ, పిల్లల్లో పొత్తికడుపు నొప్పి, విపరీతమైన జలుబు, దగ్గులకూ ఇది కారణమవుతుందట. ఒక్కోసారి హృద్రోగాలు వచ్చే ముప్పు ఉంటుందట. శుద్ధి చేసిన మాంసం, చాకొలెట్స్, నూనెలో వేయించిన పదార్థాల వల్లే కాదు, ఆల్కహాల్, ఎక్కువ రోజులు నిల్వ ఉన్న చీజ్, వంకాయ, కొన్ని రకాల పుల్లని పండ్లు, డ్రైఫ్రూట్స్, పప్పులు.. లాంటివీ అలవాట్లు కలిగించవచ్చు. అందుకే, ఏయే ఆహారపదార్థాలు తింటే పడడం లేదో గమనించుకోవాలి. శరీరం ఇచ్చే సూచనలను అర్థంచేసుకోవాలి అంటున్నారు నిపుణులు.

**ఎలా తినాలంటే...** కేకులు, బిస్కెట్లు లాంటి బేకింగ్ పదార్థాల తయారీలో తాజా గుడ్లను మాత్రమే వాడాలి. ఆల్కమ్ బేకింగ్ పౌడర్, నిల్వ వస్తువులు ఉండే పదార్థాలను వాడకూడదు. రెడీమేడ్ ప్యాకెట్లు బదులుగా తాజావి వాడడం మంచిది. ప్యాకింగ్ చేసిన బంగాళదుంప చిప్స్ లాంటివి. తినొద్దు. దీర్ఘకాలంపాటు పులియబెట్టే పదార్థాలైన చీజ్, సోయాసాస్... వంటివాటిల్లో హిస్టామిన్ శాతం ఎక్కువ. కాబట్టి, పూర్తిగా దూరంగా ఉండాలి. అలాగే మాంసాన్ని గ్రిల్ చేయడం కన్నా ఉడికించుకుని తింటే మేలు.

**అవకాడో, డ్రైఫ్రూట్స్...** లాంటివి పడనప్పుడు మిల్లెట్స్, బియ్యం, క్వినోవా, సాల్మన్ చేప లాంటివి తినొచ్చని సూచిస్తున్నారు పోషకాహార నిపుణులు. ◻

# ఇల్లు సర్ది చూడు !

పండగల సీజన్‌లో అందరి ముందు ఒకటే సవాలు.. ఇల్లు సర్దుకోవడం. ఏళ్లగా తిరగేసిన పుస్తకాలు, వాడకుండా పడేసిన ఛార్జర్లు, ఎప్పటికీ చూడని డీవీడీలూ సీడీలూ, ఉపయోగంలో వంట పాత్రలు, వాడడానికి వీలులేక దాచిన బట్టలు.. ఇంటినిండా ఇలాంటివెన్నో. ఇల్లు కట్టి చూడు... అనే సామెతను ఇప్పుడు ఇల్లు సర్ది చూడు మార్చాలేమో! మరి దీనికి పరిష్కారం లేదా? అంటే ఎందుకు లేదు!

తారలుగా వస్తున్న పాత వస్తువులకు తోడు అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా కొనే వాటితో ఇల్లు గోడౌన్‌లా మారిపోతుంది. స్టోర్ రూమ్‌లోనే కాదు అల్మరాల్లో, కిచెన్ సొరుగుల్లో, బాల్కనీలో మంచం కిందా... ఎక్కడ చూసినా వాడకుండా దాచిన వస్తువులే! ఈ గందరగోళానికి కారణం మనమే. చాలా వస్తువుల్ని ఎప్పుడైనా అవసరం పడతాయనే ఉద్దేశంతో కొంటుంటాం. కానీ ఏళ్ల పాటు ఆరోజు రానే రాదు. డబ్బు పెట్టి కొన్నాం కదా అని వాటిని పడేయడానికి మనసొప్పదు. ఇవి కాకుండా పాత బట్టలు, వినియోగించ లేని పిల్లల గ్యాడ్జెట్స్, బొమ్మలు, అలంకార వస్తువులు... ఎన్నెన్నో! ఎంత డబ్బు పెట్టి కొన్నా, అవి కొంత కాలం తర్వాత ఉపయోగపడవు. పండగలప్పుడు ఇల్లు సర్దుతామా.... ఎంత చెత్త ఉందో అప్పుడు గుర్తిస్తాం! కానీ ఏవి చేయాలో ఓ పట్టాన తేల్చుకోలేం. మనం వస్తువులకు యజమానులం తప్ప బానిసలం కాదని గుర్తించుకుంటే మీ పని తేలిగ్గా పూర్తవుతుంది.



**జపనీస్ పద్ధతిలో...** ఇల్లు సర్దుకోవడం గురించి జపాన్‌కు చెందిన ఆర్గనైజింగ్ కన్సల్టెంట్ మారీ కండో రూపొందించిన కానర్‌బారీ విధానంకొన్ని సూచనలు చేస్తుంది. ఈమె స్ఫూర్తితో మనదేశం అలాంటి సంస్థలు అనేకం వచ్చాయి కూడా. కాన్‌మారీ ఏం చెబుతోందంటే..

- ఇంటి సర్దే ముందు, ఎలా ఉంటే బావుంటుందనుకుంటునాన ఊహించుకోవాలి. రోజూ ఎక్కడ,ఎంత సమయం గడపాలనుకుంటున్నారో నిర్ణయించుకోవాలి.
- కొన్నింటి విషయంలో ఉంచకాలా, పడేయాలా అనే అనుమానం ఉంటుంది. దీన్ని అధిగమించడానికి 'కాన్సెప్ట్ ఆఫ్ స్పార్కింగ్ జాయ్‌ను పాటించండి. వస్తువుని పట్టుకోగానే మనసుకి హాయి అనిపిస్తే వాటిని ఉంచాలట. అవి జ్ఞాపకాలు, అనుబంధాలకు సంబంధించాలి. అలా చేస్తే ఇల్లు సర్దడం సులభమే కాదు, తేలిక కూడా. వస్తువుని వాడాక తిరిగి తీసిన చోటే పెట్టేస్తారు.
- పుస్తకాలు ఇతర వసవ్తువుల్ని అరల్లో నిలువుగా పెడితే గుర్తించడం తేలికట. దుస్తుల్నీ వీలైతే హ్యాంగర్లకు వేలాడదీయండి. ఎంపిక సులభమవుతుంది.
- స్టేషనరీ, మందులు, పిల్లల బొమ్మలు.. తదితరాల కోసం ప్రత్యేక పెట్టెలు ఉంచితే.. వాడాక తిరిగి అందులోనే సులువుగా పెట్టేయొచ్చు.
- ఇక, పడేసే వాటిని కృతజ్ఞతా భావంతో పడేయాలట. ఆ వస్తువు ఉండటంవల్ల ఎలా మేలు జరిగింతో గుర్తుచేసుకోవాలట. అప్పుడు మనసు తేలిక పడుతుంది.

**ఇవీ గుర్తుపెట్టుకోండి...**

- ఇల్లు తరచూ సర్దలేకపోవడానికి మరో కారణం.. అది ఒక్క రోజులో అయ్యే పని కాదని... నిజమే కానీ, వాయిదా పరిష్కారం కాదు! అందుకని వంటగది, హాల్, బెడ్రూమ్, స్టోర్‌రూమ్, బాల్కనీ.. ఇలా విభజించుకుని రోజుకొకటి సర్దుకుంటే వారంలో పూర్తయిపోతుంది.
- బయటకు కనిపించని ఫ్రిజ్ లోపల దృష్టి పెట్టండి. ముందుగా డిఫ్రాస్ట్ చేసి వేడి సబ్బునీళ్లు, వెనిగర్ కలిసిన ద్రావణంతో శుభ్రం చేయాలి.
- సోఫా, మంచం, కిటికీలూ, అద్దాలూ.. ఇలా ఇంట్లో ప్రతిదానిపైనా దృష్టి పెడితే మీ ఇల్లు అద్దంలా మెరిసిపోతుంది.

**హోర్డింగ్ డిజార్డర్:** క్రితంసారి ఆఫర్లకి కొన్న వస్తువులను తెరవనైనా తెరవండి. పండగ ఆఫర్ చేస్తారు అనగానే ఇంకేవో కొనేస్తారు. కొనాలన్న తపన నుంచి.. ఎంత చెప్పినా బయటపడింది. దీన్నే హోర్డింగ్ డిజార్డర్ చెబుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ. మన దగ్గర అన్నీ ఉండాలి..“ అనే ఆలోచనే దీనికి కారణం.. అవసరానికి ఇష్టానికి మధ్య సమన్వయం లోపించి అనవసరమైన వస్తువులు కొనడమే ఈ డిజార్డర్ హోర్డింగ్ డిజార్డర్‌తో డిప్రెషన్, డెమెన్షియా లాంటి సమస్యలు వస్తాయట డిజిటల్ హోర్డింగ్ మరో కొత్త సమస్య డిజిటల్ పుస్తకాలు, సినిమాలూ, ఫొటోల్ని ఫోన్లూ, హార్డ్ డ్రైవ్లూ, డిస్కుల్లో పెడతారు. . వాటిని చూసేందుకు సమయమే ఉండదు. ◻

# పిల్లల ప్రవర్తన బాలేదా ?

అఖిల తన ఎనిమిదేళ్ల కొడుకుని స్నేహితులు, బంధువుల దగ్గరకు తీసుకెళ్లినప్పుడు తల్లిని కొట్టడం, అవమానంగా మాట్లాడటం జరిగింది. ఇంటికెవ్వైనా వచ్చినప్పుడూ అంతే అసహజంగా ఉంటాడు. తోటిపిల్లలతోనూ పేచీలే. అయితే, మిగిలిన సమయాల్లో సాధారణంగానే వాళ్ల ఏకాగ్రతను తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నం చేస్తే అసంతృప్తికి దారితీస్తాయి. ఇవన్నీ తీవ్ర ఒత్తిడిగా మారి వాళ్ల ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది.



**ప్రేమతో సాధించాలి...**

పిల్లలకెప్పుడూ తల్లిదండ్రులు ఓ భరోసాగా నిలబడాలి. తమ సమస్యకు పెద్దవాళ్లవద్ద పరిష్కారం దొరుకుతుందనే నమ్మకాన్ని కలిగించాలి. వాళ్లలో దూకుడు కనిపించినప్పుడు అది వారి ఒత్తిడిగా గుర్తించాలి. వారికిష్టమైన రంగాన్ని అభిరుచిగా పరిచయం చేసి అందులోకి అడుగుపెట్టేలా ప్రోత్సహించాలి. అందులో విజయాలు సాధించడం మొదలు పెడతారు. అలాగే ఇతర పిల్లలతో పోల్చకూడదు. వాళ్లలో ప్రత్యేకతలను గుర్తించి ప్రశంసిస్తే చాలు, ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తారు. అతిగా బావోద్వేగాలను ప్రదర్శించకుండా నిబ్బరంగా ముందుకు నడుస్తారు. ◻

# శిరోజాల తీరు మారుతుందా?

గర్భధారణ... **అమ్మాయిల జీవితంలో** అత్యంత కీలక దశ. ఆ సమయంలో శరీరంలో రకరకాల సహజ మార్పులు జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరగడమూ అందులో భాగమే. ఈ పెరిగిన జుట్టు ప్రసవ నంతరం ఊడిపోవడమూ అంతే సహజం. దీంతోపాటు కొందరిలో జుట్టు టెక్చర్ కూడా మారుతుంటుంది. పొడిబారి, చివర్లు చిట్లినట్లు అవుతుంది. అంతకుముందు ఉన్నదానికి భిన్నంగా స్ట్రెయిట్ కావడం లేదా ఉంగరాలు తిరగడం జరగొచ్చు. ఇది చూసి కొత్త తల్లులు తీవ్రంగా ఆందోళన చెందుతుంటారు. అందుకే అసలెందుకలా అవుతుందో తెలుసుకుందాం... ప్రెగ్నెన్సీ సమయంలో ఈస్ట్రోజన్ స్థాయులు పెరగడంతో వెంట్రుకలు మందంగా, పొడవుగా పెరుగుతాయి. బిడ్డ పుట్టాక ఈ స్థాయులు తిరిగి సాధారణ స్థితికి రావడంతో జుట్టూ రాలిపోతుంది. ఈ హార్మోన్ల హెచ్చుతగ్గులు



వెంట్రుకల కుదుళ్లనీ కూడా ప్రభావితం చేస్తాయి. దాంతో మాడు జిడ్డుగా లేదా పొడిబారుతుంది. కొత్తగా వచ్చే వెంట్రుకలూ భిన్న ఆకారాన్ని సంతరించుకోవచ్చు. స్ట్రెయిటెయిర్ రింగులు తిరగొచ్చు. కర్లీ హెయిర్ స్ట్రెయిట్ కావొచ్చు. బిడ్డ పెంపకంలో పడి సరైన ఆహారం తీసుకోరు. నిద్రలేమి, అలసట చోటుచేసుకుంటాయి. దాంతో ఐరన్, బయోటిన్, జింక్... వంటి పోషకాలు లోపించడంతో పొడిగా... శిరోజాలు బారడం, చిట్లినట్లు అవడం లేదా జిడ్డుగా మారడం జరుగుతుంది. బిడ్డ పుట్టిన ఆరు నుంచి పన్నెండు నెలలకి హార్మోన్లు యథాస్థితికి రావడంతో తిరిగి శిరోజాలు ఆరోగ్యంగా పెరుగుతాయి. కాబట్టి అప్పటివరకూ ఓపికగా ఉండాలి. సమతులాహారంపై దృష్టి పెట్టాలి. అంతేతప్ప, ఒత్తిడికి లోనై రసాయనాలతో కూడిన షాంపూలూ నూనెలూ ప్రయత్నించి సమస్యను మరింత క్లిష్టం చేసుకోకూడదు. ప్రసవనంతర జుట్టు సంరక్షణ కోసం రూపొందించిన సల్ఫేట్ రహిత షాంపూల్నీ, రైస్ ప్రొటీన్, గ్లిజరిన్, సహజ నూనెలు ఎక్కువగా ఉన్న తేమపూరిత కండిషనర్లని ప్రయత్నించవచ్చు. తలస్నానం చేశాక చివరలో చల్లనినీటితో శుభ్రం చేయడం వల్ల సమస్య కొంత తగ్గుతుంది. వెడల్పాటి దంతాలున్న దువ్వెనతో మృదువుగా చిక్కులు తీయాలి. వేడిని కలిగించే స్ట్రెయిట్నర్లకి దూరంగా ఉండాలి. ఈ జాగ్రత్తలు పాటిస్తే మళ్లీ మీ సహజమైన శిరోజాల్ని సొంతం చేసుకోవచ్చు. లేదూ సమస్య మరీ ఎక్కువగా ఉంటే వైద్యులను సంప్రదించండి. ◻

# ధర్మమార్గంలోనే ధన్యత

ఆధ్యాత్మికం

మనం సమగ్రంగా రూపొందించడానికి చేకూర్చుకునే సంపద శీలం. లోకంలో మనుషులు రెండు రకాల స్వభావాలను కలిగి ఉంటారు. సద్గుణాలతో దైవలక్షణాలు కలవారు కొందరైతే, చెడు లక్షణాలతో అసుర ప్రవృత్తి కలవారు మరికొందరు. గీతలో శ్రీకృష్ణభగవానుడు శీల స్వభావాలను గురించి స్పష్టంగా ప్రవచించాడు.



నిర్భయత్వం, ఇంద్రియనిగ్రహం, అంతఃకరణశుద్ధి, సత్యభాషణం, అహింస, త్యాగం, క్షమ, ధైర్యం వంటి సద్గుణాలే దైవీసంపద, కపటం, దర్పం, పౌరుషం, కామం, క్రోధం వంటి లక్షణాలు రాక్షస సంపత్తి. వీరు విషయభోగాలే సుఖమని భావిస్తున్నారు. లౌకికవాంఛలను నెరవేర్చుకునేందుకు ఇతరులకు ఎంత హాని చేసేందుకైనా వెనకాడరు. పరుల సొమ్మును ఆశించటం, పరకాంతావ్యామోహం, ఒకరిని దూషించడం, హింసించడం వంటి లక్షణాలు ఉన్నవారి గురించి ఆదిశంకరాచార్యులు శారీరక అందాలు మాంసపుముద్దలు మాత్రమే. వాటిని చూసి మోహావేశా లెందుకు? ఆత్మాలోకనం ముఖ్యం. యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని కోల్పోకూడదు.. అంటూ తేటతెల్లంగా వివరించారు. సద్గుణ సంపన్నులైన సజ్జనులను గురించి సుభాషితకర్త భర్తృహరి ఖీఇతరులు తమను నిందించినా, ప్రశంసలు కురిపించినా, సంపదలు ఉన్నా. పోయినా, ఏది దక్కినా, అన్నీ చేజారినా.. నీతికోవిదులైనవారు ధర్మమార్గాన్ని మాత్రం ఎన్నడూ వదలరు అంటూ స్పష్టం చేశాడు. సంపదలు గనుక పోతే ఏమీ నష్టం లేదు. ఆరోగ్యం పోతే కొంత చేజారినట్టు. అదే శీలం పోతే మట్టుకు సర్వం కోల్పోయినట్లు.. అంటూ ఆంగ్లంలో వానుడి ఉంది. కనుక సౌశీల్యం అనేది దేశంతో, కాలంతో సంబంధం లేకుండా ఎక్కడైనా, ఎవరికైనా చాలా ముఖ్యమైంది. కనుక ధర్మమార్గంలో నడిచి ధన్యులమవుదాం. ◻

# అపోహ.. ఆహారం



**ఆహారానికి సంబంధించి మనలో కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయి. కానీ వాటిలో అధికశాతం దూరంగా ఉండేవే కొన్ని అపోహలు, నిజాలు చూద్దామా..** కేవలం బియ్యం తినడం వల్ల బరువు పెరుగుతారని చాలామంది అనుకుంటారు. అందుకే రాత్రుళ్ల అన్నం బదులు చపాతీ తింటారు. నిజానికి ఆ చపాతీలోనూ దాదాపుగా అన్నానికి సమానమైన కెలోరీలు, శక్తి. అల్పాహారం తినకపోవడం వల్ల బరువు తగ్గుతారనేది కేవలం అపోహ.. నిజానికి అలా చేస్తే శరీరంలో జీవక్రియ వేగం తగ్గిపోతుంది. టిఫిన్ అస్సలు అశ్రద్ధ చేయకూడదు. నిజానికి మిల్లెట్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి అవి తీసుకుంటే జీర్ణక్రియ కాస్త ఆలస్యమవుతుంది. ఆకలి మందగించి తక్కువ తినాలి అనిపిస్తుంది. అంతేతప్ప మిల్లెట్స్ తింటే బరువు తగ్గడం గ్యారెంటీ అని ఏం లేదు. పెరుగు, నెయ్యి వంటి పదార్థాలు శరీరానికి మంచి శక్తిని ఇస్తాయి. కానీ పెరుగు తింటే బరువు పెరుగుతారని చాలామంది అనుకుంటారు. వాస్తవానికి పెరుగు తింటే బరువు తగ్గుతారు ఎందుకంటే అందులో కెలోరీలు చాలా తక్కువగా ఉంటాయి. నిమ్మరసం తాగితే కొవ్వు కరిగిపోతుందనేది చాలా పెద్ద అపోహ. అసలు నిమ్మరసానికి కొవ్వుకి సంబంధం లేదు. ◻



# రెండో టెస్ట్‌లో భారత్ ఘన విజయం

## 2-0తో వెస్టిండీస్‌పై క్లీన్ స్వీప్

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో టీమ్‌ఇండియా ఘన విజయం సాధించి, సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఐదో రోజు మంగళవారం 121 పరుగుల లక్ష్యఛేదనలో 63/1తో ఆటను ప్రారంభించిన భారత్ మరో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సులభంగా చేరుకుంది. కేఎల్ రాహుల్ (58 నాటౌట్; 108 బంతుల్లో ఓవర్‌నైట్ స్కోరు 25) అద్భుత హాఫ్ సెంచరీతో, సాయి సుదర్శన్ (39; 76 బంతుల్లో-ఓవర్‌నైట్ స్కోరు 30) మంచి భాగస్వామ్యాన్ని అందించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (13) త్వరగానే వెనుదిరగ్గా, యశస్వి జైస్వాల్ (8) నాలుగో రోజు ఔటయ్యాడు. ఇక విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ రెండు, జోమెల్ వారికన్ ఒక వికెట్ తీశారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా 518 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ జైస్వాల్ (175), గిల్ (129) సూపర్ సెంచరీలతో రాణించగా, జైస్వాల్ రనౌట్‌గా పెవిలియన్ చేరాడు. సాయి సుదర్శన్ (87), ధ్రువ్ జురెల్ (44), నితీశ్ రెడ్డి (43) ఆకట్టుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో వారికన్ 3, రోస్టన్ ఛేజ్ 1 వికెట్ పడగొట్టారు. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్‌ను బౌలర్లు ముప్పు తిప్పలు పెట్టారు. కుల్‌దీప్ యాదవ్ (5/82), రవీంద్ర జడేజా (3/46) చెలరేగడంతో విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకే ఆలౌటై, ఫాలో ఆన్‌లో పడింది. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కరేబియన్ జట్టు పోరాటాన్ని చూపించింది. జాన్ కాంప్‌బెల్ (115), షై హోప్ (103) సెంచరీలతో మెరిశారు. జస్టిన్ గ్రీవ్స్ (50 నాటౌట్), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) కూడా రాణించడంతో విండీస్ 390 పరుగులకే ఆలౌటైంది. ఇలా బ్యాట్స్‌మెన్, బౌలర్లు సమన్వయంగా రాణించడంతో టీమ్‌ఇండియా మరోసారి క్లీన్‌స్వీప్‌తో సిరీస్‌ను సొంతం చేసుకుంది.



### టేబుల్ టెన్నిస్‌లో..

# భారత్ నిష్క్రమణ

## సింగపూర్ చేతిలో దారుణ ఓటమి

**న్యూఢిల్లీ:** సింగపూర్ చేతిలో దారుణ ఓటమి తర్వాత ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2025 నుండి భారత్ నిష్క్రమించింది. భారత్ మహిళల, పురుషుల జట్లు రెండూ క్వార్టర్ ఫైనల్ దశలోనే ఓడిపోయాయి. భువనేశ్వర్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో నాల్గవ సీడ్‌గా నిలిచిన మహిళల జట్టు సింగపూర్ చేతిలో 2-3 తేడాతో ఓడిపోయింది. ఫలితంగా పతకంపై భారత ఆశలు తొలగిపోయాయి. స్టార్ ప్యాడ్లర్ మానికా బాత్రా ఫామ్‌లో లేనట్లు కనిపించి, తన కంటే వంద స్థానాల కంటే తక్కువ ర్యాంక్‌లో ఉన్న ప్రత్యర్థి చేతిలో ఓడిపోయింది. తన మ్యాచ్‌లో 2-1తో ఆధిక్యంలో ఉన్న దియా చిటాలే, నిర్ణయాత్మక క్షణాల్లో సద్వినియోగం చేసుకోలేకపోయింది. యశస్విని ఘోర్పడే భారత్‌ను పోటీలో నిలబెట్టడానికి తీవ్రంగా పోరాడినా, చివరికి సింగపూర్ విజయం సాధించి సెమీఫైనల్లో చోటు దక్కించుకోలేకపోయింది. మరో మహిళల యాక్షన్‌లో, టాప్‌సీడ్ చైనా ఒక గంటలోపు థాయిలాండ్‌ను 3-0తో ఓడించింది, వాంగ్ మాన్యు, సన్ యింగ్షా మరియు కుయ్ మాన్ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ఇక పురుషుల క్వార్టర్ ఫైనల్స్‌లో ఇరాన్‌కు చెందిన 15 ఏళ్ల బెన్యామిన్ ఫరాజీ ప్రపంచ నంబర్ 2 చైనాకు చెందిన లిన్ షిడాంగ్‌ను 3-2తో ఓడించాడు.





### సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో..

# 'కాస్ట్లీ స్టార్ల'కు రెడ్ కార్డ్

## టీమ్ నుండి నలుగురు ఔట్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 వేలానికి ముందుగా సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ లే ఆఫ్స్ మొదలు పెట్టింది. ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ అద్భుతమైన ఆటతీరు కనబరిచినా ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ వంటి అద్భుతమైన టాప్ ఆర్డర్ ఉన్నప్పటికీ, వారు తమ మొదటి ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు ఓడిపోయారు. చివర్లో చెలరేగినా ప్లేఆఫ్స్ చేరుకోలేకపోయారు. కెప్టెన్ పాట్ కమ్మిన్స్ సహా అట్టిపెట్టుకున్న ఐదుగురు ఆటగాళ్లపై సన్‌రైజర్స్ రూ.75 కోట్లు ఖర్చు చేసింది. కానీ టోర్నమెంట్‌లో విజయవంతం కాలేకపోయింది. దీంతో వచ్చే ఐపీఎల్ వేలానికి గాను అట్టిపెట్టుకునే గడువు నవంబర్ 15 వరకు ఉండటంతో పేలవ ప్రదర్శన చేసిన ప్లేయర్స్‌ను పక్కనపెట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఈ వేలానికి ముందు మహ్మద్ షమీని వదిలేసే ఛాన్స్ ఉంది. గత సీజన్‌లో రూ.10 కోట్లకు కొనుగోలు చేసిన ఈ ప్లేయర్ 9 మ్యాచ్‌ల్లో 11.23 ఎకానమీ రేటుతో కేవలం 6 వికెట్లు మాత్రమే తీశాడు. ఫాంలేమి, గాయాల బెడద కారణంగా అతడికి వెచ్చించిన సొమ్ము భారీగా ఉంది కాబట్టి రిలీజ్ చేసి వేలంలో మళ్లీ తక్కువ ధరకు కొనే ఛాన్స్ ఉంది. ఇక ముంబై ఇండియన్స్ మాజీ ఓపెనర్ ఇషాన్ కిషన్‌ను గత మెగా వేలంలో రూ.11.25 కోట్లకు కొనుగోలు చేసింది. కిషన్ మూడవ స్థానంలో బరిలోకి దిగాడు. అతని సగటు కేవలం 26.60. ఎస్సార్ 138 కంటే తక్కువ ఉంది. అతను రాజస్థాన్ రాయల్స్ పై సెంచరీ సాధించి అద్భుతమైన ప్రదర్శనను ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత ఏడు మ్యాచ్‌లలో 4 కంటే తక్కువ సగటుతో కేవలం 33 రన్స్ మాత్రమే చేయగలిగాడు. ఇక చివర్లో 94 రన్స్ చేశాడు. ఈ రెండు ఇన్నింగ్స్‌లు మినహా అతడేం ప్రభావం చూపలేకపోయాడు. అలాగే ముంబైతో కలిసి రెండు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన రాహుల్ చాహర్ ఇండియన్ సర్క్యూట్‌లో అత్యంత అద్భుతమైన స్పిన్నర్లలో ఒకరు. నిజానికి, అతను గత సీజన్‌లో హైదరాబాద్ తరపున ఒకే ఒక మ్యాచ్ ఆడి ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. చాహర్ రూ.3.20 కోట్లతో సన్‌రైజర్స్‌లోకి వచ్చాడు. సో అతడ్ని వదులుకునే ఛాన్స్ ఉంది. అలాగే ఆడమ్ జంపాను కూడా రిలీజ్ చేస్తారని టాక్.

# మహిళల ఆసియా కప్‌లో భారత్ విక్టరీ

## 2-1తో కిర్గిజ్ రిపబ్లిక్ ఓటమి




**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2026 క్వాలిఫయర్స్ ఓపెనరల్‌లో భారత్ అండర్ 17 మహిళల ఫుట్‌బాల్ జట్టు తొలి విక్టరీ సాధించింది. బిష్కెక్‌లోని డోలెన్ ఒముర్జాకోవ్ స్టేడియంలో మంగళవారం జరిగిన గ్రూప్ బి మ్యాచ్‌లో భారత్ మహిళా జట్టు క్వాలిఫయర్స్ ప్రచారాన్ని 2-1 తేడాతో ఆతిథ్య కిర్గిజ్ రిపబ్లిక్‌పై విజయంతో ప్రారంభించింది. 27వ నిమిషంలో ఫార్వర్డ్ పెర్ల్ ఫెర్నాండెజ్ ప్రత్యర్థి బాక్స్ లోపల పాస్‌లను త్వరగా ఇచ్చిపుచ్చుకోవడంతో భారత్ తొలి ఆధిక్యాన్ని పొందింది. అయితే, ఆతిథ్య జట్టు వేగంగా స్పందించి, 33వ నిమిషంలో అక్మరల్ సయక్‌బేవా డిఫెన్సివ్ లాప్‌ను సద్వినియోగం చేసుకుని గోల్‌ను సమం చేసింది. ఇరు జట్లు బ్రేక్ స్థాయికి చేరుకునే పరిస్థితి తలెత్తింది. రెండవ అర్ధభాగంలో భారత్ మెరుగైన పోరును కొనసాగించిన నేపథ్యంలో కిర్గిజ్ జట్టు ఎదురుదాడిలో ప్రమాదాన్ని ఎదుర్కో వడంతో హోరాహోరీగా పోరాటం జరిగింది. 90వ నిమిషంలో కెప్టెన్ జులన్ నోంగ్మైథెమ్ నిర్ణయాత్మక క్షణాన్ని సృష్టించే వరకు మ్యాచ్ డ్రా వైపు వెళుతున్నట్లు అనిపించింది. అయితే బంతికి వేగంగా స్పందించి విజేతకు గోల్ చేసి భారత్‌కు మూడు పాయింట్లు అందించింది. ఈ విజయం భారత్ జట్టుకు తమ అర్హత ప్రచారానికి ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రారంభాన్ని ఇస్తుంది. క్వాలిఫయర్స్ ద్వారా మొదటిసారిగా ఎఎఫ్‌సి అండర్17 మహిళల ఆసియా కప్ ఫైనల్స్‌లో చోటు సంపాదించాలని లక్ష్యంగా భారత్ జట్టు పట్టుదలతో ముందుకెళుతోంది. భారత్ జట్టు ఈ వారం చివర్లో తమ రెండవ, చివరి గ్రూప్ బి మ్యాచ్‌లో ఉజ్బెకిస్తాన్‌తో తలపడనుంది.

# వరల్డ్ జూ.ఛాంపియన్‌షిప్‌లో తన్వి, ఉన్నతి, రక్షిత విజయం



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025ను తన్వి శర్మ, ఉన్నతి హుడా తొలి విజయం సాధించారు. నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పతక ఆశావహులు భారత్ టాప్ సీడ్స్ తన్వి శర్మ, ఉన్నతి హుడా, రక్షిత శ్రీ ఆర్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్ ప్రచారాలను సునాయాస విజయాలతో ప్రారంభించారు. బాలుర సింగిల్స్ విభాగంలో నలుగురు ఆటగాళ్ళు కూడా తదుపరి రౌండ్ లోకి ప్రవేశించారు. టాప్ సీడ్ తన్వి పోలాండ్‌కు చెందిన విక్టోరి యా కలేట్కాను కేవలం 11 నిమిషాల్లో 15-2, 15-1 తేడాతో ఓడించగా, ఎనిమిదో సీడ్ ఉన్నతి హాంకాంగ్‌కు చెందిన లియు హోయ్ అన్నాపై 23 నిమిషాల్లో 15-8, 15-9 తేడాతో విజ యం సాధించింది. ఆ తర్వాత రక్షిత శ్రీ కెనడాకు చెందిన లూసీ యాంగ్ సవాలును 15-5, 15-9 తేడాతో అధిగమించి తన ప్రచారాన్ని కొనసాగించింది. అలాగే బాలుర సింగిల్స్ విభాగంలో, 11వ సీడ్ రౌనక్ చౌహాన్ శ్రీలంకకు చెందిన తిసాత్ రూపతుంగను 15-3, 15-6తో ఓడించగా, 15వ సీడ్ సూర్యాక్ష్ తావత్ టర్కియేకు చెందిన యుగిట్కాన్ ఎరోల్‌ను 15-5, 15-8తోను, లాల్తాజులా హార్మర్ యుఎస్‌ఎకు చెందిన లైలాన్ టాన్‌ను 15-11, 15-5తో ఓడించాడు. ఇక జ్ఞాన దత్తు తన సహచరులతో కలిసి 32వ రౌండ్‌లో బ్రెజిల్‌కు చెందిన జోక్విమ్ మెండోంకాను 15-10, 15-13తో ఓడించాడు.

# అంచనాలకు మించిన పసిడి!

## హైదరాబాద్‌లోనే తులం రూ.1.30 లక్షలు దాటిన వైనం

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** అంతర్జాతీయ పరిణా మాలు, ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్న ఒడిదొడుకు లకు తోడు రిజర్వుబ్యాంకుల పాలసీ రేట్ల నిర్ణయాలుకూడా బంగారం ధరలను రోజురోజుకూ పెంచుతున్నాయి. గత చరిత్రలో మనంఎన్నడూ చవిచూడని అంశాలు ఇపుడు మనం చూస్తున్నాం. ఒక్కరోజులోనే 3వేల రూపాయలు పెరిగి తులం బంగారం 1.30లక్ష రూపాయలకు పెరిగిందంటే ఇన్వెస్టర్లు ఈరంగంపై ఎంతగా ఆసక్తిచూపిస్తు న్నారో అవగతం అవుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువలు కూడా ఇందుకు కీలకం అవుతున్నాయి. సమీప కాలంలో లక్షలోపు చేరుతుందన్న అంచ నాలు కూడా ఎక్కడా లేవు. మంగళ వారం 24 క్యారట్ల బంగారం ధర హైదరాబాద్‌లో ఒక్కసారిగా పెరిగింది. పదిగ్రాముల 24క్యారెట్లధర రూ.3200 పెరిగి రూ.1.30 లక్షలు దాటేసింది. పదిగ్రాముల విలువలు రూ.1,30, 850గా నమోదయింది. 22క్యారెట్ల తులంబంగారం కూడా రూ.1,21,150 గా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే మూడువేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. బంగారంధరలు దేశవ్యాప్తంగా కూడా రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ఔన్స్ పసిడిధర 4115 డాలర్లకు చేరితే వెండిధరలు 51 డాలర్లకు చేరింది. 2022తోపోలిస్తే ఏడాది ఇప్పటివరకూ 50శాతానికిపైగానే ధరలు పెరిగాయి. ఈధోరణులు ఇలాగే కొనసాగితే బంగారం ధరలు తులం ఒక్కింటికి 1.50 లక్షలు దాటినా ఆశ్చర్యంలేదు.



ప్రపంచ వ్యాప్తంగా నెలకొంటున్న భౌగోళిక ఉద్రిక్తతలు, వాణిజ్య ఒప్పందాల్లో నెలకొం టున్న అనిశ్చితి వంటివి ఒక ఎత్తు అయితే వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు ప్రక టించే పాలసీరేట్లు మరోవైపు బంగారంపై ధరలను పెంచుతున్నాయి. పారిశ్రామిక వినియోగం కూడా పెరుగు తుండటంతో వెండి మార్కెట్‌కూడా ఊపందుకుం టున్నది. ఇక చెన్నై మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్లధర రూ.1.29 లక్షలు, 22 కేరట్లు రూ.1.18 లక్షలుగా నడుస్తోంది. ముంబయిలో అయితే రూ.1,28,680 గాను, 22 కేరట్లు 1,17,950గాను ఉంది. ఇక ఢిల్లీలో పదిగ్రాముల మేలిమి బంగారం రూ.1,28,830వద్ద కొనసాగింది. 22 కేరట్లు మాత్రం రూ.1,18,100గా ఉంది. అలాగే బెంగళూరులో మేలిమి బంగారం 1,28,680గాను, 22 కేరట్లు 1,17,950గాను కొనసాగింది. కోల్‌కత్తాలో అయితే మేలిమి బంగారం రూ.1,28,680గాను, 22కేరట్లు 1,17,950గాను పలికింది.

# దిగివచ్చిన ద్రవ్యోల్బణం

**వాణిజ్యం**

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** టోకు ధరలసూచీ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో స్వల్పంగా తగ్గింది. టోకు ధరల సూచీ 0.13 శాతానికి తగ్గిందని మంగళవారం కేంద్రం విడుదల చేసిన డేటా పేర్కొంది. ఆగస్టులో టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం 0.52 శాతంగా ఉండగా గత ఏడాది ఇదే నెలలో 1.91 శాతంగా ఉందని నివేదిక చెప్పింది. టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణికి ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా, దుస్తుల తయారీ ధరలు పెరగడమే కారణమని పరిశ్రమల మంత్రిత్వ తెలిపింది. ఆగస్టులో ఆహార ధరలు 3.06 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో 5.22 శాతం తగ్గాయి. అదే కాలంలో కూరగాయల ధరలు కూడా తగ్గాయి. ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో కూరగాయల ధరలు 24.41 శాతం చేరాయి. ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 2.33 శాతానికి తగ్గింది. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని ట్రాక్ చేస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నెల ప్రారంభంలో తన బెంచ్‌మార్క్ పాలసీ రేట్లను 5.5 శాతం వద్ద మార్చలేదు. సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయి 1.5 శాతానికి పడిపోయింది. ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా పరికరాలు, దుస్తుల తయారీ ధరల పెరుగుదల కారణంగా సెప్టెంబర్ 2025లో టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణి ఉందని పరిశ్రమల మంత్రిత్వశాఖ తెలిపింది. టోకుధరల సూచీ ప్రకారం ఆగస్టులో 3.06 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో ఆహార ధరలు 5.22 శాతం తగ్గాయి. కూరగాయల ధరలు కూడా ఇదే కాలంలో తగ్గాయి. కూరగాయల ధరలు ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే 24.41 శాతం తగ్గాయి. తయారైన ఉత్పత్తుల ద్రవ్యోల్బణం ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే.. 2.33 శాతానికి తగ్గింది. ఇంధనం, విద్యుత్ రంగాల్లో ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో 2.58 శాతంగా నమోదైంది.గతనెలలో3.17 శాతంగా ఉంది.రిజర్వుబ్యాంకు తన బెంచ్‌మార్క్ పాలసీ రేట్లను ఈ నెల ప్రారంభంలో 5.5 శాతం వద్దే యథావిధిగా కొనసాగించింది. రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయి 1.5 శాతానికి పడిపోయిందని సోమవారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో గణనీయంగా తగ్గి 1.54 శాతానికి చేరుకుంది. గడిచిన ఎనిమిదేళ్లలో ఇదే కనిష్టం. అంతకుముందు నెలలో ఇది 2.07 శాతంగా నమోదైంది. కూరగాయలు, పప్పులతో పాటు ఇతర ఆహార పదార్థాల ధరలు అదుపులో ఉండడం ద్రవ్యోల్బణం తగ్గడానికి ప్రధాన కారణమని ఎన్ఎస్ఓ పేర్కొంది. 2024 సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 5.49 శాతంగా ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం ఆగస్టులో మైనస్ 2.28 శాతంగా నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరం మరుసటి ఆరు నెలల ద్రవ్యోల్బణం అంచనాలను ఆర్‌బీఐ తగ్గించిన విషయం తెలిసిందే. నైరుతి రుతుపవనాలు, ఖరీఫ్‌లో అధిక సాగు, రిజర్వాయర్లలో భారీగా నీరు ఉండడం, ధాన్యాల బఫర్ స్టాక్ కారణంగా ఆహార ఉత్పత్తులు అదుపులోనే ఉంటాయని అంచనా వేసింది.





# సుజుకినుంచి బర్గ్‌మాన్ హైడ్రోజెన్ స్కూటర్!

**టోక్యో, అక్టోబరు 14:** భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ సుజుకి హైడ్రోజన్‌ఇంధన సెల్ స్కూటర్‌ను విడుదల చేయడానికి సిద్ధంగాఉంది. ప్రసిద్ధ బర్గ్‌మాన్ మోడల్ ఆధారంగా ఈ కొత్త స్కూటర్ ఆటోమోటివ్ ప్రపంచంలో కీలక దశను ప్రారంభించినట్లయింది. సుజుకి ఈ కొత్త మోడల్‌తో సాంప్రదాయ మోటార్‌సైకిళ్ల రైడ్ అనుభవం, ఎగ్జాస్ట్ సౌండ్‌ను మిళితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. పర్యావరణ అనుకూల వాహనాల వైపు కదులుతోంది. ఈ వాహనంపై ప్రస్తుతం కంపెనీ పరిశోధన, అభివృద్ధి విభాగంలో అధ్యయనం జరుగుతోంది. కొత్త హైడ్రోజన్ బర్గ్‌మాన్ స్కూటర్‌ను జపాన్ మొబిలిటీ షో 2025లో ప్రదర్శించాలని నిర్ణయించింది. స్థిరమైన, పర్యావరణ అనుకూల వాహనాల శ్రేణిని అభివృద్ధి చేయడంలో సుజుకి, దీర్ఘకాలిక ఆసక్తిని ప్రదర్శిస్తుంది.

# ప్రపంచ ఆర్థికవృద్ధికి భారత్ గ్రోత్ ఇంజిన్

## ఐఎంఎఫ్ అధ్యక్షురాలు క్రిస్టాలినా జార్జివా



**న్యూయార్కు, అక్టోబరు 14:** ప్రస్తుత భారతదేశ ఆర్థిక వ్యవస్థ అద్భు తంగా ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివాచెప్పారు. భారతదేశం ప్రపంచవృద్ధికి ప్రధాన ఇంజిన్‌గా మారుతోందని ఆమె ప్రకటించారు. 2025 ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంక్ వార్షికసమావేశాలకు ముందు ఆమెవ్యాఖ్యలు ప్రాధాన్య తను సంతరించుకున్నాయి. ఈఏడాది ఐఎంఎఫ్, వరల్డ్‌బ్యాంక్ వార్షిక సమావేశాలు ప్రారంభ మయ్యాయి. ఈసమావేశాలు ఈనెల18 వరకు వాషింగ్టన్ డిసిలో జరుగుతాయి. ఈ సమావేశాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, పేదరిక నిర్మూలన, అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఇదే సమయంలో క్రిస్టాలినా చైనాగురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చైనా వృద్ధి మందగిస్తోండగా, భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలకభూమిక పోషిస్తోందని ఆమెచెప్పారు. గ్లోబల్ గ్రోత్ ప్యాటర్న్‌లు మారుతున్నాయి. చైనా మందగిస్తుంటే, భారతదేశంకీ గ్రోత్ ఇంజిన్‌గా ఆవిర్భవిస్తోంది అని ఆమె స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి మెరుగైన పాలసీలు, ప్రైవేట్ సెక్టార్ అనుకూలత, టారిఫ్ ప్రభావాలుతక్కువగా ఉండటం, సానుకూల ఆర్థిక పరిస్థితులు కారణాలుగా ఉంటాయని ఆమె తెలిపారు. ప్రపంచ వాణిజ్యంపై కూడా క్రిస్టాలినా మాట్లాడతూ మారుతున్న ట్రేడ్ టారిఫ్స్ ప్రభావం ఏ మేరకు ఉంటుందన్నది తేలాలంటే కొంత సమయం ఆగాల్సి ఉందని ఆమె చెప్పారు. ప్రస్తుత ట్రేడ్ టారిఫ్స్ కారణంగా అమెరికాలో ధరలు పెరిగి ఇన్‌ఫ్లేషన్ పెరిగే అవకాశం ఉందని, ఇది మానిటరీ పాలసీ, ఆ దేశ అభివృద్ధి మీద ప్రభావం చూపుతుందని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రపంచ దేశాలకు కూడా పలుసూచనలు చేశారు క్రిస్టాలినా. ప్రపంచదేశాలు రుణభారం తగ్గించు కోవాలని, అది ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలను ఉక్కిరిబిక్కిరి చేస్తుందని ఆమె హెచ్చరించారు. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతోన్న దేశాలు రెండిటిలోనూ రుణ స్థాయిలు ఇప్పటికీ పెరుగుతూనే ఉన్నాయని జార్జివా వ్యాఖ్యానించారు. క్రిస్టాలినా జార్జివా అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రస్తుత మేనేజింగ్ డైరెక్టర్. ఆమె బల్గేరియాకు చెందిన ఆర్థికవేత్త. 2019 అక్టోబర్ 1నుంచి ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబయి, అక్టోబరు 14:** స్టాక్ మార్కెట్లు మంగళ వారం నష్టాల్లో ముగిశాయి. మార్కెట్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ద్రవ్యోల్బణం గణాంకాల ఆధారంగా ఉదయం మార్కెట్లు లాభాల్లో మొదల య్యాయి. అయితే, చివరివరకు అదే ధోరణిని కొనసాగించ డంలో విఫలమయ్యాయి. తొలి సెషన్‌లో సూచీలు పైకి కదిలినా ఇంట్రాడే తర్వాత లాభాల స్వీకరణకు మొగ్గు చూప డంతో పతనమయ్యాయి. మళ్లీ మార్కెట్లు ఏ దశలోనూ కోలుకోలేదు. సెన్సెక్స్ 82,404.54 పాయింట్లవద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 82,573.37 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ కనిష్టంగా 81,781.62 పాయింట్లకు పడిపోయింది. చివరకు 297.07 పాయింట్ల నష్టంతో 82,029.98 వద్ద ముగిసింది.

నిఫ్టీ సైతం 81.85 పాయింట్లు తగ్గి.. 25, 145.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం క్షీణించగా స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక శాతం పడిపోయింది. నిఫ్టీలో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, బజాజ్ ఫైనాన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, టిసిఎస్, ట్రెంట్ ప్రధానంగా నష్టాలను చవిచూశాయి. మాక్స్ హెల్త్‌కేర్, అపోలో హాస్పిటల్స్, టెక్ మహీంద్రా, విప్రో, ఐసీఐసీఐ బ్యాంక్ లాభపడ్డాయి.

# ఇక జపాన్‌లోనూ భారత్ యుపిఐ సేవలు!



**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** భారత డిజిటల్ చెల్లిం పుల వ్యవస్థ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపిఐ) సేవలు మరో దేశానికి విస్తరించాయి. జపాన్‌లోకూడా మన యూపిఐ సేవలు అందు బాటులోకి రానున్నాయి. ఈ మేరకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పి సిఐ) అంతర్జాతీయ విభాగమైన ఎన్ఐపిఎల్, జపాన్‌కు చెందిన ప్రముఖ ఐటి సేవల సంస్థ ఎన్టీటీ డేటాతో మంగళ వారం ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనితో జపాన్‌కు వెళ్లే భారత పర్యాటకులకు చెల్లింపుల ప్రక్రియ మరింత సులభతరం కానుంది. ఎన్టీటీ డేటా నెట్‌వర్క్‌కు చెందిన వ్యాపార సముదాయాలు, దుకాణాల్లో భారతీయులు తమ స్మార్ట్‌ఫోన్లలోని యూపిఐ యాప్‌ల ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సులభంగా చెల్లింపులు చేయవచ్చు. దీనివల్ల అక్కడి వ్యాపారులకు కూడా వేగంగా లావాదేవీలు పూర్తికావడంతోపాటు వ్యాపారవృద్ధికి దోహదపడుతుంది. ఈ భాగస్వామ్యంపై ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ ఎండి, సిఇఒ రితేష్ శుక్లా మాట్లాడుతూ, ఎన్టీటి డేటాతో కుదిరిన ఒప్పందం జపాన్‌లో యూపిఐ సేవలకు మార్గం సుగమం చేసింది. భారత పర్యాటకులకు డిజిటల్ చెల్లింపుల అనుభవాన్ని మెరుగుపరచడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు. యూపిఐని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి, అత్యంత విశ్వసనీయమైన చెల్లింపుల వ్యవస్థగా నిలబెట్టాలన్న మా లక్ష్యంలో ఇది భాగమని తెలిపారు. గణాంకాల ప్రకారం, ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు సుమారు 2.08లక్షల మంది భారతీయులు జపాన్‌ను సందర్శించారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 36 శాతం అధికం. పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఒప్పందానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్టీటీ డేటా జపాన్ పేమెంట్స్ హెడ్ మసనోరి కురిహర మాట్లాడుతూ, భారత పర్యాటకులకు షాపింగ్, చెల్లింపులను మరింత సౌకర్యవంతంగా మార్చడమే మా లక్ష్యం. ఈ ఒప్పందం ద్వారా జపాన్ వ్యాపారులకు కూడా కొత్త అవకాశాలు లభిస్తాయని వివరించారు. కాగా, ఎన్టీటీ డేటా జపాన్‌లో అతిపెద్ద కార్డ్ పేమెంట్ ప్రాసెసింగ్ నెట్‌వర్క్ అయిన కాఫిస్‌ను నిర్వహిస్తోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.